

● మా తెలుగు తల్లికి మాసిపోయిన దండ

విజయవాడ తుమ్మపల్లి కళాక్షేత్రంలో మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. అయితే కళాక్షేత్రం ఎదుట ఉన్న తెలుగు తల్లి విగ్రహానికి పూలమాల కూడా వేయలేదు.

● మా కన్న తల్లికి అక్షర హారతులు

మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ, జేఎంఎస్ యోగభారతి ఆధ్వర్యంలో విజయవాడ ప్రభుత్వ సంగీత కళాశాలలో జరిగిన కార్యక్రమంలో తెలుగు వైభవాన్ని చాటుతూ సాగిన నృత్యప్రదర్శన.



లోపలి పేజీల్లో

సాక్షి
బుధవారం 30-8-2017
24|7 కృష్ణా జిల్లా



■ అధ్వానంగా సీఎన్‌జీ బస్సుల నిర్వహణ
■ విజయవాడలో గ్యాస్ లీకై కాలిపోయిన బస్సు
■ కానరాని భద్రతాప్రమాణాలు
■ ఆందోళనలో ప్రయాణికులు

డేంజర్ జర్నీ

'ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం.. సుఖవంతం' అని ప్రచారం చేస్తున్న యాజమాన్యం.. ఆ మేరకు భద్రతాప్రమాణాలు పాటించడం లేదు. ముఖ్యంగా సీఎన్‌జీ బస్సుల నిర్వహణను గాలికొదిలేసింది. విజయవాడలో మంగళవారం సీఎన్‌జీ బస్సు ఆహుతి కావడమే ఇందుకు నిదర్శనం. డ్రైవర్ అప్రమత్తతతో పెనుముప్పు తప్పినా సీఎన్‌జీ బస్సుల నిర్వహణలో ఆర్టీసీ వైఫల్యాన్ని వెలుగులోకి తెచ్చింది.

2లో



మా నాన్న, తాత చెడుగుడు బాగా ఆడేవారు. అయితే, వారు అంతర్జాతీయ స్థాయికి చేరలేకపోయారు. అందువల్ల నన్ను అంతర్జాతీయ స్థాయి పోటీలకు తీసుకువెళ్లాలని నాన్న చాలా కష్టపడ్డారు. ఆర్చరీపై ప్రేమ పెంచుకునేలా చేశారు.

– వెన్నం జ్యోతిసురేఖ
అర్జున అవార్డు గ్రహీత

సెంటర్‌స్ప్రెడ్‌లో

కోలుకోని లంక



3లో

తోట్లవల్లూరు మండలం పాములలంక వాసులను విషజ్వరాలు వీడలేదు. 80 శాతం మంది జ్వరాలతో అల్లాడుతూనే ఉన్నారు. గత వారం ఇద్దరు మహిళలు మృతి చెందగా, మంగళవారం మరొకరు మరణించారు.

భూ సేకరణ పేరుతో భయపెడతారా?

■ నిడమర్రులో సీఆర్‌డీఏ అధికారులపై రైతుల ఆగ్రహం
■ గ్రామసభ బహిష్కరణ



18లో



నందిగామలోని చందర్లపాడు బస్టాండు వద్ద మొక్కజొన్న కండెలు విక్రయిస్తున్న రైతు

■ నష్టపోలేక... కష్టమైనా..

'అమ్మబోతే కంది పప్పు ధర చెబుతారు... కొనబోతే జీడిపప్పు ధర చెబుతారు' అన్న చందంగా ఉంది రైతుల దుస్థితి. ప్రస్తుతం మొక్కజొన్న సాగు చేసిన రైతులు మార్కెట్‌లో వ్యాపారులు అడుగుతున్న ధరలకు బిత్తరపోతున్నారు. సాధారణంగా మన ఒక కండెను కనీసం పది రూపాయలకు కొనుగోలు చేస్తాం. అయితే, మొక్కజొన్న కండెలు పండించిన రైతులు తమ పంటను అమ్ముకునేందుకు వ్యాపారి వద్దకు వెళితే కిలో రూ.10 చొప్పున కొనుగోలు చేస్తామంటున్నారు. ఈ ధరకు విక్రయిస్తే... తమకు నష్టాలు తప్పవని రైతులు వాపోతున్నారు. గత్యంతరం లేని స్థితిలో తామే స్వయంగా అమ్ముకునేందుకు పట్టణాలకు బయలుదేరుతున్నారు. ఈ క్రమంలో నందిగామలో ఓ రైతుల ఇలా ట్రాక్టర్‌పై మొక్కజొన్న కండెలను తీసుకువచ్చి రద్దీ ప్రదేశాల్లో రోడ్డు వెంబడి నిలిపి విక్రయిస్తున్నారు. – నందిగామ

పాఠశాలల్లో ఏం జరుగుతోంది?

సాక్షి స్పందన

సాక్షి, మచిలీపట్నం : 'కృష్ణాను పొగరహిత జిల్లాగా ప్రభుత్వం ప్రకటించింది. అందుకు అవసరమైన సౌకర్యాలను కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. అయినా ఎక్కువ పాఠశాలల్లో కట్టెల పొయ్యిపై వంట ఎందుకు చేస్తున్నారు. అసలు ఏం జరుగుతోంది. వెంటనే నాకు నివేదిక ఇవ్వండి...' అని కలెక్టర్ లక్ష్మీకాంతం ఆర్డీఓ, విద్యా శాఖాధికారులకు ఆదేశించారు. 'సాక్షి'లో 'పొగడ్తలే' అనే శీర్షికన మంగళవారం ప్రచురితమైన కథనానికి కలెక్టర్ స్పందించారు. ఉదయాన్నే సంబంధిత అధికారులను మచిలీపట్నంలోని కలెక్టర్ బంగళాకు పిలిపించి మధ్యాహ్న భోజన పథకంలో గ్యాస్ స్టౌకు బదులు కట్టెల పొయ్యి ఎందుకు వినియోగిస్తున్నారు.. వారి సమస్యలేమిటీ.. అసలు జిల్లా వ్యాప్తంగా ఎన్ని పాఠశాలల్లో అవసరమైన మేరకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేశారు... ఇంకా ఎన్ని పాఠశాలలకు అందాల్సి ఉంది.. అనే విషయాలపై ఆరా తీశారు. ఇందుకు సంబంధించిన స్పష్టమైన నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకుని వారంలోపు పరిష్కరించాలని చెప్పారు.

డేంజర్ జర్నీ

- సీఎన్‌జీ బస్సు కాలిపోవడంతో ప్రయాణికుల్లో ఆందోళన
- భద్రతాప్రమాణాలపై పలు అనుమానాలు

సాక్షి, అమరావతిబ్యూరో :

ఆర్టీసీ సీఎన్‌జీ బస్సుల్లో ప్రయాణం... ప్రాణసంకటంగా మారింది. నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా పలుమార్లు రోడ్డు మధ్యలో బస్సులు నిలిచిపోయాయి. ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేశాయి. అయితే, గ్యాస్ లీకేజీ కారణంగా విజయవాడ కొత్త ప్రభుత్వాస్పత్రి ఎదుట మంగళవారం ఆర్టీసీ సిటీ సర్వీస్ నంబరు–54(ఏపీ 11జెడ్6409) పూర్తిగా కాలిపోవడం సంచలనం సృష్టించింది. బస్సు డ్రైవర్ ఆకుల వెంకటేశ్వరరావు అప్రమత్తంగా వ్యవహరించడంతో

300 : విజయవాడలో ఉన్న సీఎన్‌జీ బస్సులు

2,000 : నిత్యం తిరిగే సర్వీసులు

60,000 : సగటున ప్రయాణించే వారి సంఖ్య

పెనుప్రమాదం తప్పింది. అయినా ఈ ఘటన భద్రత లోపాలను మాత్రం వెలుగులోకి తీసుకొచ్చింది. మరోవైపు సీఎన్‌జీ బస్సుల్లో గ్యాస్ లీకేజీ, అగ్నిప్రమాదంపై ఆర్టీసీ అధికారులు ఇంతవరకు ప్రాథమిక అంచనాకు రాలేకపోయారు.

సీఎన్‌జీ బస్సుల్లో గ్యాస్ లీకు అయిన కొద్దిసేపటికే అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ విషయం తెలుసుకున్న ఆర్టీసీ అధికారులు సంఘటనాస్థలానికి చేరుకున్నారు. ప్రమాదానికి కారణం ఏమిటన్నది ప్రాథమికంగా అంచనాకు రాలేకపోయారు. షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు చెలరేగాయి అని చెబుతున్నారు. సార్ట్ సర్క్యూట్ ఎలా జరిగి ఉంటుందనే విషయాన్ని మాత్రం చెప్పలేకపోవడం గమనార్హం. తమ పొరపాటును కప్పిపుచ్చి, ప్రమాదాన్ని చిన్నది చేసి చూపించేందుకు ప్రయత్నిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.



పూర్తిగా కాలిపోయిన ఆర్టీసీ సీఎన్‌జీ బస్సు (ఇన్‌సెట్) ప్రమాదాన్ని గమనించి ప్రయాణికులను కిందకు దించిన డ్రైవర్ ఆకుల వెంకటేశ్వరరావు

300 బస్సులు.. 2వేల సర్వీసులు.

విజయవాడ నగరంలో ఎస్ఎన్‌జీ బస్సులు 300 ఉన్నాయి. ఇవన్నీ సిటీ సర్వీసులుగా నగరంలోని అన్ని ప్రాంతాలతోపాటు మంగళగిరి, అమరావతి, సచివాలయం, గుంటూరు, ఎయిర్‌పోర్టు, గన్నవరం, నూజివీడు, హనుమాన్‌జంక్షన్, పామర్రు తదితర మార్గాల్లో నిత్యం రాకపోకలు సాగిస్తుంటాయి. రోజూ సీఎన్‌జీ బస్సులు 2వేల సర్వీసులు తిరుగుతుంటాయి. ఒక్కో సర్వీసుకు సగటున 30మంది చొప్పున రోజుకు 60వేల మంది వరకు ప్రయాణిస్తుంటారు.

నేడు నిపుణుల బృందం తనిఖీ

ప్రమాదానికి గురైన సీఎన్‌జీ బస్సును అశోక్ లేల్యాండ్ కంపెనీ నుంచి కొనుగోలు చేశారు. ఆ సంస్థ ప్రతినిధులకు ప్రమాద విషయాన్ని తెలిపారు. చెన్నై నుంచి ఆ సంస్థ నిపుణులు బుధవారం రానున్నారు. వారు వచ్చి పరిశీలించే వరకు ప్రమాదానికి కారణం ఏమిటన్నది చెప్పలేమని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

నిర్వహణలోపమే శాపం

- భద్రతా ప్రమాణాల విషయంలో ఆర్టీసీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం ఆందోళనకరంగా మారింది. సీఎన్‌జీ బస్సులకు సంబంధించి అంతర్జాతీయంగా 'యూఎన్ ఈసీఈ ఆర్110' పేరిట భద్రతా ప్రమాణాలను నిర్దేశించారు. వాటిని ఆర్టీసీ గాలికి వదిలేసింది.
- సీఎన్‌జీ బస్సులో ప్రెజర్ రిలీఫ్ వాల్వ్ ఉంటుంది. ట్యాంకులో ఒత్తిడి పెరిగితే దాని నుంచి గ్యాస్ లీక్ అయి వెంటనే పైకి వెళ్లి గాలిలో కలసిపోవాలి. ఎందుకంటే సాధారణ గాలి కంటే ఆ గ్యాస్ తేలికగా ఉంటుంది. కానీ, మంగళవారం ఆర్టీసీ బస్సు ప్రమాదంలో అలా గ్యాస్ పైకి వెళ్లలేదు. గ్యాస్ లీక్ అయిన కొద్దిసేపటికే బస్సులో మంటలు చెలరేగాయి. ఏదో స్పార్క్ వచ్చిందని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ఆ స్పార్క్ ఎలా వచ్చిందన్నది మాత్రం చెప్పలేకపోతున్నారు. వాస్తవానికి ప్రెజర్ రిలీఫ్ వాల్వ్‌లు సక్రమంగా ఉన్నాయా.. లేదా... అని ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తుండాలి. ఆ విషయంలో ఆర్టీసీ నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు నిపుణులు భావిస్తున్నారు.
- సీఎన్‌జీ బస్సులో ట్యాంకు సామర్థ్యం కీలకమైనది. ఎలాంటి లీకులకు ఆస్కారం లేకుండా తరచూ బోనఫైడ్ టెస్టింగ్ నిర్వహించాలి. ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సును నిర్దేశిత కాలంలో బోనఫైడ్ టెస్ట్ చేశారా .. లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పరీక్ష చేసి ఉంటే లీకేజీ లోపాలను ముందే గుర్తించగలిగేవారు కదా.. అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది.
- నిర్వహణలోపం వల్ల సీఎన్‌జీ ట్యాంకు సామర్థ్యం సన్నగిల్లింది. గ్యాస్ లీకేజీకి ఇదే ప్రధాన కారణమని భావిస్తున్నారు.
- బస్సు ఇంజిన్‌లో ఉష్ణోగ్రతలు గరిష్ట పరిమితికి మించి పెరగడం వల్ల అగ్ని ప్రమాదానికి దారితీస్తుంది. దీన్ని నివారించాలంటే బస్సు నిర్వహణ సక్రమంగా ఉండాలి. ఇంజిన్‌లో ఎలాంటి వ్యర్థాలు లేకుండా క్రమం తప్పకుండా చూస్తుండాలి. ఆర్టీసీ ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదని తెలిసింది.
- గ్యాస్ లీకేజీ అయి మంటలు చెలరేగి ట్యాంకు పేలిపోవడానికి కనీసం 20 నిమిషాల సమయం పడుతుంది. ఇంతలో మంటలు ఆర్పే అగ్నిమాపక సాధనాలు ఉండాలి. మరి ఈ బస్సులో అలాంటివి ఉన్నాయా.. లేదా.. అనే సందేహాలు ఉన్నాయి.
- ప్రమదానికి గురైన బస్సు ఎనిమిదేళ్ల కిందట కొనుగోలు చేశారు. మిగిలిన బస్సుల్లో కూడా ఎక్కువగా 10ఏళ్ల కిందట కొనుగోలు చేసినవే. సీఎన్‌జీ బస్సులను 15 ఏళ్ల వరకు నడపవచ్చు. కానీ, నిర్వహణ సక్రమంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. నిర్వహణలోపం వల్ల ఆర్టీసీలో బస్సులు నిర్ణీత కాలం కంటే ముందే దెబ్బతింటున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

తెలుగుతల్లికి నృత్య, పద్యనీరాజనం

విజయవాడ కల్చరల్ : తెలుగుభాష దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ, జేఎంఎస్ యోగభారతి సంస్థ ఆధ్వర్యంలో దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో తెలుగు తల్లికి నృత్యాభిషేకం, పద్యనీరాజనం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని బాలబాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా వారు తమ పాఠశాలల నుంచి ర్యాలీగా తెలుగు భాషను బతికించుకుందాం, భవిష్యత్‌కు బాటలు వేద్దాం.. అంటూ ప్ల కార్డులు ప్రదర్శించుకుంటూ ప్ల కార్డులు ప్రదర్శిస్తూ సంగీత కళాశాలకు చేరుకున్నారు. నాట్యాచార్యులు జంగం విజయకుమార్ నృత్య దర్శకత్వంలో చిన్నారులు సినీకవి జొన్నవిత్తుల రచించిన 'వాణిహంసపై విహరించే వంశధార నా తెలుగు' గీతానికి ప్రదర్శించిన అంశం ఆకట్టుకుంది. మంగళంపల్లి బాలమురళీకృష్ణ రచించిన పలు గీతాలకు నృత్యాలను అభినయించారు.



ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

మాతృభాషకు శతకాభిషేకం

జంగం మనీషాచక్రవర్తి, భార్గవి, శ్యామల పర్యవేక్షణలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలు సుమతి శతక పద్యాలను ధారణ చేశారు. క్రమం తప్పకుండా ముక్తకంఠంతో పద్యాలను ఆలపించిన తీరు ఆకట్టుకుంది. భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ డి.విజయ భాస్కర్, భాషా సేవకురాలు జంగం మనీషా చక్రవర్తి, దర్శకుడు జొన్నవిత్తుల రామకృష్ణ, ది కల్చరల్ సెంటర్ సీఈఓ డాక్టర్ ఈమని శివ నాగిరెడ్డి, సంగీత కళాశాల అధ్యాపకుడు మురుమళ్ల విజయకుమార్ ప్రసంగించారు. శతక పద్యాలను ధారణ చేయించిన మనీషా, భార్గవి, శ్రావ్యలను నిర్వాహకులు సత్కరించారు. కార్యక్రమాలను జంగం శ్రీనివాస చక్రవర్తి నిర్వహించారు.

లంకలో జ్వరాల విలయం

- పది రోజులుగా పాముల లంకను వణికిస్తున్న వైనం
- ఇప్పటికి ముగ్గురు మృతి
- భయాందోళనలో గ్రామస్తులు



జ్వర బాధితులు (ఇన్‌సెట్‌లో) జ్వరంతో చనిపోయిన రాజ్యలక్ష్మి



పాములంకలో రోడ్డు పక్క బురద, వ్యర్థాలు

లబ్బీపేట (విజయవాడ తూర్పు) : తోట్లవల్లూరు మండలం పాములలంకను జ్వరాలు వణికిస్తున్నాయి. పది రోజులుగా గ్రామంలో జ్వరాలు విజృంభించడంతో అక్కడి జనాభాలో దాదాపుకు 80 శాతం మంది జ్వరాల బారిన పడ్డారు. జ్వరం సోకి గత వారం ఇద్దరు మహిళలు మృతి చెందగా, తాజాగా మంగళవారం మరో మహిళ మృతి చెందడంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో పది మంది వరకూ చికిత్స పొందుతుండగా, వేర్వేరు ప్రైవేటు ఆస్పత్రిల్లో 25 మంది వరకూ చికిత్స పొందుతున్నట్లు చెబుతున్నారు.

ఊరంతా జ్వర బాధితులే..

గ్రామంలో 1500 మంది జనాభా ఉండగా, పది రోజుల్లో వెయ్యి మందికిపైగా జ్వరాల బారిన పడ్డారు. ప్రస్తుతం రోజుకు 20 మంది వరకూ కొత్తగా జ్వరాల బారిన పడుతున్నారు. ఇలా 300 మందికిపైగా జ్వరాలతో బాధపడుతుండగా, కొంతమంది జ్వరాలు తగ్గి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు.

జ్వరాలతో ముగ్గురు మృతి

జ్వరం బారిన పడి గ్రామానికి చెందిన పాముల నాగరత్నమ్మ (45), శీలం రాజ్యలక్ష్మి అలియాస్ రాజమ్మ (44) గత వారం మృతి చెందగా, మంగళవారం తూమాటి సోమమ్మ (60) మృతి చెందింది. ఒక వైపు జ్వరాలు సోకి తగ్గుతున్న వారు కొంద రైతే.. మరో వైపు కొత్తగా మరికొందరికి సోకుతుండటంతో ఏమి జరుగుతుందో తెలియక భయాందోళనకు గురవుతున్నారు.

భయపెడుతున్న డెంగీ పాజిటివ్‌లు

తోట్లవల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పాములలంకలో ఏర్పాటు చేసిన తాత్కాలిక వైద్య శిబిరంలో డెంగీ ర్యాపిడ్ పరీక్షలు నిర్వహిస్తుంగా, 35 మంది వరకూ ఎన్‌ఎస్1 పాజిటివ్ వచ్చినట్లు చెబుతున్నారు. వారిలో కొందరిని విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించగా, అక్కడ చేసిన ఎలీజా పరీక్షల్లో సైతం ఆరుగురికి పాజిటివ్ రావడంతో గ్రామస్తులు మరింత భయపడుతున్నారు. జ్వరం వచ్చిన రెండో రోజుకే ప్లేట్‌లెట్స్ పడిపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని పలువురు పేర్కొంటున్నారు.

ముగ్గురూ జ్వరంతో మృతి

గ్రామంలో ఇప్పటి వరకూ వెయ్యి మందికిపైగా జ్వరం బారిన పడ్డారు. వారిలో కొందరికీ తగ్గుముఖం పట్టగా, ఇంకా 300 మంది వరకూ బాధపడుతున్నారు. చికిత్స కోసం వచ్చి వైద్య శిబిరం వద్దే కుప్పకూలుతున్నారు. వారికి పరీక్షలు చేయగా ప్లేట్‌లెట్స్ కౌంట్ పడిపోవడంతో ఆందోళన చెందాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికే గ్రామంలో ముగ్గురు జ్వరంతో మృతి చెందారు. నేనూ జ్వరబాధితుడినే.

– పాముల శ్రీనివాసరావు, సర్పంచ్, పాములలంక


జ్వరం ప్రాణాలు తీసింది



మా మేనత్త రాజ్యలక్ష్మికి మూడు రోజులుగా జ్వరం వస్తోంది. తొలుత నగరంలోని వైద్య శిబిరంలో చూపించాం. తర్వాత ఉయ్యూరులోని ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లాం. అక్కడ చికిత్స పొందుతుండగా ప్లేట్‌లెట్స్ తగ్గాయని చెప్పారు. విజయవాడ వెళ్లి ప్లేట్‌లెట్స్ తీసుకువచ్చి ఎక్కించిన కొద్దిసేపటికే మృతి చెందింది. ఆమెకు అంతకు ముందు ఎలాంటి అనారోగ్యం లేదు. కేవలం జ్వరంతోనే మృతి చెందింది.

– ఉమారాణి, స్థానికురాలు

ప్రభుత్వ వైఫల్యం



పాముల లంకలో జ్వరాలు విజృంభిస్తున్నా వాటిని అదుపు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. వైద్య ఆరోగ్యశాఖ సైతం చేతులకాలాక ఆకులు పట్టుకున్న వైనంగా ఒకరు మృతి చెందిన తర్వాత గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసింది. ఇప్పుడు మరొకరు మృతి చెందారు. ఇప్పటికైనా జ్వరాల వ్యాప్తికి కారణాలు గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలి. కొత్తగా ఇంకా జ్వరం కేసులు నమోదవుతునే ఉన్నాయి. ఈ విషయంలో వైద్యశాఖ స్పందించాలి.

– నాగరాజు, స్థానికుడు

కల్తీ నెయ్యి పట్టివేత



కల్తీ నెయ్యిని చూపిస్తున్న అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ పూర్ణచంద్రరావు

పూర్ణానందంపేట (విజయవాడ పశ్చిమ) : పూర్ణానందంపేటలోని సంజీవరావు వీధిలో అక్రమంగా కల్తీ నెయ్యిని తయారు చేస్తున్న ఇంటిపై మంగళవారం టాస్క్‌ఫోర్స్ అధికారులు, ఆహార భద్రత శాఖ అధికారులు సత్యనారాయణపురం పోలీసులతో కలిసి సంయుక్త దాడి నిర్వహించారు. ఈ దాడిలో పది కేజీలకు పైగా కల్తీ నెయ్యి, 75 లీటర్ల పామాయిల్, 20 కేజీల వనస్పతితో పాటు కల్తీ నెయ్యి తయారీలో ఉపయోగించే నిషేధిత రంగులతో పాటు వివిధ రకాల బ్రాండులకు సంబంధించిన దాదాపు 2 వేల కవర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇంటిని అద్దెకు తీసుకొని కొన్ని నెలలుగా కల్తీ నెయ్యిని తయారు చేస్తున్న జె.రవి అనే వ్యక్తిని అధికారులు అదుపులోకి తీసుకొన్నారు. ఇతను గతంలో కూడా కల్తీ నెయ్యి తయారు చేస్తుంటే సింగ్‌నగర్ ప్రాంతంలో ఆహార భద్రత శాఖాధికారులు కేసు నమోదు చేసినట్లు తెలిసింది. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మురళీధర్, సీఐ ఆర్.సురేష్, ఆహార భద్రత శాఖ జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ పూర్ణచంద్రరావు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ సుందరరామ రెడ్డి, సత్యనారాయణపురం సీఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అక్రమాల పుట్ట.. పోలీసు అధికారి చిట్టా!

- అధికార పార్టీ అండదండలతోనే..
- అవినీతి చిట్టా అంతాఇంతా కాదు
- వ్యభిచారం నుంచి క్రికెట్ బెట్టింగ్‌ల వరకు

గుడివాడ : అధికార పార్టీ నేతల అండదండలతో గుడివాడలోని ఓ పోలీసు అధికారి రెచ్చిపోయాడు.. తాను వేసుకున్నది ఖాకీ చొక్కా కాదని.. పసుపు చొక్కా అని ఆయనే చెప్పుకునే వాడు. గబ్బర్ సింగ్ అని ఆయన పేరును మార్చుకుని దందాలకు తెరలేపాడు.

క్రికెట్ బెట్టింగ్‌ల్లో..

క్రికెట్ బెట్టింగుల్లో అరెస్టు అయిన వ్యక్తి వద్ద క్రికెట్ పందెంరాయుళ్ల ఫోన్ నంబర్లు తీసుకుని దందాలు సాగించినట్లు సమాచారం. ప్రతి ఒక్కరిని పిలిచి కేసులు కడతామని బెదిరించేవాడు. 'గతంలో ఎప్పుడో ఆడాం ప్రస్తుతం మాకు సంబందం లేదు' అని చెప్పినా వినేవాడుకాదు. ఇటువంటి వారు దాదాపుగా 50 మంది ఉండగా వారి వద్ద రూ.5 నుంచి రూ.10 వేల వరకు వసూలు చేసినట్లు సమాచారం. దీపక్ లాడ్జిలో ఓ వ్యభిచారం కేసులో రూ.లక్షన్నర తీసుకుని కేసు మాఫీ చేశాడని విమర్శలు వెల్లువెత్తాయి. అదే సమయంలో ఓ వ్యాపారిని వ్యభిచారం కేసులో అరెస్టు చేసి అతని ఏటీఎం కార్డులో నగదు డ్రా చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇది నిరూపితం అయినా అప్పట్లో కేవలం వార్నింగ్‌తో వదిలేశారు. నెల రోజుల క్రితం గుట్కా విక్రేతలను అరెస్టు చేయగా, వారి వద్ద రూ.లక్షలు ముడుపులు తీసుకున్నట్లు వినికిడి. పేకాట కేసులో రూ.5 లక్షలు పైచిలుకు నగదు దొరికితే అక్కడ రూ.2 లక్షలు చూపించి మిగిలిన మొత్తం నొక్కేశాడనే విమర్శలు వెల్లువెత్తాయి. సివిల్ పంచాయితీలు, ప్రైవేటు పంచాయితీల్లో ఆయన పాత్రపై ఎస్పీకి ఫిర్యాదులు అందడంతోనే నిఘా వేసినట్లు పోలీసు సిబ్బందే చెబుతున్నారు.

ఏడాది కాలంగా వ్యభిచార ముఠాకు అండగా ?

ఇటీవల దొరికిన సెక్స్ రాకెట్ ముఠాకు గబ్బర్ సింగ్ ఆశీస్సులు ఏడాది కాలంగా ఉన్నట్లు విచారణలో వెల్లడైనట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా ఈ అధికారిపైనా, ఆయనతో పాటు ఉన్న మరికొందరు పోలీసు సిబ్బందిపైనా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ముగ్గురు గొలుసు దొంగల అరెస్టు

11 కాసుల బంగారు నగల స్వాధీనం



గొలుసు దొంగలను మీడియా ముందు ప్రవేశపెట్టిన డీఎస్పీ వల్లూరి శ్రీనివాసరావు, సీఐ ఎం.రామ్‌కుమార్, ఎస్‌ఐ దేశంశెట్టి వెంకట కుమార్

నూజివీడు : పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఈ నెలలో మూడు గొలుసు దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు దొంగల(చైన్ స్నాచర్స్)ను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. అరెస్టు చేసిన ముగ్గురు దొంగలను నూజివీడు డీఎస్పీ వల్లూరి శ్రీనివాసరావు మీడియా ముందు ప్రవేశపెట్టి వివరాలను వెల్లడించారు. చాత్రాయి మండలం చిత్తపూరు కు చెందిన పామర్తి సురేష్ (23), బొల్లికొండ ప్రవీణ్‌కుమార్ (17), మామిడివలస రామకృష్ణ (16) పట్టణంలోని సెయింట్‌ఆన్స్ పాఠశాల ఎదురుగా ఉన్న సందులోని బంగినపల్లి తోటలో ఆగస్టు 3వ తేదీ వి.మెర్సీరాణి మెడలోని రెండున్నర కాసుల నాన్తాడు, కుమ్మరిపేటలోని బాలసదనం హాస్టల్ సమీపంలో ఈ నెల 7న ఆవుల నాగమణి మెడలోని 4 కాసుల బంగారు గొలుసు, అమ్మవారి తోటలోని తుమ్మలవారి వీధిలో ఈ నెల 19న వాడపల్లి శేషకుమారి మెడలోని నాలుగున్నర కాసుల నాన్తాడును దొంగిలించారని తెలిపారు. అయితే వీరిలో ప్రవీణ్‌కుమార్ తుమ్మలవారి వీధిలో చేసిన దొంగతనం కేసులో మాత్రమే నిందితుడు కాగా, మిగిలిని ఇద్దరు మూడు దొంగతనాల్లో నిందితులని పేర్కొన్నారు. వీరు దొంగిలించిన నగలను పెద్దగాంధీబొమ్మ సెంటర్‌లోని బాలాజీ జ్యూయలర్స్‌లో తాకట్టు పెట్టడానికి రాగా, షాపు యజమాని సమాచారం మేరకు పట్టణ ఎస్‌ఐ వెళ్లి వారిని అదుపులోకి తీసుకుని విచారించగా విషయాలు బయటపడినట్లు చెప్పారు. నిందితుల నుంచి దాదాపు రూ.2.50 లక్షల విలువైన 11 కాసుల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిలో సురేష్ ప్రధాన నిందితుడన్నారు. సమావేశంలో సీఐ ఎం.రామ్‌కుమార్, పట్టణ ఎస్‌ఐ దేశంశెట్టి వెంకటకుమార్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో బాలుడు మృతి

సెల్‌కు చార్జింగ్ పెడుతుండగా ప్రమాదం



చిట్టినగర్ (విజయవాడ పశ్చిమం) : చీకట్లో సెల్‌ఫోన్‌కు చార్జింగ్ పెడుతూ ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి విద్యుదాఘాతంతో బాలుడు మృతి చెందిన ఘటన కొత్తపేట ఆంజనేయ వాగు సెంటర్‌లో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. కొత్తపేట ఆంజనేయ వాగు వడ్డెరపేటకు చెందిన వరికుప్పల దుర్గారావు, విజయ భార్యాభర్తలు. వీరికి శ్రీను (14), నాగవాణి సంతానం. కుటుంబ కలహాల కారణంగా భార్యాభర్తలు విడిగా ఉంటున్నారు. విజయ కుమ్మరిపాలెంలో నివాసం ఉండగా నాగవాణికి వివాహం అయిపోయింది. శ్రీను అప్పుడప్పుడు కుమ్మరిపాలెంలోని తల్లి ఇంటికి వెళ్లి వస్తుంటాడు. 27వ తేదీ తల్లి వద్దకు వెళ్లిన శ్రీను, 28న రాత్రి 8 గంటల సమయంలో కొత్తపేట వాగులోని తండ్రి ఇంటికి వచ్చాడు. అప్పటికే తండ్రి ఇంట్లో నిద్రపోతుండటంతో చీకట్లోనే లోపలకు వెళ్లి స్విచ్‌బోర్డులో చార్జర్ పెట్టి సెల్‌పోన్ చార్జింగ్ పెట్టేందుకు ప్రయత్నించాడు. అయితే ఆదివారం రాత్రి స్విచ్ బోర్డులో ప్లగ్ కాలిపోవడంతో దుర్గారావు స్విచ్ బోర్డు వైర్లను పక్కనే ఉన్న గోడపై పెట్టాడు. ఈ విషయం తెలియని శ్రీను స్విచ్‌బోర్డులో వైర్లు పెడుతూ విద్యుదాఘాతంతో మృతి చెందాడు. కొంత సేపటి తర్వాత నిద్రలేచిన దుర్గారావు ఇంట్లో బిడ్డ వంటిపై గాయాలతో విగత జీవిగా పడి ఉండటం గమనించాడు. సమాచారం అందుకున్న కొత్తపేట పోలీసులు వివరాలను నమోదు చేసుకుని మృతదేహానికి పోస్టుమార్టం కోసం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తండ్రి దుర్గారావు ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదు చేశారు.



భగవద్గీత పోటీల్లో ప్రతిభ

కైకలూరు : వికాస తరంగణి రజతోత్సవాల్లో భాగంగా కైకలూరు శ్రీమన్నారాయణ గోష్టి ఆధ్వర్యంలో వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో భగవద్గీత పోటీలు జరిగాయి. శ్రీమద్భగవద్గీత 7 అధ్యయనంలో జరిగిన పోటీల్లో కైకలూరు నేషనల్ స్కూల్ 8వ తరగతి విద్యార్థి బి.హెచ్.తేజస్వీ నాగార్జున మండల స్థాయి ప్రథమ బహుమతి సాధించి జిల్లా పోటీలకు ఎంపికయ్యాడు. ఆలయ మేనేజరు శింగనపల్లి శ్రీనివాసరావు, రామలింగేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్ కె.కె.బాబు, శ్రీమన్నారాయణ గోష్టి అధ్యక్షురాలు సి.హెచ్.హేతలత బహుమతి అందించారు. ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసరావు, డైరెక్టరు జి.చంద్రమోహన్, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో..

ఆటపాక శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో 6వ తరగతి విద్యార్థి కేసిరెడ్డి శ్రీసాయి వెంకట్, వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో జరిగిన భగవద్గీత పద పోటీల్లో మండల స్థాయి ప్రథమ బహుమతి సాధించి, జిల్లా పోటీలకు ఎంపికయ్యాడు. ప్రిన్సిపాల్ ఎస్.బలరాం, డీన్ సి.హెచ్.వెంకటేశ్వరరావు, ఏవో ధానయ్య, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

సూటి ఎరువులతోనే ప్రయోజనం

ముదినేపల్లి రూరల్ : వరిసాగులో సూటి ఎరువుల వినియోగంతోనే ప్రయోజనమని మండవల్లి సబ్ డివిజన్ ఏడీయే ఐ.విజయభాను అన్నారు. మండలంలోని సింగరాయపాలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది. కాంప్లెక్స్ ఎరువుల అధిక వినియోగంతో వృథా వ్యయం మినహా ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా యూరియా, పొటాష్ ఎరువులు నేరుగా చల్లుకుంటే తక్కువ వ్యయంతో పాటు సరైన పరిమాణంలో ఎరువులు అందించే వీలుంటుందన్నారు. ఏవో కె.విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న ట్రాక్టర్లకు కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కౌలు రైతు సంఘం నేత దాకరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ గతేడాది పండించిన మినుములకు గిట్టుబాటు ధర కల్పించేలా అధికారులు ప్రభుత్వ దృష్టికి తేవాలని కోరారు. ఏఈవో కె.సురేంద్ర, ఎంపీఈవోలు కె.శ్రీనివాస్, ఎం.నాగేశ్వరరావు, కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ



కైకలూరు :

వెంకటరమణ	: అర్జున్‌రెడ్డి
విజయలక్ష్మి	: జయజానికి నాయక
మాగంటి	: వివేకం

ముదినేపల్లి:

పూర్ణిమా థియేటర్	: ఫిదా

కొల్లేరు దోమ.. కుట్టి చంపుతోంది

- ప్రజలపై దోమల దండయాత్ర
- రోగాల బారిన పడుతున్న వైనం
- దోమకాటుతో తగ్గుతున్న పాల ఉత్పత్తులు
- తూతూ మంత్రంగా దోమల నివారణ చర్యలు

కైకలూరు : పరిమాణంలో పెద్దదైన కొల్లేరు దోమ వీరవిహారం చేస్తోంది. గ్రామాల్లో పేరుకుపోయిన మురికికుపాలు వీటి ఆవాసాలకు అనుకూలంగా మారాయి. దీంతో సంతానోత్పత్తిని తెగ పెంచేసుకుంటున్నాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న దోమలపై దండయాత్ర కార్యక్రమం పెద్ద దండగగా మారింది. తూతూ మంత్రగా దోమల నివారణ చర్యలు జరుగుతున్నాయి. దీంతో దోమకాటుకు గురై ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఇవి పట్టపగలు కూడా రక్తాన్ని పీల్చేస్తాయి. ఇటీవల వర్షాలు కురవడంతో కొల్లేరులో జమ్ము, కిక్కిస బాగాపెరిగింది. వీటిలో దోమలు సంతానాన్ని వృద్ధి చేసుకున్నాయి. కొల్లేరు పరిసర గ్రామాలే కాకుండా ఇతర ప్రాంతాలకు వీటి సంచారం పెరిగింది. రాత్రి అయ్యిందంటే కొల్లేరులో కొద్ది సమయం కూడా ఉండలేని పరిస్థితులు దాపరించాయి. కొల్లేరు ప్రాంత ప్రజలు చీకటి పడే సమయానికే ఇళ్ల తలుపులను మూసేస్తున్నారు.



మండవల్లి ప్రభుత్వాస్పత్రి ప్రారంభంలో దోమలకు నిలయంగా మారిన డ్రెయిన్

పశువుల ఉసురూ తీస్తున్నాయి..

కొల్లేరు ఆపరేషన్ తర్వాత లంక గ్రామాల ప్రజల జీవనోపాధికి దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి ప్రత్యేక పునరావాసంలో భాగంగా పాడి గేదెలను యూనిట్‌గా అందించారు. పశువులకు తాగునీటి కొరతే కాకుండా దోమ కాటు పాడి ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కొల్లేరు దోమ కాటు వల్ల గొర్రెలకు సొంగ వ్యాధి సోకి మరణిస్తున్నాయి. ముఖ్యంగా పాడిగేదెల్లో రక్తహీనత ఏర్పడి, పుట్టే దూడలు మరణిస్తున్నాయి.

డబ్బు పోయినా.. కాటు తప్పడం లేదు..

దోమ కాటు నుంచి తప్పించుకోడానికి ప్రజలు మస్కిటో కాయిల్స్, లిక్విడ్‌ను ఉపయోగిస్తున్నారు. అయితే దోమలు కాయిల్స్‌కు లొంగడం లేదు. దీనికితోడు ప్రజల అవసరాన్ని అసరాగా చేసుకుని మార్కెట్‌లో నాసిరకం కాయిల్స్‌ను అంటగడుతున్నారు. దోమల నివారణ లిక్విడ్ బాటిల్స్ మార్కెట్‌లో రూ.70కి విక్రయిస్తున్నారు. ప్రతి రోజు సాధారణ వ్యక్తి రూ.10 దోమల నివారణకు ఖర్చు చేయాల్సి వస్తుంది. ముఖ్యంగా గ్రామాల్లో డ్రైయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో నీటి నిల్వ కారణంగా దోమలు వృద్ధి చెందుతున్నాయి. దోమల నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పరిసరాల పరిశుభ్రత ముఖ్యం..



దోమ కాటు కారణంగా మలేరియా వంటి వ్యాధులు వస్తాయి. ముఖ్యంగా ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇంటి అవాసాల వద్ద మురికినీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. తాగిపడేసిన కొబ్బరి బొండాలు, డ్రైయిన్లలో ప్లాస్టిక్ డబ్బాలు, నిల్వ ఉన్న నీటి తొట్టెలలో దోమలు వృద్ధి చెందుతాయి. దోమకాటు నివారణకు దోమ తెరలు, లిక్విడ్‌లను ఉపయోగించాలి.

– కె.శ్రీలత, పీహెచ్‌సీ వైద్యురాలు, మండవల్లి

దోమల నివారణ చర్యలు చేపట్టండి



కొల్లేరు గ్రామాల్లో విపరీతమైన దోమలు ఉన్నాయి. సరస్సు, పరిసర ప్రాంతాల్లో జమ్ము, కిక్కిస పేరిగిపోవడంతో దోమలు వృద్ధి చెందాయి. ప్రభుత్వం కొల్లేరు గ్రామాల్లో దోమల నివారణ చర్యలు చేపట్టాలి. దోమ కాటు ప్రధానంగా పశుసంపదపై ప్రభావం చూపుతోంది. అధికారులు దోమతెరలను పంపిణీచేయాలి.

– బలే చిరంజీవి, రాష్ట్ర మానవ హక్కుల సంఘం జనరల్ సెక్రటరీ, గుమ్మళ్లపాడు

వెదజల్లిన పొలాల్లో కలుపు అధికం

అల్లినగరం(మండవల్లి): వెదజల్లిన పొలాల్లో కలుపు సమస్య అధికంగా ఉందని మండవల్లి సబ్‌డివిజన్ ఏడీఏ ఐ.విజయభాను అన్నారు. మండలంలోని అల్లినగరం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది. ఆమె మాట్లాడుతూ రైతులు విచక్షణారహితంగా కలుపు మందులు వాడవద్దన్నారు. ఎక్కువగా వడటం వలన వరిమొక్క ఎదుగుదలలో లోపిస్తుందన్నారు.ఆకులు చిన్నవిగా ఉండి మొక్కలు గిడసబారి పెరగవని తెలిపారు. లీటరు నీటికి 2 గ్రాముల జింక్ సల్ఫేట్‌ను కలిపి 5 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలన్నారు. సర్పంచి ఎన్.వి.నాగేశ్వరరావు , ఏఈవో బి.దుర్గానాగేశ్వరరావు, ఎంపీఈవోలు కె.రవివర్మ, పి.రాజు, ఆత్మ ఏటీఎం వి.ప్రదీప్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సబ్‌డివిజన్ ఏడీఏ విజయభాను

అన్నదానానికి విరాళం

ముదినేపల్లి రూరల్ : జిల్లాలో ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం–చేవూరుపాలెం సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ నిత్యాన్నదాన పథకానికి దాతలు విరాళమందించినట్లు చైర్మన్ పరసా విశ్వేశ్వరరావు మంగళవారం తెలిపారు. ముదినేపల్లికి చెందిన కోడూరు శ్రీమాంత్, నాగ శర్వాణి దంపతులు కుమార్తె శ్రేష్ట పేరున రూ.10వేలు విరాళంగా ఇచ్చారన్నారు.

కశ్వవ బ్రాహ్మణ పథకానికి దరఖాస్తులు పంపండి

– బ్రాహ్మణ కార్పొరేషన్ నియోజకవర్గ కో–కన్వీనరు ప్రసాద్



కైకలూరు : రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా అమలవుతున్న కశ్వవ బ్రాహ్మణ ఆర్థిక సహాయ పథకానికి అర్హులైన వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు పంపించాలని బ్రాహ్మణ కార్పొరేషన్ నియోజకవర్గ కో–కన్వీనరు అడవి శివప్రసాద్ మంగళవారం చెప్పారు. పేద బ్రాహ్మణ వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, వృద్ధాశ్రమంలో వృద్ధులకు ప్రతి నెలా ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందుతుందన్నారు. ఈ పథకానికి దరఖాస్తుల స్వీకరణ చివరి గడువు సెప్టెంబరు 15వ తేదీగా నిర్ణయించారన్నారు. అర్హులైన వారు దరఖాస్తుతో పాస్‌పోర్టు సైజు ఫొటో, కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు అందించాలన్నారు.అదే విధంగా 2017 జూలై 31 నాటికి 60 సంవత్సరాలు నిండిన వృద్ధులు వయస్సు ధ్రువీకరణ పత్రం, వితంతువులు భర్త మరణ ధ్రువీకరణ పత్రం, వికలాంగుల ధ్రువీకరణ పత్రాలను ఇంటర్‌నెట్ సెంటర్‌లో స్కాన్ చేసి పంపించాలని అన్నారు. ఎన్టీఆర్ భరోసా, ఇతర ప్రభుత్వ పింఛన్లు పొందుతున్న వ్యక్తులకు ఈ పథకం వర్తించదన్నారు. వివరాలకు 8885831841లో సంప్రదించాలని ప్రసాద్ కోరారు.

గిడుగు తెలుగుభాషకు గొడుగు

ఘనంగా తెలుగు భాష దినోత్సవం

కైకలూరు : తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహుడు గిడుగు వెంకటరామ్మూర్తి తెలుగు భాషకు గొడుగు వంటి వారని పలువురు వక్తలు కొనియాడారు. కైకలూరు విశ్వకవి డీఎడ్ కాలేజీలో మాతృభాష దినోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. కళాశాల కరస్పాండెంట్ జి.పి.రంగారావు మాట్లాడుతూ గుడుగు రామమూర్తి జయంతి సందర్భంగా ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామన్నారు. తెలుగు భాష కళ్లు అయితే పరాయి భాష కళ్లజోడు వంటిదని ఆయన అన్నారు. ప్రిన్సిపాల్ పానెం జయకిషోర్ బాబు మాట్లాడుతూ అమ్మవంటి తెలుగు తీయ్యదనాన్ని పంచిన మహోన్నత వ్యక్తి గిడుగు అని కొనియాడారు. నేటి తరం ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అధ్యాపకులు ఎ.నవీన్‌కుమార్, ఛాత్రోపాధ్యాయులు దీపక్, భవానీ, మేఘన, మురళీ, మధు, శ్రీకాంత్ పాల్గొన్నారు.



విశ్వకవి డీఎడ్ కాలేజీలో మాతృభాష దినోత్సవం



జాగృతి స్కూల్‌లో మాట్లాడుతున్న చింతపల్లి

జాగృతి స్కూల్‌లో..

మాతృభాష దినోత్సవాన్ని కై కలూరు జాగృతి స్కూల్‌లో ఘనంగా జరిపారు. ప్రముఖ సాహితీవేత్త చింతపల్లి వెంకటనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ తెలుగు వ్యవహారిక భాషలో తన జీవితాన్ని ధారపోసిన వ్యక్తి గిడుగు రామ్మూర్తి అన్నారు. మాతృభాష కన్నతల్లి, పరాయి భాష పోతపాల వంటిదని అన్నారు. అనంతరం స్కూల్ యాజమాన్యం చింతపల్లిని ఘనంగా సత్కరించింది. ప్రిన్సిపాల్ ఎన్.సురేష్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎంఆర్ వ్యాక్సిన్‌పై తనిఖీ



మండవల్లి : వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాల్లో ఎంఆర్ వ్యాక్సిన్ ప్రోగ్రాంపై నిర్వహించిన అధికారి డాక్టర్ మేరీమోజెస్ మంగళవారం తనిఖీలు నిర్వహించారు. మండవల్లి, శోభనాద్రిపురం, లోకుమూడి, నీలగిరిపట్నం, చావలిపాడు గ్రామాల్లో ఆమె పర్యటించి తనిఖీలు జరిపారు. ఇంటింటికి వెళ్లి పిల్లలకు వ్యాక్సిన్ వేసిన సంగతి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. మహిళలతో మాట్లాడారు. వ్యాక్సిన్ నమోదు చేసిన రికార్డులు పరిశీలించారు. స్థానిక ఇన్‌చార్జి డాక్టర్ కె.హేమలత, సూపర్‌వైజర్ ఎ.నగేష్, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నేడు నవరత్న పథకాలపై సమావేశం



కైకలూరు : రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ప్రతిపక్షనేత వై.ఎస్. జగన్మోహనరెడ్డి ప్రకటించిన నవరత్న పథకాలు, అన్న వస్తున్నాడు కార్యక్రమాలపై స్థానిక ఏలూరురోడ్ సీఎన్నార్ గార్డెన్‌లో బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు నియోజకవర్గ సమావేశం జరుగుతుందని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) మంగళవారం చెప్పారు. సమావేశం జరగనున్న సీఎన్నార్ గార్డెన్‌లో ఏర్పాట్లును డీఎన్నార్ పరిశీలించారు.

కేసులు పరిష్కారానికే లోక్ అదాలత్



కైకలూరు : అపరిష్కృతంగా ఏళ్ల తరబడి సాగుతున్న కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కటి పరిష్కార వేదికగా ఉంటుందని కై కలూరు మేజిస్ట్రేట్ ఎం.సత్యకుమారి అన్నారు. సెప్టెంబరు 9న జరుగనున్న నేషనల్ లోక్ అదాలత్ కార్యక్రమంపై న్యాయవాదులు, పోలీసులు, ఎక్సైజ్ అధికారులతో స్థానిక కోర్టు హాలులో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. బార్ అసోషియేషన్ అధ్యక్షుడు గురజాడ ఉదయశంకర్, సీఐ రవికుమార్, కై కలూరు రూరల్, కలిదిండి ఎస్ఐలు సి.హెచ్.రంజిత్‌కుమార్, గౌతంకుమార్, ఎక్సైజ్ అధికారులు, న్యాయవాదులు వడ్లాని శ్రీరామచంద్రమూర్తి, టి.శ్రీనివాసరావు, మోరు శ్రీనివాసరావు, ఇందిరా, రమాదేవి, రాంబాబు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

బెల్టు షాపు యజమానికి జరిమానా

కలిదిండి (కైకలూరు) : అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తికి రూ.10 వేల జరిమానాను కలిదిండి తహసీల్దారురు వెన్నుల శ్రీను విధించారు. ఎక్సైజ్ సీఐ ఎన్.వి.రమేష్ మాట్లాడుతూ కలిదిండి మండలం గుర్వాయిపాలెం హరిజనవాడకు చెందిన భూపతి రాజశేఖర్ మద్యం బెల్టుషాపు నిర్వహిస్తున్నాడు. కేసు నమోదు చేసి కలిదిండి తహసీల్దారు ముందు హాజరపర్చినట్లు తెలిపారు. ఎక్సైజ్ ఎస్ఐ ఎన్.శ్రీధర్, హెడ్‌కానిస్టేబుల్ బి.రంగారావు, కానిస్టేబుల్ నాగార్జున పాల్గొన్నారు.

మాతృభాషపై మమకారం వీడొద్దు

ముదినేపల్లి రూరల్ : ఆంగ్లభాష మోజులో పడి మాతృభాష తెలుగుపై మమకారాన్ని వీడొద్దని ఎంఈవో బొడ్డు శ్రీనివాసరావు, ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బేతాళ రాజేంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని పలు పాఠశాలల్లో మాతృభాషా దినోత్సవం మంగళవారం నిర్వహించారు.దేశ భాషలందు తెలుగులెస్స అన్న నానుడిని నిజం చేసేందుకు విద్యార్థులు తెలుగుపై పట్టు సాధించాలన్నారు. ఇతర భాషలను గౌరవిస్తూ మాతృభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ములకలపల్లి ప్రాథమిక పాఠశాలలో యూటీఎఫ్ నేత గాలి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవాన్ని జరిపారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



రంగాపురం పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు పంపిణీ

మీఇంటికి మీభూమి అర్జీలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ మధుసూదనరావు

మండవల్లి : మీఇంటికి మీభూమి అర్జీలు వీఆర్వోలు వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ పి. మధుసూదనరావు ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోల సమావేశం మంగళవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ పరిష్కరించిన సమస్యల వివరాలను సెప్టెంబర్ 1వ తేదీనుంచి ఆయా గ్రామాల్లో రైతులకు అందజేయాలన్నారు. ఎలక్షన్ క్లయిమ్‌లు ఫారమ్6, ఫారమ్7 విచారణ జరిపి ఆన్‌లైన్‌లో పొందుపరచాలని సూచించారు. వీఆర్వోలకు నిర్దేశించిన లక్ష్యం మేరకు శిస్తు వసూళ్లు జరపాలన్నారు. డీటీ ఎన్.కోటేశ్వరమ్మ, ఆర్ఐ సి.హెచ్. దుర్గాంజనేయులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

విద్యార్థులకు సామర్థ్య పరీక్షలు

ముదినేపల్లి రూరల్ : మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థులకు సామర్థ్య పరీక్షలు మంగళవారం నిర్వహించారు. ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, కనీస సామర్థ్యాల అంచనాకు పరీక్షలు జరిపారు. పాఠశాలలను ఎంఈవో సహా పలువురు ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు దత్తత తీసుకున్నారు. ఇందులో భాగంగా ప్రతి విద్యార్థి సామర్థ్యాలకు అనుగుణంగా బోధన చేపడతారని గురజ ప్రాథమిక పాఠశాల–1ను పరిశీలించిన ఎంఈవో బొడ్డు శ్రీనివాసరావు అన్నారు.



గురజ పాఠశాలలో పరీక్షలను పరిశీలిస్తున్న ఎంఈవో

రాష్ట్రస్థాయి పోటీలకు 'కోలా' ఎంపిక



ముదినేపల్లి రూరల్ : రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు మండలంలోని బొమ్మినంపాడు జెడ్పీహైస్కూల్‌కు చెందిన విద్యార్థి కోలా వరప్రసాద్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా రాణి, పీఈటీ వి.భాస్కరరావు మంగళవారం తెలిపారు. ఈ పోటీలకు సంబంధించి జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలిదిండి జెడ్పీ హైస్కూల్లో సోమవారం ఎంపిక పోటీలు జరిగాయన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు స్కూల్ విద్యార్థి ఎంపిక కావడం గర్వకారణమని సర్పంచినేతల రూప, పాఠశాల యాజమాన్యకమిటీ అధ్యక్షుడు డి.రవికుమార్ అన్నారు. విద్యార్థి వరప్రసాద్‌ను ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

చిట్టిచేతులు చక్కని రాతలు పరిశీలన

భైరవపట్నం(మండవల్లి) : మండలంలోని భైరపట్నం యూపీ పాఠశాలలో చిట్టి చేతులు చక్కని రాతలు పరీక్షల తీరును ఎంఈవో కె.రామారావు మంగళవారం పరిశీలించారు.1వ తరగతి నుంచి 5 వతరగతి వరకు చిన్నారులు వారి సామర్థ్యాల మేరకు అక్షరాలు, అంకెలు, లెక్కలు గుర్తించడం, రాయడం, చేయడం తదితర కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. వారి సామర్థ్యాలను గుర్తించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలు ముందుకు సాగవు. ధనవ్యయం. ముఖ్య నిర్ణయాలలో మార్పులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహవంతంగా ఉంటాయి.

వృషభం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం. ఆధ్యాత్మిక చింతన. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు ఊపందుకుంటాయి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.



మిథునం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. పాత సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. విద్యావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో కొత్త ఆశలు.

కర్కాటకం: ఎంత శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆధ్యాత్మిక చింతన. అనారోగ్య సూచనలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి.

సింహం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. దూరప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువర్గంతో అకారణ వైరం. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

కన్య: అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి. ఆర్థిక ప్రగతి. వస్తులాభాలు. చిన్ననాటి స్నేహితుల కలయిక. విందువినోదాలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: కొత్త రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బంధుమిత్రులతో విభేదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి. ఉద్యోగులకు అదనపు పనిభారం.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని వివాదాల నుంచి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: ఆదాయం అంతగా కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. వ్యాపార విస్తరణ యత్నాలు మందగిస్తాయి. ఉద్యోగులకు శ్రమాధిక్యం.

మకరం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఆహ్వానాలు అందుతాయి. ముఖ్య నిర్ణయాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

కుంభం: చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు సంతృప్తినిస్తాయి.

మీనం: రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్య, కుటుంబసమస్యలు. వ్యయప్రయాసలు. మిత్రుల నుంచి ఒత్తిడులు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



- **సుదర్శనం** : రూ.300 దర్శనం టికెట్లు సెప్టెంబర్ 6వ తేదీ నుంచి నవంబర్ 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్నాయి.
- **వసతి గదులు** : అక్టోబర్ 26వ తేదీ నుంచి నవంబర్ 24 వరకు గదులు అందుబాటులో ఉన్నాయి.
- **ఆర్జిత సేవలు** : ఈ టికెట్లు సెప్టెంబర్ నెలలో అందుబాటులో ఉన్నాయి. బుక్ చేసుకునే వారు గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకు రావలెను.
- **ఆర్జిత బ్రహ్మోత్సవం** : రోజూ మధ్యాహ్నం 1.30 గంటలకు – ఒకరికి రూ.200
- **అష్టదళ పాద పద్మారాధన** : ప్రతి మంగళవారం ఉదయం 5.30 గంటలకు – ఒకరికి రూ.1250
- **సుప్రభాతం** : రోజూ ఉదయం 2.30 గంటలకు – ఒకరికి రూ.120
- **ఊంజల సేవ** : రోజూ మధ్యాహ్నం ఒంటి గంటకు – ఒకరికి రూ.200
- **వసంతోత్సవం** : రోజూ మధ్యాహ్నం 2.30 గంటలకు – ఒకరికి రూ.300
- **నిజపాదదర్శనం** : ప్రతి శుక్రవారం ఉదయం 5.30 గంటలకు – ఒకరికి రూ.200
- **విశేషపూజ** : ప్రతి సోమవారం ఉదయం 6.30 గంటలకు – ఒకరికి రూ.600
- **కల్యాణం** : రోజూ మధ్యాహ్నం 12 గంటలకు – జంటకు రూ.1000 తిరుమలలో వివాహం చేసుకునే వారు ముందుగా టీటీడీ ఈ–దర్శనం కౌంటర్ వద్ద నమోదు చేయించుకోవాలి. దర్శనం, గదులను 90 రోజులు ముందు నుంచి జారీ చేస్తారు. ఆర్జిత సేవల టికెట్లను 60 రోజుల ముందు నుంచి జారీ చేస్తారు.
- **కౌంటర్ పనిచేయు వేళలు** : ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, తిరిగి 3 నుంచి సాయంత్రం 6గంటల రకు, ఫోన్ : 220172, ప్రతి మంగళవారం సెలవు.

– చిలకలపూడి (మచిలీపట్నం)

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 8 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– 3 ఖాళీ
రూ.50 గదులు	–7 ఖాళీ
రూ.100 గదులు	–25 ఖాళీ
రూ.500 గదులు	–10 ఖాళీ

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–250 ఖాళీ
వసంతోత్సవం	– 200ఖాళీ
ఆర్జిత బ్రహ్మోత్సవం	–230 ఖాళీ

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

ఎస్సీ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ డివిజన్ సెక్రటరీ ఆమంచి



యార్డ్‌లో పర్యటిస్తున్న సంఘ్ డివిజన్ సెక్రటరీ ఆమంచి వెంకటేశ్వరరావు

గుడివాడ టౌన్ (గుడివాడ) : రైల్వే కార్మికుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరలో పరిష్కారానికి కృషిచేస్తామని సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ డివిజన్ సెక్రటరీ ఆమంచి వెంకటేశ్వరరావు అన్నారు. విజయవాడ మధురానగర్ నుంచి మచిలీపట్నం వరకు మంగళవారం గ్రీవెన్స్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులను అడిగి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆమంచి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులకు పనిభారం పెరిగిందన్నారు. లెవల్ క్రాసింగ్ గేటు లలో పనిచేసే కార్మికులకు డ్యూటీ సమయం 12 నుంచి 8 గంటలకు తగ్గించాలని, 7వ పేకమిషన్‌లో అన్యాయం జరిగిన ఉద్యోగులకు న్యాయం చేయాలని, ఎలక్ట్రికల్, టెలికం విభాగాలలో సిబ్బంది కొరత అధికంగా ఉందని వాటిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గుడివాడ బ్రాంచ్ సెక్రటరీ సిహెచ్.శివశంకరరావు, చైర్మన్ డి.ఎం.రవీంద్రబాబు, మెకానికల్ బ్రాంచ్ సెక్రటరీ రమేష్, యూనియన్ నాయకులు శ్రీనివాసరావు, బ్రహ్మం, రవి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

వీఐపీ డైరీ

- రాష్ట్ర న్యాయ, యువజన సర్వీసులు, క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర బుధవారం విజయవాడలో ఉంటారు.
- బందరు పార్లమెంట్ సభ్యుడు కొనకళ్ల నారాయణరావు మచిలీపట్నంలో ఉంటారు.
- జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ విజయవాడలో ఉంటారు.
- కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు, జాయింట్ కలెక్టర్–2 డి.మార్కండేయులు, జెడ్పీ సీఈఓ కె.శ్రీదేవి విజయవాడలో ఉంటారు.

– చిలకలపూడి (మచిలీపట్నం)

దుర్గగుడి సమాచారం



- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ చేస్తారు.
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం జరుగుతాయి.
- ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన పూజ నిర్వహిస్తారు.
- ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్రహోమం, అనంతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీహోమం జరుగుతాయి.
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు.
- మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.
- రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసివేస్తారు.

– ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమం)

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	09.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
ట్రూజెట్	21.55	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళ వారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	08.25	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ట్రూజెట్	07.55	ప్రతిరోజు
స్పైస్‌జెట్	15.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.30	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	18.40	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	15.30	బుధవారం మినహా అన్ని రోజులు

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర	: 97, 105, 116
చికెన్ విత్ స్కిన్	: 186
చికెన్ విత్ స్కిన్‌లెస్	: 196

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.59

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, ముంబైలల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. ఉత్తరాఖండ్, కేరళ, కర్ణాటక, ఒడిశా, తూర్పు రాజస్తాన్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. దక్షిణ తమిళనాడు, జమ్మూ కశ్మీర్ వాయవ్య ప్రాంతం మినహా దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

గుంటూరు విజయవాడ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

33.6°/24.5°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.4	27.0
కోల్‌కతా	32.8	25.6
బెంగళూరు	26.6	20.6
ముంబై	28.2	24.1
చెన్నై	33.8	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	33.7/24.3	రాజమండ్రి	30.9/25.5
ఒంగోలు	33.7/24.3	తాడేపల్లిగూడెం	30.9/25.5
అనంతపురం	33.6/24.7	వరంగల్	30.7/24.5
చిత్తూరు	33.5/25.4	కరీంనగర్	30.6/24.8
తిరుపతి	33.5/25.4	శ్రీకాకుళం	30.5/25.0
నెల్లూరు	33.4/25.0	విజయనగరం	30.5/25.0
కడప	33.2/25.0	ఆదిలాబాద్	30.1/22.1
విజయవాడ	33.0/24.5	విశాఖపట్నం	29.7/24.4
గుంటూరు	32.2/24.6	హైదరాబాద్	29.0/22.1
నల్లగొండ	31.6/23.6	రంగారెడ్డి	29.0/22.1
ఖమ్మం	31.6/21.0	నిజామాబాద్	28.9/23.9
కాకినాడ	31.1/25.0	మెదక్	28.8/21.2
ఏలూరు	30.9/25.5	మహబూబ్‌నగర్	28.7/22.1

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	నిరీక్షణ
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	స్క్రీన్‌ప్లే
మ.02.30	న్యూస్ ఫీచర్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 కథ
మ.12.00 నాయకుడు
మ.03.00 అమ్మాయి బాగుంది
సా.06.00 నీ స్నేహం
రా.09.00 ఆటాడిస్తా




మూవీస్ నౌ
ఉ.06.15 ఇన్‌టు ద స్టార్మ్
ఉ.08.00 మిస్టర్ నైస్ గై
ఉ.09.50 స్పిసిస్
మ.01.40 డై అనదర్ డే
రా.09.00 వాల్-ఈ




హెచ్‌బీవో
ఉ.07.43 ఎక్స్ ఎక్స్ ఎక్స్
ఉ.11.28 షావోలిన్ సాసర్
మ.03.10 సూసైడ్ స్క్వాడ్
సా.05.15 ద హ్యాంగోవర్-3
రా.09.00 మంకీ ట్రబుల్



సోనీ పిక్స్
ఉ.06.00 స్పైడర్ మ్యాన్
ఉ.08.24 మెన్ ఇన్ బ్లాక్ 3
ఉ.10.35 ద మమ్మీ రిటర్న్స్
సా.05.56 వార్‌క్రాఫ్ట్
రా.11.00 వోల్ఫ్ టోటెమ్



మా మూవీస్
ఉ.07.00 నా బంగారు తల్లి
ఉ.09.00 ఒకటో నంబర్ కుర్రోడు
మ.12.00 రాజేశ్వరి కల్యాణం
మ.03.00 రౌద్రం
సా.05.00 విల్లా



జీ యాక్షన్
ఉ.07.07 స్టైల్
ఉ.11.08 ఇన్సాఫ్
మ.02.04 శివమ్
రా.08.00 ప్లాట్‌ఫామ్
రా.11.05 ఇన్సానియత్

పోర్టు భూదందా పొడిగింపు..

సర్కార్ భూదందాను పొడిగిస్తోంది.. రైతుల భూములు లాగేసుకునేందుకు కొత్త ఎత్తుతో ముందుకొచ్చింది. ఇప్పటి వరకు పోర్టు పేరుతో భూములు తీసుకునేందుకు ప్రయత్నించింది. రైతులు వ్యతిరేకించడంతో లక్ష్యం నెరవేరలేదు. దీంతో నోటిఫికేషన్ల గడువును ఏడాది పాటు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రైతుల్లో ఆందోళన నెలకొంది.


పోర్టు భూములు

- భూసమీకరణ, భూసేకరణకు గడువు పొడిగింపు
- పారిశ్రామిక కారిడార్ కోసం 12,144 ఎకరాలు
- పోర్టు నిర్మాణం కోసం 2,282 ఎకరాలు
- పనుల ప్రారంభంలో జాప్యం

మచిలీపట్నం :

బందరు పోర్టు పనులను ప్రారంభించకుండా జాప్యం చేస్తున్న ప్రభుత్వం భూదందాను కొనసాగించేందుకు మరో ఎత్తుగడ వేసింది. భూసేకరణ, భూ సమీకరణ నోటిఫికేషన్ గడువును ఏడాది పొడిగిస్తూ కలెక్టర్ బి.లక్ష్మీకాంతం సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పోర్టు, పారిశ్రామిక కారిడార్ నిర్మాణం పేరుతో మచిలీపట్నం నియోజకవర్గంలో 1.05 లక్షల ఎకరాలను సమీకరించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో రైతులు భూములను కాపాడుకునేందుకు ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారు.

పోర్టుకు కావాల్సింది 5,324 ఎకరాలు

బందరు పోర్టు నిర్మాణం కోసం 5,324 ఎకరాలు అవసరమని 2012లో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి జీఓ నెంబరు 11 జారీ చేశారు. టీడీపీ అధికారం చేపట్టిన తరువాత ఆగస్టు 29, 2015లో 33 వేల ఎకరాల భూమిని సేకరించేందుకు భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేశారు. భూసేకరణ నోటిఫికేషన్‌పై రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. రైతులు వివిధ పార్టీల అండతో ఉద్యమాలు నిర్వహించారు. భూసేకరణ ద్వారా భూమిని తీసుకోకుండా ప్రభుత్వం కొత్త ఎత్తుగడ వేసింది. రాజధాని తరహా మాదిరిగా భూసమీకరణ ద్వారా భూమిని సమీకరిస్తామని, 2016లో భూసమీకరణ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. మచిలీపట్నం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంఏడీఏ)ను ఏర్పాటు చేసి ఏకంగా 1.05 లక్షల ఎకరాలను సేకరించనున్నట్లు ప్రకటించారు. రైతుల మరింత వ్యతిరేకత వ్యక్తమైంది. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భూమి కోల్పోతున్న రైతుల తరుపున పోరాటం చేశారు. 2015 సెప్టెంబరు 16వ తేదీన కలెక్టరేట్ వద్ద, డిసెంబరు 1, 2016న ఆయా గ్రామాల్లో సభలు నిర్వహించి రైతులకు అండదండగా నిలిచారు. వైఎస్సార్ సీపీతో పాటు కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, రైతు సంఘాలు ప్రతినిధులు రైతులకు అండగా నిలిచారు.

అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ

ఎంఏడీఏను మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీగా పేరు మార్చారు. మార్చి 28, 2017న పోర్టు నిర్మాణం నిర్వహించే ప్రాంతంలోని ఆరు గ్రామాల పరిధిలో 3,014 ఎకరాలను సమీకరించామని ఈ భూమిని కాకినాడ పోర్టు డైరెక్టర్‌కు అప్పగిస్తామని, అక్కడి నుంచి పోర్టు పనులు దక్కించుకున్న నవయుగ సంస్థకు భూమి బదలాయింపు జరుగుతుందని పాలకులు చెబుతూ వస్తున్నారు. అయితే పోర్టు నిర్మాణం కోసం 3,014 ఎకరాలను సమీకరించినా పనులు ప్రారంభించకుండా ప్రభుత్వం మిన్నకుండిపోవటం గమనార్హం.

పారిశ్రామిక కారిడార్‌కు..

పొడిగింపు ఉత్తర్వుల్లో మేకవానిపాలెం, గోపువానిపాలెం, కరగ్రహారం, మంగినపూడి, పోతేపల్లి, తపసిపూడిలలో 2282.20 ఎకరాలు పోర్టు నిర్మాణం కోసం, పారిశ్రామిక కారిడార్ కోసం 21 గ్రామాల్లో 12144.86 ఎకరాలు అవసరమని నిర్ధారించారు. ఏడాది వ్యవధిలో ఈ భూముల్లో భూసేకరణ, భూసమీకరణ నోటిఫికేషన్లు రెండు అమలులోనే ఉంటాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రైతులను వేధిస్తున్న సర్కార్..

భూసేకరణ నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి బందరు మండలంలోని గ్రామాలకు సాగునీరు విడుదల చేయకుండా, పంట రుణాలు ఇవ్వకుండ, రిజిస్ట్రేషన్లు లేకుండా అడ్డుకుంటున్నారు. వివాహాలు, అనారోగ్య పరిస్థితులు, పిల్లల చదువుల నిమిత్తం భూమిని అమ్మాలని చూసినా క్రయ, విక్రయాలు జరగని పరిస్థితి నెలకొంది. రైతులను ఇన్ని ఇబ్బందుల పాలు చేస్తున్న ప్రభుత్వం మళ్లీ ఏడాది పాటు ఇదే తంతును కొనసాగించేందుకు గడువును పెంచటం గమనార్హం.

సీపీఎస్ విధానం జీవనభద్రతకు ముప్పు

– ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నీలకంఠయ్య



ధర్నాను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఎ నీలకంఠయ్య

చిలకలపూడి(మచిలీపట్నం) : కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్) కారణంగా ఉద్యోగుల జీవన భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎ.నీలకంఠయ్య పేర్కొన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ ఎస్టీయూ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ వద్ద ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సెప్టెంబరు 1, 2014 ఉద్యోగంలో చేరిన వారికి పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ కొత్త పెన్షన్ విధానాన్ని అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు పరిచే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. రాష్ట్రంలో 94 వేల మంది ఉపాధ్యాయులు, 70 వేల మంది ఉద్యోగులు, సీపీఎస్ విధానంలో కొనసాగుతున్నారన్నారు. సరళీకృత ఆర్థిక విధానాలు ఇలాగే కొనసాగితే 2004కు ముందు నియామకాలు పొందిన ఉద్యోగులు పెన్షన్ పొందే అవకాశం ఉండదన్నారు. అందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచించి పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచాలని డిమాండ్ చేశారు. ధర్నాలో ఉపాధ్యాయవాణి పత్రిక చీఫ్ ఎడిటర్ ఎం. అప్పారావు, ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొమ్ము ప్రసాద్, డి.చంద్రశేఖర్లతో పాటు ఎం గౌరీప్రసాద్, ఎంవీఎస్ఎన్ ప్రసాద్, వైజీఎల్ సరోజినీదేవి, డీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

జీవ నదులను కాపాడుకోవటం అవసరం

ఈషా ఫౌండేషన్ ప్రతినిధి జోగులాంబ


ప్రదర్శనలో పాల్గొన్న డైరెక్టర్ జనరల్ డాక్టర్స్ సి.నాగేశ్వరరావు

చిన ఆవుటపల్లి(గన్నవరం) : అంతరించిపోతున్న జీవ నదులను కాపాడుకోవటం తక్షణ కర్తవ్యమని ఈషా ఫౌండేషన్ అధికార ప్రతినిధి జోగులాంబ సూచించారు. డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాలలో ర్యాలీ ఫర్ రివర్స్‌పై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 70 ఏళ్ల క్రితం నదులలోని నీరుతో పోల్చుకుంటే నేడు 25 శాతం నీరు మాత్రమే మనకు అందుబాటులో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మెడికల్ కళాశాల డైరెక్టర్ జనరల్ డాక్టర్ సి.నాగేశ్వరరావు మాట్లాడుతూ నీటిని వృథా చేయకుండా అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడతామని, మొక్కలు నాటుతామని మెడికోలతో ప్రతిజ్ఞ చేయించారు. సదస్సులో ప్రిన్సిపాల్ డాక్టర్ పీఎస్ఎన్ మూర్తి, ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ కొల్లి శ్రీ కరుణామూర్తి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ చందర్, నర్సింగ్ కళాశాలల కన్వీనర్ వీరపనేని శశికళ, డాక్టర్ రవికుమార్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు. సదస్సు అనంతరం ఈషా పౌండేషన్, మెడికల్ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో మెడికోలు ర్యాలీ ఫర్ రివర్స్ ప్రదర్శన నిర్వహించారు.

కోర్టును ఆశ్రయించిన వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు

తిరువూరు : తిరువూరు నగర పంచాయతీ కౌన్సిల్ నుంచి సస్పెన్షన్‌కు గురైన వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. నగర పంచాయతీలో చోటుచేసుకుంటున్న పలు అక్రమాలపై కౌన్సిల్ సమావేశాల్లో పాలకపక్షాన్ని నిలదీస్తున్నందునే సస్పెండ్ చేశారని వైఎస్సార్ సీపీ ఫ్లోర్ లీడర్ రామవరపు లక్ష్మణరావు, కౌన్సిలర్లు గత్తం కస్తూరిబాయి, ఏరువ ప్రకాష్‌రెడ్డి, లక్ష్మీ నారాయణ, షేక్ నదియా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

టౌన్‌ప్లానింగ్ సిబ్బందిపై ఫిర్యాదు

విజయవాడ సెంట్రల్ : 'సార్.. గృహనిర్మాణాలకు సంబంధించి మార్ట్‌గేజ్ రిలీజ్‌లో తీవ్ర జాప్యం జరుగుతోంది. ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్) బాండ్ల కోసం టౌన్ ప్లానింగ్ చుట్టూ ప్రదక్షిణ చేయాల్సి వస్తోంది' అంటూ కమిషనర్ జె.నివాస్ వద్ద పలువురు వాపోయారు. మంగళవారం రాత్రి సర్కిల్–3లో కమిషనర్ అదాలత్ నిర్వహించారు. రామచంద్రనగర్ వినాయక నిలయం రోడ్డు, మెయిన్‌రోడ్డులో వర్షాల కారణంగా పాడైనపోయాయని వాటికి మరమ్మతులు నిర్వహించాలిందిగా ఆ ప్రాంత వాసులు కోరారు.

ఖరీఫ్‌లో రూ.320 కోట్ల రుణాలు ఇవ్వాలి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

బ్యాంకర్లను కోరిన కలెక్టర్ లక్ష్మీకాంతం

భవానీపురం (విజయవాడ పశ్చిమ) : కౌలు రైతులకు ఈ ఏడాది ఖరీఫ్‌లో రూ.320 కోట్ల రుణాలను సెప్టెంబర్ 15వ తేదీలోగా మంజూరు చేయాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం బ్యాంకర్లను కోరారు. ఆయన తన క్యాంప్ కార్యాలయంలో బ్యాంక్ ప్రతినిధులు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు పంట రుణాలుగా రూ.4,600 కోట్లు మంజూరు లక్ష్యం కాగా, ఇప్పటి వరకు రూ.3,624 కోట్లు మంజూరు చేశారన్నారు. మిగిలిన రుణాలను వచ్చే నెల 15వ తేదీలోగా మంజూరు చేయాలని కోరారు. ఈ ఏడాది 3 లక్షల 10 వేల హెక్టార్లలో వరి సాగు చేసినట్లు చెప్పారు. గత ఏడాది కంటే లక్షా 5 వేల ఎకరాలకు పైగా అదనంగా వరి సాగు చేసినట్లు వివరించారు. బ్యాంకర్లకు కేటాయించిన పంట రుణాల లక్ష్యాలను సకాలంలో రైతులకు అందించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు 2016–17 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను వచ్చే నెల 5 తేదీలోగా పూర్తి చేయాలని, 2017–18 ఆర్థిక సంవత్సరానికి యూనిట్లు కేటాయింపునకు వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరుకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి బ్యాంకర్లకు పంపించామన్నారు. సెప్టెంబర్ 15వ తేదీ లోగా లబ్ధిదారులకు రెండు అకౌంట్లు ఓపెన్ చేయడంతో పాటు వివరాలను వెబ్‌సైట్‌లో ఆప్‌లోడ్ చేయాలని, బ్యాంక్ ఖాతాలకు ఆధార్ సీడింగ్ తప్పనిసరన్నారు. ఆధార్ లేని లబ్ధిదారులు ఎవరైనా ఉన్నట్లయితే వారి కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖల్లో నిర్దేశించిన బ్రాంచ్‌లు హనుమాన్‌జంక్షన్, నున్న, చాట్రాయి, కంచికచర్ల, ఇబ్రహీంపట్నం శాఖల్లో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. గృహ నిర్మాణాల కోసం లబ్దిదారులకు రుణాలు మంజూరు చేసేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని బ్యాంకర్లుకు సూచించారు. సమావేశంలో ఎల్‌డీఎం వెంకటేశ్వరరెడ్డి, నాబార్డు ఏజీఎం విజయ్, ఆంధ్రాబ్యాంక్ డీజీఎం చంద్రమోహన్ రెడ్డి, ఎస్‌బీఐ ఏజీఎం వసంతలక్ష్మి, కెనరా బ్యాంక్ ఏజీఎం లక్ష్మయ్య, హౌసింగ్ పీడీ వై.శరత్ బాబు పాల్గొన్నారు.

చారిత్రక స్థూపం ఏర్పాటుకు కృషి

–కలెక్టర్ లక్ష్మీకాంతం

చిలకలపూడి(మచిలీపట్నం) : కృష్ణా చారిత్రక నేపథ్యం ఉన్న జిల్లా బందరు ఏర్పడి 250 సంవత్సరాలు అయిన దృష్ట్యా మచిలీప్నటంలో స్థూపం ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ లక్ష్మీకాంతం తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఉదయం స్థానిక కలెక్టర్ బంగ్లాలో ఆయన సాక్షితో మాట్లాడారు. గతంలో డచ్ దేశస్తులు జిల్లాలో చేపట్టిన నిర్మాణాలు ఇప్పటికీ చరిత్రను ఉటంకిస్తున్నాయని చెప్పారు. ఆ చరిత్రను సజీవంగా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. అందులో భాగంగానే స్థల పరిశీలన చేస్తున్నామన్నాని వివరించారు. బందరు పోర్టుతో జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని, పోర్టు నిర్మాణానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు.

శాపం.. 'ఫలితాల' జాప్యం!

విడుదల కాని డైట్‌సెట్ ఫలితాలు
- రెండు నెలలుగా విద్యార్థుల నిరీక్షణ
- డిగ్రీలో చేరని వైనం
- ఏడాది నష్టపోయే ప్రమాదం
- ప్రభుత్వం స్పందించాలని వేడుకోలు


జిల్లా విద్యాశిక్షణ కేంద్రం (డైట్ కళాశాల)

యడ్లపాడు : డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్ (డీఈడీ) కోర్సులో చేరాలనుకున్న వారికి నిరీక్షణే మిగిలింది. డైట్‌సెట్ ప్రవేశ పరీక్షలు రాసి నెలలు గడుస్తున్నా ఫలితాలు ప్రకటించకపోవడంతో అభ్యర్థుల్లో ఆందోళన మొదలైంది. ప్రభుత్వం విద్యారంగంపై తీవ్ర అలసత్వం వహిస్తుందనడానికి ఈ ఫలితాల వెల్లడి నిదర్శనంగా నిలుస్తోందని విమర్శలు వినిపిస్తున్నాయి. 2017–18 విద్యాసంవత్సరం మొదలై ఇప్పటికే మూడు నెలలు కావస్తోంది. అయితే డైట్‌సెట్ ఫలితాల విడుదలపై స్పష్టత లేకపోవడంతో ఈ ప్రవేశ పరీక్షలు రాసిన అభ్యర్థులు డిగ్రీలో చేరకుండా రెండు నెలలుగా ఎదురు చూస్తున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా 59 వేల మంది నిరీక్షణ..

ఈ ఏడాది జూన్ 6 నుంచి 9వ తేదీ వరకు డైట్‌సెట్ ప్రవేశ పరీక్షలను ప్రభుత్వం నిర్వహించింది. జిల్లా వ్యాప్తంగా 3,900 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 59 వేల మంది పరీక్షలను రాశారు. రాష్ట్రంలోనే అత్యధికంగా ప్రకాశం జిల్లాలో డీఈడీ కళాశాలలు 120 ఉన్నాయి. మన జిల్లాలో ప్రభుత్వ డైట్ కళాశాలతో పాటు ప్రైవేటు డీఈడీ కళాశాలలు 61 ఉన్నాయి. ఆయా కళాశాలల్లో మొత్తం 3,600 మొదటి సంవత్సరం డీఈడీ సీట్లు ఖాళీలు ఉన్నాయి. ప్రభుత్వం ప్రవేశ పరీక్షల ఫలితాలతో పాటు అభ్యర్థులకు ర్యాంక్ కార్డులను ఇచ్చినట్లయితే డైట్‌సెట్ ర్యాంకుల ఆధారంగా వారికి కౌన్సెలింగ్ నిర్వహించి ఆయా సీట్లను భర్తీ చేయాల్సిన ప్రక్రియ ఇప్పటికే ముగిసి ఉండేది. అయితే ఇప్పటి వరకు తెలుగు, ఉర్దూ మీడియంలో మాత్రమే బోధన అవకాశం ఉన్న డీఈడీ కోర్సును ఈ విద్యాసంవత్సరం నుంచి ఆంగ్లమాధ్యమంలో ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది.

ఫలితాలు రాక అయోమయం

ఆన్‌లైన్ పరీక్ష కావడంతో మూల్యాంకనం సత్వరమే పూర్తిచేసి జూన్ నెలాఖరుకు ఫలితాలు రావాల్సి ఉంది. కానీ నేటికీ వాటిని ప్రకటించలేదు. ఒక వేళ డైట్‌సెట్‌లో సీటు రానిపక్షంలో ఏడాది విద్యాసంవత్సరం నష్టపోయే పరిస్థితి ఉంది. ఇప్పటికే ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో సీట్లు భర్తీ పూర్తయింది. పొరపాటున ఫీజు చెల్లించి ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో చేరిన తర్వాత డీఈడీ సీటు వస్తే కట్టిన ఫీజు వెనక్కురాదన్న భయంతో డిగ్రీలో చేరడం లేదు.

ఇలా డైట్‌సెట్ పరీక్షలు రాసిన అభ్యర్థుల పరిస్థితి అగమ్యగోచరంలా తయారైంది. ప్రభుత్వం సత్వరమే స్పందించి ఫలితాల వెల్లడించాలని అభ్యర్థులు కోరుతున్నారు.

డైట్‌సెట్‌కు ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలి



డైట్‌సెట్‌ను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. షెడ్యూల్డ్ ప్రకారంగా ఆగస్టు 1 నుంచే క్లాసులు ప్రారంభం కావాలి. భావి పౌరులను సుశిక్షితులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ శిక్షణ కోర్సును పక్కాగా నిర్వహించేందుకు ఇంటర్, పదో తరగతి మాదిరిగా ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి నియామకాలను చేపట్టాలి.
– వీవీ శ్రీనివాస్, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు

ఫలితాలు తక్షణమే ప్రకటించాలి



ప్రాథమిక విద్య బోధన అందించే ఉపాధ్యాయులను తయారు చేసే ఈ కోర్సుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. వెంటనే డైట్ సెట్ ఫలితాలు, ర్యాంకులు ప్రకటించి అభ్యర్థులకు కౌన్సెలింగ్ నిర్వహించాలి. అకడమిక్ టైం టేబుల్ సక్రమంగా అమలు కావడం లేదు.
– షేక్ షావలి, ఏపీటీజీ జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్

ప్రభుత్వం ఇంకా ప్రకటించలేదు



డైట్‌సెట్ ప్రవేశ పరీక్షల ఫలితాల విషయం ప్రభుత్వం ఇంకా నిర్ణయించలేదు. త్వరలోనే వస్తాయని భావిస్తున్నాం. కౌన్సెలింగ్ అంతా పూర్తి చేసుకుని సెప్టెంబర్ 16 నుంచి డీఈడీ క్లాసులు ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇంగ్లిష్ మీడియం ఈ ఏడాది నుంచే మొదలవుతుంది.
–ఎస్.రఘుకుమార్, జిల్లా విద్యాశాఖాధికారి

దుర్గమ్మ హుండీ ఆదాయం రూ.1.90 కోట్లు


కానుకలు లెక్కిస్తున్న సిబ్బంది

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం) : దుర్గమ్మకు హుండీల ద్వారా రూ.1,90,16,127 మేర ఆదాయం సమకూరింది. అమ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలు, మొక్కుబడులను మంగళవారం మహామండపంలోని మొదటి అంతస్తులో లెక్కించారు. 21 రోజులకుగాను రూ.1.90 కోట్ల మేర ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. 685 గ్రాముల బంగారం, 6.430 కిలోల మేర వెండి లభ్యమైందని తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బంది, భక్తజన సేవకులు పాల్గొన్నారు.

శ్రావణంలో విదేశీ డాలర్ల వెల్లువ

శ్రావణ మాసంలో అమ్మవారికి విదేశీ భక్తుల నుంచి భారీగా విరాళాలు అందాయి. మంగళవారం జరిగిన హుండీ లెక్కింపులో భారీగా విదేశీ కరెన్సీ లభ్యం కావడం విశేషం. యూఎస్ఏ డాలర్లు 478, ఆస్ట్రేలియా డాలర్లు 55, సౌదీ అరేబియా రియాన్లు 76, సింగపూర్ డాలర్లు 25, బైసా (సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఓమన్) 400, యూఏఈ కరెన్సీ 103, నేపాల్ రూపీ 50, ఇరాక్ దినార్లు 1000, బంగ్లాదేశ్ కరెన్సీ 100, ఆఫ్రికా కరెన్సీ 50 లభ్యమయ్యాయి.

అమ్మవారి సేవలో శివగంగ శారద పీఠాధిపతి


పురుషోత్తమ భారతికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఈవో

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం) : ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను శృంగేరీ శివగంగ శారదా పీఠాధిపతి పురుషోత్తమ భారతీమహాస్వామి మంగళవారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన పురుషోత్తమ భారతీ మహాస్వామిని వేద పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలకగా, ఆలయ ఈవో సూర్యకుమారి సాదరంగా ఆహ్వానించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం ఆశీర్వచన మండపంలో అనుగ్రహ భాషణం చేశారు. అనంతరం ఆలయ ఈవో సూర్యకుమారి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

అడిగేవాళ్లు లేరనుకుంటున్నారా?

- సినీ మాల్స్‌లో ప్రజా ఫిర్యాదుల కమిటీ తనిఖీలు
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
- ప్రజా ఫిర్యాదుల కమిటీ చైర్‌పర్సన్ కనకదుర్గ


ట్రెండ్‌సెట్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల కమిటీ సభ్యులు

విజయవాడ సెంట్రల్ : 'వాటర్ బాటిల్ రూ.50కు కొనాలా?. ఇంటి దగ్గర నుంచి తెచ్చుకొనే వాటర్ బాటిల్స్‌ను ఎందుకు అనుమతించరు. లేడీస్ టాయ్‌లెట్స్ సమీపంలో క్యాంటీన్లు ఏర్పాటు చేశారు.. ఇది పద్ధతేనా. అడిగేవాళ్లు లేరనుకుంటున్నారా?. అడ్డగోలు దోపిడీని సహించేది లేదు' అంటూ నగరపాలక సంస్థ ప్రజా ఫిర్యాదుల కమిటీ చైర్‌పర్సన్ గుర్రం కనకదుర్గ సినీమాల్స్ నిర్వాహకులపై మండిపడ్డారు. మంగళవారం కమిటీ సభ్యులతో కలిసి ట్రెండ్‌సెట్, పీవీపీ థియేటర్స్‌లో తనిఖీలు చేశారు. ఇంటి వద్ద నుంచి వాటర్ బాటిల్స్ తెచ్చుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. థియేటర్స్‌లోకి వాటిని అనుమతించకపోతే చర్యలు చేపడతామని హెచ్చరించారు. అధిక ధరలకు వాటర్ బాటిల్స్, తినుబండారాలు కొనుగోలు చేయలేక మధ్య తరగతి వర్గాలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తినుబండారాలు నాశిరకంగా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. థియేటర్లలో ప్రేక్షకులకు తాగునీటిని అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఆహార పదార్థాలు, కూల్‌డ్రింక్స్‌ను నిర్దేశిత ధరలకే విక్రయించాలని ఆదేశించారు. లేడీస్ టాయ్‌లెట్స్ సమీపంలో ఏర్పాటు చేసిన క్యాంటీన్లను వెంటనే తొలగించాల్సిందిగా చెప్పారు. ప్రేక్షకులకు థియేటర్స్ యాజమాన్యం నుంచి ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ప్రజాఫిర్యాదుల కమిటీ దృష్టికి తేవాల్సిందిగా సూచించారు. కమిటీ సభ్యురాలు సుకాశి సరిత, హెల్త్ ఆఫీసర్ రామకోటేశ్వరరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ భాస్కర్, టౌన్‌ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

సౌండ్ బాక్సులు పెట్టనివ్వలేదని విద్యార్థుల ఆందోళన

ట్రిపుల్ ఐటీలో నాలుగు రోజులుగా నడుస్తున్న వ్యవహారం



ట్రిపుల్ ఐటీలోని పరిపాలన భవనం వద్ద బైఠాయించిన విద్యార్థులు

నూజివీడు : ట్రిపుల్ ఐటీలోని మెస్‌ల వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల నిమజ్జనాల సమయంలో సౌండ్‌బాక్సులకు అనుమతి ఇవ్వలేదని చెప్పి ఇంజినీరింగ్ ఆఖరి సంవత్సరం విద్యార్థులు ఆందోళనకు దిగడం చర్చనీయాంశమైంది. వినాయక చవితి సందర్భంగా ట్రిపుల్ ఐటీలోని మెస్‌ల వద్ద నాలుగు గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఈ విగ్రహాల నిమజ్జనను ఈ నెల 26, 27 తేదీల్లో నిర్వహించాలని నిర్ణయించి సౌండ్‌బాక్సులు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతిని అడగగా అధికారులు ఇవ్వలేదు. అయినప్పటికీ విద్యార్థులు సౌండ్‌బాక్సులు ఏర్పాటు చేశారు. దీంతో స్టూడెంట్ వెల్ఫేర్ అధికారులు సౌండ్‌బాక్సులను స్వాధీనం చేసుకున్నారు. దీంతో విద్యార్థులు నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించలేదు. ఇదే సమయంలో మెస్‌లలోకి వెళ్తుంటే కొందరు ఇంజినీరింగ్ ఆఖరి సంవత్సరం విద్యార్థులు తమ పట్ల అనుచితంగా వ్యవహరించారంటూ బాలికలు స్టూడెంట్ వెల్ఫేర్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరించారు. ఈ క్రమంలో రెండు రోజులుగా విద్యార్థులు ఆందోళనలకు దిగుతున్నారు. మంగళవారం కూడా పరిపాలన భవనం బైఠాయించారు. దీంతో వీసీ ఆచార్య వి.రామచంద్రరాజు పలువురు విద్యార్థులతో చర్చించారు. క్రమశిక్షణ హద్దు దాటితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని వీసీ స్పష్టం చేసినట్లు సమాచారం.

విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ బంగార్రావు మృతి


డాక్టర్ సీహెచ్ బంగార్రావు

లబ్బీపేట : సిద్ధార్థ వైద్య కళాశాలలో జనరల్ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్‌గా పనిచేసిన డాక్టర్ సీహెచ్ బంగార్రావు(62) మంగళవారం ఆకస్మికంగా మరణించారు. మొగల్రాజపురంలోని తమ నివాసంలో ఉండగా, ఉదయం తీవ్రమైన గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేస్తుండగా తుదిశ్వాస విడిచారు. ప్రభుత్వ సర్వీసులో దీర్ఘకాలం పనిచేసిన డాక్టర్ బంగార్రావు మంచి గుర్తింపు పొందారు. రోగులతో ఆప్యాయంగా మాట్లాడుతూ సౌమ్యుడిగా పేరుప్రఖ్యాతలు పొందారు. విజయవాడ, వరంగల్, గుంటూరు వైద్య కళాశాలల్లో ప్రొఫెసర్‌గా పనిచేసి 2014లో ఉద్యోగ విరమణ పొందారు. డాక్టర్ బంగార్రావు భార్య మస్తానమ్మ సైతం ప్రభుత్వాస్పత్రిలో దీర్ఘకాలం పాటు స్టాఫ్ నర్సుగా పనిచేసి ఇటీవలే ఉద్యోగ విరమణ పొందారు. ఆయన మరణం పట్ల ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.చక్రధర్‌రావు, మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కంచర్ల సుధాకర్, ఆర్ఎంవో డాక్టర్ జి.రవికుమార్ తమ సంతాపం తెలియజేశారు.


పి.సోమ్‌రిషిక్, బ్రహ్మానందరెడ్డినగర్, విజయవాడ


ఆర్.బాలు, రామవరప్పాడు


ఎం.రామ్‌నితీష్‌రెడ్డి, ఆటోనగర్ గేటు, విజయవాడ



కె.మల్యాద్రి, పెనమలూరు


జి.కిరణ్‌కుమార్, ఎన్టీఆర్ సర్కిల్, విజయవాడ

ఓం పార్వతీనందనాయ నమః

వినాయకచవితిని పురస్కరించుకుని ప్రజల్లో పర్యావరణంపై ఆసక్తి కల్పించేందుకు 'ఈ-సిటీ' ఆధ్వర్యంలో 'సాక్షి' తలపెట్టిన 'సెల్ఫీ విత్ గణేశా' కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. పాఠకులు మట్టి వినాయక ప్రతిమలతో సెల్ఫీదిగి 'సాక్షి' వాట్సప్‌కు విరివిగా ఫొటోలు పంపి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పర్యావరణ పరిరక్షణకు 'సాక్షి' చేస్తున్న ప్రయత్నాన్ని అభినందిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా పాఠకులు పంపించిన ఫొటోల్లో ఇవి కొన్ని.

– సాక్షి, విజయవాడ




ఆదిశేషు, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ


వై.శ్రీనివాస్, శ్రీనివాసనగర్


గాయత్రి, వినాయక్‌నగర్


మంజుల, నవ్య, బెంగళూరు


ఎన్.నరసింహస్వామి, కలిదిండి

సెల్ఫీ విత్ గణేశా

మట్టి గణపతికి జేజేలు పలుకుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. మీ వీధిలో లేదా ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్టించి ఈ-సిటీ (గవర్నర్‌పేట, విజయవాడ) అందించే బహుమతిని గెలుచుకోండి. ఇందుకు మీరు చేయాల్సిందల్లా మట్టి విగ్రహంతో సెల్ఫీ దిగి **9705004927**కు వాట్సప్ ద్వారా పంపండి. ఎంపిక చేసిన చిత్రాన్ని 'సాక్షి' ప్రచురిస్తుంది. మీ చిరునామా, మొబైల్ నంబరు తప్పనిసరిగా తెలియజేయండి. వినాయక ఉత్సవాల అనంతరం లక్కీ డిప్ ద్వారా డ్రా తీస్తాం. మొదటి బహుమతికి రూ.5వేలు, రెండో బహుమతికి రూ.3వేలు, మూడో బహుమతికి రూ.2వేల గిఫ్ట్ హ్యాంపర్‌తో పాటు రూ.వెయ్యి చొప్పున విలువచేసే ఐదు కన్సొలేషన్ బహుమతులు అందుకోండి.


జి.అశోక్‌కుమార్, భవానీపురం


ధీరజ్, పాయకాపురం


జి.అవినాష్, అభినాష్, బి.అమ్ములు, మచిలీపట్నం




పి.వినయ్, హరినాథ్, మొగల్రాజపురం


బాలకృష్ణారెడ్డి, కృష్ణలంక


కె.చాణుక్య, గూడవల్లి,

సమాజ గతకి.. ఉన్నతికి.. చైతన్యం జ్వాల వ్యాప్తికి ఎందరో మహానుభావులతో పాటు అద్భుత రచనలు.. సినిమాలు.. నాటకరంగం ఎంతో దోహదపడ్డాయి. కొత్తదనం వచ్చిచేరే కొద్దీ.. పాతది మరుగునపడటం చూస్తూనే ఉంటాం. నూటపాతిక వసంతాల వయసుగల కన్యాశుల్కం నాటకం కొత్త చరిత్ర సృష్టించింది. ఓ దురాచారాన్ని తీవ్ర స్థాయిలో వ్యంగ్యంగా ఎండగట్టి ఇప్పటికీ నిత్య నూతనంగా జనం మదిలో చెరగని ముద్రవేసిన అపురూప నాటకం. ఈ నాటకం వ్యాప్తికి ఎనలేని కృషి చేసిన గుంటూరు జిల్లా ముద్దుబిడ్డల విశేషాల సమాహారం 'సాక్షి' పాఠకుల కోసం.


నాటకంలోని సన్నివేశం


చరితకు సాక్ష్యం కన్యాశుల్కం

- వ్యంగ్య చారిత్రక ఇతిహాసం
- 125 ఏళ్లు పూర్తిచేసుకున్న కన్యాశుల్కం నాటకం
- ఈ నాటక ప్రచారానికి దోహదపడ్డ జిల్లా వాసుల గురించి..

తెనాలి : మహాకవి గురజాడ అప్పారావు రాసిన తొలి సాంఘిక నాటకం 'కన్యాశుల్కం' తెలుగు నాటకరంగ చరిత్రలో ఒక వ్యంగ్య చారిత్రక ఇతిహాసం. కన్యాశుల్కం దురాచారాన్ని విమర్శిస్తూ రచించిన ఈ నాటకం భారతీయ భాషల్లో వెలువడిన ఉత్తమోత్తమ రచనల్లో ఒకటి. నూట పాతికేళ్లుగా ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్న ఈ నాటక వ్యాప్తిలో జిల్లా వాసుల కృషి ఎంతో ఉంది. ఆ విశేషాలివి..


'అబ్బూరి' కృషి అపూర్వం

ప్రజలకు సన్నిహితంగా ఉన్నటువంటి భాషలో, తెలుగు సంస్కారంలో ఉన్న దైన్యాన్ని, మాలిన్యాన్ని, కుట్రల్ని, కుహకాల్ని, ఆశని, నిరాశని చిత్రించటంలో ఈ నాటకాన్ని మించింది ఇంకోటి లేదు.. నేడే కాదు, రేపటి క్కూడా ఇది ఆడదగినది.. చూడదగినది' అని తెనాలి సాహితీవేత్త, తొలితరం భావకవి, నటుడు అబ్బూరి రామకృష్ణారావు కొన్ని దశాబ్దాల కిందట అన్న మాట వాస్తవమైంది. కన్యాశుల్కం నాటకాన్ని వ్యాప్తి చేయటంలో ఆయన కృషి విస్మరించ వీలులేనిది. వాడుక భాషలోని కన్యాశుల్కం నాటకం ప్రదర్శనయోగ్యం కాదనే భావనతో దశాబ్దంపైగా స్తబ్దతగా ఉండిపోయింది. అబ్బూరి రామకృష్ణారావు 1932లో కన్యాశుల్కం నాటకాన్ని ప్రదర్శనకు అనుకూలమైన సమయానికి కుదించి రాశారు. ఆ కూర్పుతో రాష్ట్రంలోని పలు ప్రదేశాల్లో వందకుపైగా ప్రదర్శనలిచ్చి, తెలుగు ప్రేక్షకుల్లో వ్యాప్తి చేశారు. రామకృష్ణారావు తర్వాత తెనాలికే చెందిన రంగస్థల ప్రముఖుడు ఏఆర్ కృష్ణ తనదైన శైలితో మార్పులు చేసుకుని ప్రదర్శించారు. వాస్తవానికి తెనాలిలో కన్యాశుల్కం పూర్తినాటకాన్ని 1924లోనే ప్రదర్శించారు. ఆనాడు ప్రముఖ రంగస్థల నటులు ప్రధాన పాత్రల్లో నటించారు. పద్మశ్రీ అవార్డుగ్రహీత స్థానం నరసింహారావు మధురవాణి పాత్రలో జీవించారు. బుల్లితెర వ్యాప్తిలోకి వచ్చాక 2006లో చెన్నైలో స్థిరపడిన తెనాలికి చెందిన పారిశ్రామికవేత్త మల్లాది సచ్చిదానందమూర్తి కన్యాశుల్కం పూర్తి నాటకాన్ని టీవీ సీరియల్‌గా తీశారు. 13 వారాలపాటు ప్రముఖ మాటీవీలో ప్రసారమైంది. గిరీశంగా గొల్లపూడి మారుతీరావు, మధురవాణిగా జయలలిత నటించారు.



అన్నిచోట్లా అద్భుతమైన స్పందనే..

గురజాడ 150వ జయంతికి ఈ నాటకం మరో మలుపు తీసుకుంది. విజయనగరంలోని నవయుగ ఆర్ట్స్ సంస్థ గురజాడ రాసిన కన్యాశుల్కం నాటకాన్ని ఎటువంటి మార్పులు, కత్తిరింపులు లేకుండా యథాతథంగా 2012 సెప్టెంబరు 21న విశాఖలో ప్రదర్శించారు. ప్రేక్షకులు ఆదరించటంతో గత మార్చిలో గుంటూరుతో కలిపి తొమ్మిది సార్లు ప్రదర్శించారు. నటీనటులు 45 మందికాగా, సాంకేతిక నిపుణులు, సహాయకులు మరో 20 మంది ఉంటారు. రెండు విరామాలతో మధ్యాహ్నం 2 గంటల్నుంచి రాత్రి 10 గంటల వరకు నడిచే ఈ ప్రదర్శనకు అన్నిచోట్లా అద్భుతమైన స్పందనే. కన్యాశుల్కం నాటక జైత్రయాత్రకు సారధులిద్దరూ జిల్లా వాసులు కావటం మరో విశేషం. నాటక దర్శకుడు శొంఠినేని కిశోర్ స్వస్థలం చిలకలూరిపేట దగ్గర్లోని లింగారావుపాలెం. లింగారావుపాలెంలో 'కొండవీటి కళాపరిషత్'తో నాటకాల్లో నటన, దర్శకత్వం, నిర్వాహక బాధ్యతల్లో కొనసాగుతున్న కిశోర్, 1979లో ఆర్టీసీలో ఉద్యోగంతో విజయనగరం వెళ్లారు. 1985లో 'తెలుగు విజ్ఞాన పీఠం' రాష్ట్ర స్థాయి నాటక పోటీల్లో ద్వితీయ బహుమతిని పొందారు. 2004లో దుర్యోధన పాత్రలో వీరు నటించి, దర్శకత్వం వహించిన 'వీరాభిమన్య' పద్య నాటకానికి మూడు నంది బహుమతులు లభించాయి. విజయనగరంలో సాహిత్య ప్రముఖుడు చలసాని ప్రసాద్, 'వెలుగు' రామినాయుడు సూచనపై 150వ జయంతికి విశాఖలో పూర్తినాటకాన్ని వేశారు. రిహార్సల్స్ కోసం విజయనగరంలోనే రూ.5 వేల అద్దెకు ఇల్లు తీసుకుని చలసాని సూచనతో 'కన్యాశుల్కం' అని పేరు పెట్టాం' అని కిశోర్ గుర్తుచేసుకున్నారు. ఎంఆర్ఐ స్కానింగ్ టెక్నాలజిస్ట్‌గా అప్పుడు విజయనగరంలో ఉంటున్న గుంటూరు జిల్లా వాసి విష్ణుమొలకల రామకృష్ణ సమన్వయకర్తగా వ్యవహరించారు.


అబ్బూరి రామకృష్ణారావు


శొంఠినేని కిశోర్


విష్ణుమొలకల రామకృష్ణ


మల్లాది సచ్చిదానందమూర్తి

పెద్దలతో పాటు యువత మెచ్చిన 'కన్యాశుల్కం'..

ప్రదర్శించిన అన్నిచోట్లా అద్భుతమైన స్పందన రావటం నాటి రామకృష్ణారావు చేసిన వ్యాఖ్యలు నిజమనిపించాయి. పెద్దవాళ్లకు ఎటుతిరిగి నాటకం నచ్చుతుంది.. యువతరం కూడా దీన్ని ఎంజాయ్ చేయటం గొప్ప విషయమని కిశోర్ అన్నారు. అమెరికాలోని తెలుగు సంస్థలు సమయాన్ని తగ్గించి ప్రదర్శించమని కోరినా, నాటకం ఔచిత్యం దెబ్బతింటుందనీ, లింకులు తెగిపోతాయన్న భావనంతో అంగీకరించలేదని చెప్పారు. రిటైరై ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్న కిశోర్, ప్రజాదరణ ఉన్నంతవరకు కన్యాశుల్కం పూర్తి నాటకాన్నే ప్రదర్శిస్తామని చెప్పారు.


సీఎం చంద్రబాబు నుంచి పురస్కారం అందుకు

తెలుగు

శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసా

విజయవాడ కల్చరల్ : తెలుగు భాషా వైభవానికి అందరూ కృషి చేయాలని శాసన సభ ఉపసభాప మండలి బుద్ధ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్ర ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ సంయుక్తం వ్యవహారిక భాషా ఉద్యమ సారధి గిడుగు రామ పంతులు 154వ జయంతి వేడుకలను తుమ్మలప క్షేత్రయ్య కళాక్షేత్రంలో మంగళవారం ఘనంగా ని హించాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పాల సభలో మండలి మాట్లాడుతూ తెలుగు భాషకు ది నిర్దేశం చేసిన మహనీయుడు గిడుగు రామమూర్తి పంతులని కొనియాడారు. వ్యవహారిక భాషా ప్ర ఖ్యతను లోకానికి చాటడంలో ఆయన చేసిన కృ చరిత్ర మరువదని వివరించారు. భాషా సాంస్కృ శాఖ మంత్రి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధికి మేధావుల సలహాలు తీస కుంటామని చెప్పారు. సంగీత విద్వాంసురాలు క


పి.రమేష్‌నారాయణ


రాధేయ

ఆర్చరీ 'కాంపౌండ్ క్యాటగిరీ'లో అవార్డు అందుకున్న ప్రథమ మహిళ.. దక్షిణ భారతదేశంలో ఆర్చరీలో అర్జున అవార్డు అందుకున్న తొలి క్రీడాకారిణి.. ఒకే క్యాలెండర్ ఇయర్‌లో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో గెలుపొందిన ఏకైక బాలిక.. నాలుగేళ్ల వయస్సులోనే కృష్ణా నదిలో 5 కిలోమీటర్లు ఈత కొట్టి లిమ్కాబుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన ఘన చరిత్ర.. ఏడేళ్లుగా భారత జట్టుకు నాయకత్వం వహిస్తున్న కీర్తి.. ఇవన్నీ కలిస్తే జ్యోతిసురేఖ. క్రీడల్లో కాంతిరేఖ అయిన ఈ చిన్నది ఆగస్టు 29న న్యూఢిల్లీలో అర్జున అవార్డు అందుకుంది. ఈ సందర్భంగా జ్యోతిసురేఖ తన అంతరంగాన్ని ఆవిష్కరించింది. 'సాక్షి'తో పంచుకుంది.


ంటున్న అనంతపద్మనాభరావు


వేంపల్లి షరీఫ్


చందు సుబ్బారావు


శంకరనారాయణ


విహారి (కృష్ణా జిల్లా)


జి.దామోదరనాయుడు


మహాదేవమణి


ఈమని శివనాగిరెడ్డి

అందరితో వెలుగు

ాద్
తి
దేశ్
గా
మూర్తి
ల్లి
ర్వ
గ్గొన్న
దిశా
ల్లి
ాము
షిని
తిక
ు
కన్యాకు


మాట్లాడుతున్న బుద్ధప్రసాద్, వేదికపై సీఎం చంద్రబాబు

మారి రూపొందించిన అమరావతి గీతం జొన్నవిత్తుల రాయగా అమరావతి నూతన రాగం సీడీని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ కమ్యూనికేషన్ సలహాదారుడు డాక్టర్ పరకాల ప్రభాకర్, జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ, కలెక్టర్ లక్ష్మీకాంతం, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డి.విజయభాస్కర్ పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

కార్యక్రమం ప్రారంభంలో ప్రజానాట్య మండలి కళాకారులు రాజేష్ బృందం తెలుగు భాషావిశిష్టతపై పాటలు పాడారు. ఆనంద్ నిర్వహించిన మిమిక్రీ, వెంట్రిలాక్విజమ్ ఆకట్టుకుంది. నాట్యాచార్యుడు సప్తా శివకుమార్ బృందం స్వాగత నృత్యంతో పాటు తెలుగు భాషా వైభవం చాటేలా నృత్యాలు ప్రదర్శించారు.

భాషా వైభవాన్ని చాటిన పద్యవాద్య కచేరీ

భాషావేత్త జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు నిర్వహించిన పద్యవాద్య కచేరీ భాషా వైభవాన్ని చాటింది.

పురస్కారాల ప్రదానం

రాష్ట్రంలోని 13 జిల్లాలు, హైదరాబాద్, చెన్నై ప్రాంతల నుంచి తెలుగు భాష కోసం కృషి చేసిన భాషాకోవిదులను ప్రభుత్వం పురస్కారాలతో సత్కరించింది.

తడబడ్డ సీఎం, మంత్రి అఖిలప్రియ

ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ కృష్ణా జిల్లా చైర్‌పర్సన్ జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు అని ప్రస్తావించగా, మంత్రి అఖిలప్రియ గిడుగు రామమూర్తి పంతులు పేరును గిడుగు మూర్తిగా ప్రస్తావించారు.


రామతీర్థ


ద్రావిడదేశం కృష్ణారావు


వి.రామారావునాయుడు


కృష్ణాజి


మల్లిపురం జగదీష్


గూటం స్వామి


సత్యనారాయణమూర్తి


కె.విమలకుమారి (కృష్ణా)


దుబ్బలదాసు


సవ్వప్పగారి ఈరన్న


పి.బాలాజి


జూపల్లి ప్రేమ్‌చంద్




డి.మస్తానమ్మ


కె.రాజారామ్మోహనరాయ్


రసరాజు


వి.సింగారావు


వీఆర్ రాసాని


రామతీర్థ


జి.రామలింగేశ్వరరావు


కన్యాకుమారి

ఏకాగ్రత కోసం ధ్యానం

- అర్జున అవార్డు అందుకున్న వెన్నం జ్యోతిసురేఖ
- చదువులోనూ.. క్రీడల్లోనూ కాంతిరేఖ
- యువతకు ఆదర్శం ఆమె ప్రయాణం




మా నాన్న, అమ్మ, తాత ఆ రోజుల్లో చెడుగుడు బాగా ఆడేవారు. మా కుటుంబంలో ఎవ్వరూ జాతీయ స్థాయికి చేరుకోలేకపోయారు. నన్ను ఉన్నత స్థాయికి తీసుకురావడం కోసం చల్లపల్లి నుంచి విజయవాడకు మకాం మార్చారు నాన్నవాళ్లు.

బాగా ప్రోత్సహించారు..

ఆటలతో పాటు, చదువులోనూ ముందుండేలా చూశారు అమ్మనాన్నలు. ప్లస్‌టూ సీబీఎస్‌ఈ సిలబస్‌లో 90 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాను. ఇంజినీరింగ్ డిస్టిన్‌క్షన్‌లో పూర్తి చేసి, ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్నాను. మా కాలేజీకి అంతర్జాతీయ స్థాయిలో 16 పతకాలు సాధించాను.

ఫిట్‌నెస్ అవసరం..

ఆటల్లో రాణించాలంటే శారీరక దారుఢ్యం చాలా అవసరమని నాన్న బాగా శ్రద్ధ వహించేవారు. అందువల్లే చిన్నప్పటి నుంచి బలంగా, దృఢంగా ఉండేలా చూసుకున్నా. నాలుగు సంవత్సరాలు నిండే వయసులో కృష్ణా నదిలో ఐదు కిలోమీటర్ల దూరాన్ని ఈతకొట్టి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డుల్లోకి ఎక్కాను. ఏడో తరగతికి వచ్చేవరకు ఈత పోటీల్లో పాల్గొన్నాను. కానీ ప్రపంచ స్థాయిలో పతకాలేమీ సాధించలేకపోయా. రాష్ట్ర స్థాయిలో సుమారు 200 మెడల్స్ వచ్చాయి. అంతర్జాతీయ స్థాయికి రావాలంటే ఆర్చరీలోకి ప్రవేశించడం మంచిదని నాన్నగారు చెప్పడంతో, ఆ వైపు అడుగులు వేశాను. విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ప్రతి రోజూ 30 మీటర్ల దూరానికి 200 బాణాలు గురి చూసి సాధన చేసేదాన్ని. ఎంత సాధన చేస్తే అంత బాగా అనుకున్న లక్ష్యం చేరుకోగలుగుతానని, ఆట మీద ప్రేమ పెంచుకోమని నాన్న పదేపదే చెప్పేవారు. ఇప్పటికీ అదే చెబుతూ ఉంటారు. ఆటలో ఏకాగ్రత కోసం ధ్యానం చేయడం అలవాటు చేశారు నాన్నగారు.


జ్యోతిసురేఖ సాధించిన పతకాలు



అర్జున అవార్డు నమూనా

– ఫీచర్స్ ప్రతినిధి, సాక్షి, విజయవాడ

మా అమ్మాయికి సింప్లిసిటీ అంటే ఇష్టం

బంగారు పతకం అందుకున్నప్పుడు, ఓడిపోయినప్పుడు ఒకేలా ఉంటుంది. గర్వం దరిచేరనివ్వదు. రికార్డుల కోసం కాకుండా ఆట కోసం ఆడమని, గెలుపు ఓటములు సహజమని చెప్తాను. ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటుంది. శరీరదారుఢ్యం కోసం చికెన్, రొయ్యలు ఎక్కువగా తీసుకుంటుంది. 18 సంవత్సరాలకే ఆసియా క్రీడల్లో బంగారు పతకం సాధించినప్పుడు, 2014లో ప్రపంచ ఆర్చరీలో బంగారు పతకం సాధించినప్పుడు సంతోషపడ్డాం. 'చదువు, ఆటలు రెండు కలిపి 21 సంవత్సరాలకే సాధించింది' అని భారత ప్రధాని నరేంద్రమోదీ ప్రశంసించారు. సాధారణంగా జీవితంలో ఎదురు దెబ్బలు తగిలినప్పుడు చతికిలపడతారు. కానీ మా అమ్మాయి అవేమీ పట్టించుకోలేదు. లక్ష్యసాధన మీద గురి పెట్టింది. అనుకున్నది సాధించింది. ఓఎన్‌జీసీ స్కాలర్‌షిప్ తీసుకుంటోంది. 2016 'సాక్షి' ఎక్సలెన్సీ అవార్డు అందుకుంది.

– వెన్నం సురేంద్ర, జ్యోతిసురేఖ తండ్రి

Education

■ **Kids Special Education :** మీ పిల్లలకు చదవటం, వ్రాయటం, లెక్కలు గుర్తుపెట్టు కోవడం, వారికి ఏకాగ్రతను నేర్పబడును. డోర్నక ల్ రోడ్, VJA-2 ✆ 95333 36419 [B-884479]

HOME TUTIONS

■ ప్రత్యూష హోమ్ ట్యూషన్స్: LKG to PG B.Tech, EAMCET, NEET, JEE, IIT, CA, CPT, GRE E&H కంప్యూటర్స్ ఆల్ హోమ్ ట్యూటర్స్‌కు ✆ 0866-6535749, 92900 05677 [B-599192]

Real Estate

FLAT FOR SALE

■ విజయవాడ, బెంజిసర్కిల్‌కి అతి దగ్గరలో 2 B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, బ్యాంక్ లోను, అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్ర : ✆ 92464 60822 [B-482]

■ SFT 2,800/లకే ఇంటర్నేషనల్ Airport (VJA) IT Park వద్ద కేసరపల్లిలో RO వాటర్, సోలార్ వాటర్, వాటర్ సాఫ్టనర్స్, జిమ్, పార్కింగ్ టైల్స్‌తో 2 & 3 BHK అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ✆ 94401 20033, 73372 43565 [B-1106]

HOUSE FOR SALE

■ కొండపల్లి RCM కాలనీలో డూప్లెక్స్ హౌస్ 3 బెడ్‌రూమ్స్ హోమ్ థియేటర్‌తో అమ్మకానికి గలదు. రేటు 40 లక్షలు. సంప్ర: 7569963706, 9014536633 [C-860764]

LAND FOR SALE

■ విజయవాడకు అతి సమీపంలో ఉన్న కొత్తూరు తాడేపల్లి గ్రామములో 87 సెంట్లు, 50 సెంట్లు అమ్మకమునకు కలవు. సంప్ర : జాస్తి నగేష్ ✆ 83286 61616, 94920 42622 [B-884431]

PLOT FOR SALE

■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/–, 8200/– మీ సొంతం. ✆ 96403 08635 [B-364]

■ నూతన రాజధాని అమరావతిలో తక్షణం ఇండ్లు నిర్మించుకొనుటకు తక్కువ ధరలో తాడికొండ గ్రామంలో CRD Approved Plots కలవు. L.P.No. 09/GNT/2016. ఫోన్: 9652525050. [H-693842]

LEASE / RENT

■ పెనమలూరు సెంటర్ లో 3000 SFT గ్రౌండ్‌ఫ్లోర్ కమర్షియల్ For LEASE or Rent. బ్యాంక్స్& సూపర్ మార్కెట్స్. సంప్ర: 9441332222 [C-860776]

Services

■ **LED, LCD** ఫ్రిజ్‌లు, **AC**లు, అన్ని కంపెనీలు, సీనియర్ టెక్నీషియన్లతో మీ ఇంటివద్దనే సర్వీస్ చేయబడును. స్పెషలిస్ట్ : LED, LCDలు, సోనీ ఎలక్ట్రానిక్స్ ✆ 74163 46036 [B-487]

GOLD FINANCE

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6188]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0064]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6189]

■ Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మిపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

BEAUTY COURSE

■ 5,000/- రూ॥లకే 30 రకాల అంశాలతో బ్యూటీ కోర్సు నేర్పించి, శిక్షణ ఇచ్చి, పూర్తి అయిన తరువాత స్వయంగా అధిక ఆదాయం సంపాదించుకునే అవకాశం మేమే కల్పిస్తాం ✆ 79898 94579 [B-1795]

WEIGHT LOSS

■ 5వారాలలో డైట్ లేకుండా 8–10 KG ల బరువు, చేతులు,తొడలు,పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7386383627. [HA-14277]

BANQUET HALL

■ **Hotel Kosala:** వివాహాది మరియు ఇతర శుభకార్యములకు 5 Function / Conference Halls. 20–600 మంది వరకు కలవు. South India Shopping Mall ప్రక్కన, ఏలూరు రోడ్డు, విజయవాడ. ✆ 88855 32844, 88855 32877 [B-599106]

REPAIRS

■ కేశవ ఎలక్ట్రానిక్స్ **Samsung, Sony, LG,** LED, LCD అన్ని కంపెనీల TVలను మీ ఇంటి వద్దనే రిపేరు చేయబడును మరియు అమ్మబడును / కొనబడును. ✆ 93932 63555. [B-599070]

Wanted

■ **Wanted MBA Freshers (Males & Females)** for marketing in a Reputed Educational organisation. ✆ 90308 93121 [B-599088]

■ **లేడీ ఆఫీస్ అసిస్టెంట్ వెంటనే కావలెను. Q : 10th** - డిగ్రీ (English fluency). Age : below 35 yrs, 10-6 PM, మంచి జీతం. కొత్తవంతెన సెంటర్ దగ్గర, ఏలూరు రోడ్డు, VJA-2. ✆ 97046 12376 [B-465]

■ ఏలూరు రోడ్డు, బందర్ రోడ్డులో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ 8 గం॥. 12 గం॥, మంచి జీతం. సంప్ర : ✆ 79897 27510, 79939 37636 [B-523]

■ వెన్నెల నైట్‌వేర్ బట్టలషాపునందు పని చేయుటకు 10th చదివిన సేల్స్ గరల్స్ కావలెను. Opp. RR జాయింట్స్, సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ రోడ్, మొగల్‌రాజపురం. ✆ 92461 78545, 0866-6646667 [B-1856]

■ **Wanted Social, English Teachers** for 5th to 8th Classes. English fluency and experience must. ✆ 83670 19000, 93947 72624 [B-599089]

■ **Wanted L.K.G. to 5th Class** all subjects Lady Teachers. Fluency in English. Contact : ✆ 90101 18121, 91829 19968 [B-599247]

■ **Wanted qualificated Teachers,** preparabully from local areas. Good Salary, Cont : Godsway Brillient School, Peter (St), Pezonipet, VJA ✆ 92461 82559, 81795 97762 [B-599245]

■ **VJAలో** అపార్టుమెంట్స్ నందు సె॥ గార్డ్సుగా పనిచేయుటకు కావలెను. Q : 10th ఆపైన, వ : 45 సం॥ల లోపు, డ్యూటీ : 12 గం॥లు, కుక్‌లు, ఆయాలు (F) కావలెను. మంచి జీతం ✆ 99513 87899, 93930 67799 [B-599246]

■ **లేడీ రిసెప్షనిస్ట్, టెలీకాలర్స్ కావలెను.** సాయికృష్ణా ఎస్టేట్స్, బాలాజీనగర్, కృష్ణలంక, విజయవాడ. సంప్రదించండి ✆ 92 99 55 55 55 [B-884189]

■ **Govt.** ఆఫీసర్ ఇంట్లో కాంట్రాక్టు బేసిస్‌పై పనిచేయుటకు హౌస్ కీపింగ్ లేడీ కావలెను. ప్రైవేట్ ఆఫీసులో పని॥ హౌస్ కీపింగ్ లేడీ కావలెను. మంచి జీతం ✆ 81435 85868 [B-1881]

■ **Teachers for Primary EM Maths,** Tel. Computer Teacher. Jack Nelle School, Bypass Road, Nidamanuru, VJA. Interviews : 9 am to 11 am only. [B-1861]

■ **Leading Cosmotic Clinic require good** looking female Manager & Pro M/F Receptionist, Therapist, Attractive Salary freshers also apply ✆ 97040 42555 [B-141]

■ ప్రముఖ కాల్‌సెంటర్‌లో పనిచేయుటకు స్త్రీ/పు 90 మంది కావలెను. అర్హత : 10th - PG మంచి జీతం. సంప : Dial Institutions ✆ 94916 96811 [B-0065]

■ **Wanted Telelcaller's 2years exp,** Non-local's & Female's only. Qly : Any Degree, salary+Ins. Free Accommodation. Cont : 9515048039 [B-581150]

■ కంప్యూటర్ + ఇంటర్‌నెట్ బాగా తెలిసిన లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్ర॥ ✆ 8897411792, 9030930951. [B-609470]

■ కృష్ణాజిల్లా, ముదినేపల్లి, కైకలూరు ఏరియాలో ప్రముఖ టైల్స్ ఫ్యాక్టరీలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్‌లు కావలెను. వ॥ 25 టు 50లోపు ✆ 92463 25282 [B-599197]

■ రూ. 1500/–కే డి.టి.పి., ఫొటోషాప్, ఇంటర్‌నెట్ టైపింగ్ నేర్పించి వెంటనే ఆకర్షణీయమైన జీతంతో ఉద్యోగం ఇప్పించబడును. ✆ 96768 96788 [B-13]

■ నూతనంగా ప్రారంభించిన ఆయుర్వేద సంస్థ నందు జాబ్స్ చేయుటకు (స్త్రీలు/పు) అభ్యర్థులు కావలెను. Q: 10th Pass/ Fail. ఉచిత వసతి. ✆ 9059960360, 9542707013 [B-599102]

■ మార్కెటింగ్ మిత్రులకు / నిరుద్యోగు లకు / రిటైర్డ్ / చిరుద్యోగులకు F/M ఫుల్ టైం / పార్ట్‌టైం కమిట్‌మెంట్ శాలరీ / మంచి కమీషన్ + బొనాంజా ✆ 93930 17799 [B-1247]

■ **IDEA Store Recruiting** Female Tele Calling Staff For Ashok Nagar, Vijayawada. Contact : 70363 73722. [NA-7236]

■ ఇండియన్ ఆర్మీ, నేవీ, BSF, CRPF, సివిల్, రైల్వే పోలీస్ ప్రత్యేక శిక్షణతో ఉద్యోగం పొందండి. అ॥ 8th-డిగ్రీ (ట్రైనింగ్‌లో హాస్టల్) సం॥ మార్గదర్శి డిఫెన్స్, హన్మకొండ, WGL. 9502535428 [W-596577]

■ వంటమాస్టర్లు కావలెను. అనంతపురం నగరంలో ప్రముఖ హోటల్ నందు పనిచేయడానికి మంచి అనుభవము కల్గిన వంట మాస్టర్లు (టిఫెన్, భోజనము), వర్కర్లు కావలెను. వసతి సౌకర్యము కల్పించబడును. సెల్ : 9441143515. [A-1022]

■ విజయవాడలో ప్రముఖ అడ్వటైజింగ్ ఏజెన్సీలో బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేయుటకు డిగ్రీ చదివి టూ వీలర్ కలిగిన 25సం॥లోపు యువకులు కావలెను. జీతం:8,000 + T.A + D.A బ్యాచిలర్ వసతి సం.94914 14477. [P- 2585]

■ ఇంటి వద్దే ఉంటూ హ్యాండ్‌రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను.మీ పూర్తి అడ్రసు SMS చేయండి సంప్ర: 9666272265 [C-860774]

■ **Gold Netic** నందు పనిచేయుటకు గోల్డ్ అప్రైజర్స్ మరియు బిజినెస్ మేనేజర్లు కావలెను. వివరాలకు సంప్ర ✆ 96427 96420, 96427 96421 [O-595310]

■ జాబ్స్... జాబ్స్... జాబ్స్... ప్యాకర్స్, పికప్ బాయ్స్, డెలివరీ బాయ్స్ కంప్యూటర్ ఆపరేటర్స్ M/F అర్జెంటుగా కావలెను. జీతం: 10 – 13 వేలు. జాబ్ లొకేషన్ @ బెంగుళూర్, యలహంక. Ph: 8297269022. [A-8499]

■ Wanted Fresh Graduates. Male Below 25, Fluent in English For Post Of Medical Representatives. Good Salary + Allowances. Venue On : 02.09.2017 @ 10am to 1pm At Hotel Central Inn, Beside Naaz Theatre, Station Road, Guntur. Fur Further Details Please Contact : 92464 21550, 98490 91550. [NA-7267]

■ విజయవాడలోని ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్, సెక్యూరిటి సూపర్‌వైజర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్రః 8500405004, 88866 77132 [G-597472]

■ **Male Hostel Incharges** మరియు **Asst** Hostel Incharges కావలెను. Salary 6000 to 10,000/- Plus Food and Accomidation కల్పించబడును. Age: 23 Plus. Address: Master Minds, 3/11, Brodipet, Guntur. Cell No: 92487 33340 [G-877]

రాజధాని రైతులంటే

అంత చులకనా?

- సమస్యలను పరిష్కరించడం లేదు
- ఉపయోగం లేని సదస్సులు ఎందుకు
- ప్రపంచ బ్యాంకర్ల బృందం ఎదుట సీఆర్‌డీఏ అధికారులను నిలదీసిన తుళ్లూరు రైతులు



డిప్యూటీ కలెక్టర్లకు సమస్యలను తెలియజేస్తున్న రైతులు

అనంతవరం (తుళ్లూరు రూరల్): రాజధాని కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం తమ విలువైన భూములను త్యాగం చేసిన అమరావతి ప్రతిపాదిత 29 గ్రామాల రైతులకు ప్రాధాన్యం, గౌరవం లేకుండా పోయిందని తుళ్లూరు మండల రైతులు అన్నారు. మంగళవారం తుళ్లూరు, అనంతవరం గ్రామాల్లో సీఆర్‌డీఏ అధికారులు, ప్రపంచ బ్యాంకర్ల బృందంతో కలిసి రైతులతో ముఖాముఖి సదస్సు నిర్వహించారు. తుళ్లూరు మండల కేంద్రంలోని రాజధాని ప్రాంతీయ అభివృద్ధి ప్రాధికార సంస్థ ప్రాంతీయ కార్యాలయ ఆవరణలో భూవ్యవహారాల సంచాలకులు బీఎల్ చెన్నకేశవులు అధ్యక్షతన ఈ సదస్సును నిర్వహించారు. తొలుత అమరావతి ప్రాంతంలో ప్రభుత్వం, సీఆర్‌డీఏ చేపట్టనున్న అభివృద్ధి పనుల గురించి సీఆర్‌డీఏ అధికారి శాస్త్రి రైతులకు వివరించారు. అనంతరం రైతులు మాట్లాడుతూ మా భూములు కోసం రోజుల తరబడి మా ఇళ్ల చుట్టూ తిరిగిన అధికారులు, ప్రజా ప్రతినిధులు నేడు ఒక్కరు కూడా తిరిగి చూడడం లేదని అన్నారు.

పేదలు బతకడం ఎలా?

నిరుపేద కుటుంబాలకు నెలకు రూ.2500 పరిహార భృతి ఇస్తామంటున్న ప్రభుత్వం, అధికారులకు ఆ కుటుంబాల ఆరోగ్య పరిస్థితులు, పిల్లల చదువులకు అయ్యే ఖర్చులు, వారి వ్యథలు కనిపించడం లేదా అని వ్యవసాయ కూలీలు నిలదీశారు. పిల్లలకు ఉచిత విద్య అన్నారు, ప్రైవేటు పాఠశాలలో ప్రభుత్వం ఖర్చుతో చదివిస్తామని హామీ ఇచ్చారు.. ఇంత వరకు దాని ఊసేలేదని ప్రశ్నించారు. గతంలో రోజుకు ఇద్దరు కూలీలు ఆరువందల రూపాయల చొప్పున నెలకు రూ.18,000 వరకు సంపాదించుకునే వారిమని, అలాంటిది నేడు రూ.2,500 ఎలా సరిపోతుందని నిలదీశారు. కూలీలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పని అధికారులు ఈ సమస్యల్ని ఈ సదస్సులో ప్రస్తావించకూడదు, తరువాత సంప్రదించండి అంటూ కూలీల వద్ద నుంచి మైకును తీసుకోవడం గమనార్హం.

నిర్లక్ష్య సమాధానం

లింగాయపాలెం, ఉద్దండ్రాయునిపాలెం లంక రైతులు వారి గోడు వెళ్లబోసుకునేందుకురాగా అధికారులు మాట్లాడేందుకు మైకు ఇవ్వక పోగా, మీ సమస్యలను ఇప్పుడు కాదు చెప్పుకునేది తరువాత చూద్దం అని నిర్లక్ష్య సమాధానం చెప్పడంతో ఒక్కసారిగా రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకెంతకాలం పక్కన నిల్చోవాలంటూ నిలదీయడంతో పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. దీంతో సీఆర్‌డీఏ అధికారులు మేము చెప్తాం అని పోలీసులను వెనుకకు పంపి లంక రైతుల మాటలను పట్టించుకోకుండా సభను కొనసాగించారు. అనంతవరంలో సాయంత్రం జరిగిన సదస్సులోనూ రైతులు రోడ్ల నిర్మాణం వలన ఇళ్లను కోల్పోతున్న నిర్వాశితులు, భూములు విస్తీర్ణం తగ్గిందంటూ స్థానికుల నుంచి ప్రశ్నల రావడంతో అధికారులు సమాధానం చెప్పకుండా వెళ్లిపోయారు.

సత్వరమే పరిష్కరించాలి



అమరావతి ప్రాంతం నిర్మాణం కోసం మా భూములను త్యాగం చేశాం. రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి. రాష్ట్రం కోసం ఈ ప్రాంతం రైతులు ఇంత పెద్ద త్యాగం చేస్తే వారి పట్ల చులకన భావం ప్రదర్శించడం సమంజసం కాదు. రోడ్ల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయడానికి అడ్డంకులు కూడా తొలగాలంటే రైతుల సమస్యలు అన్ని తీరిస్తేనే సాధ్యమవుతుంది.

– పువ్వాడ శేషుబాబు, **తుళ్లూరు రైతు**

కోర్టు భవనాల నిర్మాణం
టెండరు రద్దు

- సకాలంలో పూర్తి చేయలేదని హైకోర్టు ఆగ్రహం
- 25 శాతం పనులు మాత్రమే పూర్తి
- సకాలంలో డిజైన్లు ఇవ్వని ఆర్అండ్బీ
- రెట్టింపు కానున్న నిర్మాణ వ్యయం

సాక్షి, విజయవాడ : నగరంలో నూతనంగా నిర్మిస్తున్న సివిల్ కోర్టుల భవన సముదాయ టెండర్ను ఆర్ అండ్ బీ అధికారులు రద్దు చేశారు. రూ.58 కోట్లతో ఏడు అంతస్తుల భవనాన్ని నిర్మించేందుకు టెండర్లు ఆహ్వానించారు. 2014లో నర్రా కన్స్ట్రక్షన్కు పనులు దక్కించుకుంది. మూడేళ్లలో భవన నిర్మాణం పూర్తి చేయాల్సి ఉంది.

డిజైన్లు ఇవ్వడంలోనే జాప్యం..

తొలి నుంచి ఈ భవన నిర్మాణ విషయంలో జాప్యం చోటుచేసుకుంది. నిర్మాణానికి అవసరమైన డిజైన్ ఏడాది తరువాత ఆర్ అండ్బీ అధికారులు ఇచ్చారు. అప్పుడు కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారు. నిర్ణీత వ్యవధిలో మొత్తం పని పూర్తి కాలేదు. సుమారు 25 శాతం పనులు పూర్తయినా రూ.10 కోట్లు మాత్రమే చెల్లించారు. రూ.2 కోట్లు వరకు కాంట్రాక్టర్కు డబ్బు చెల్లించాల్సి ఉంది. ఈ నిధులు ప్రభుత్వం సకాలంలో విడుదల చేయకపోవడంతో పనులు నత్తనడన సాగుతున్నాయి. మరో ఏడాది బిల్డింగ్ నిర్మాణానికి గడువు అధికారులు పెంచినట్లు సమాచారం.

హైకోర్టు సీరియస్..

ఫిబ్రవరి, 2017లో పూర్తి కావాల్సిన బిల్డింగ్ నిర్మాణంలో జాప్యంపై హైకోర్టు, ఆర్ అండ్బీ ఉన్నతాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో జూలైలో భవన నిర్మాణ టెండర్ను రద్దు చేశారు. కాకినాడ జేఎన్టీయూ అధికారులతో ఇప్పటి వరకు చేసిన పని అంచనాలు వేయించి కొత్తగా టెండర్లు పిలవాలని అధికారులు నిర్ణయించారు. త్వరలోనే మరొకసారి కోర్టు భవనాలకు టెండర్లు పిలిచే అవకాశం ఉంది.



గవర్నర్పేట సివిల్ కోర్టు ఆవరణలో నిర్మాణంలో ఉన్న కోర్టు భవనం

అంచనా వ్యయం పెరుగుతుందా?

2013–14 ఏడాదికి సంబంధించిన బిల్డింగ్ రేట్లు ప్రకారం భవన నిర్మాణానికి ఆర్అండ్బీ అధికారులు టెండర్లు ఖరారు చేశారు. ఇప్పుడు తిరిగి టెండర్లు పిలిస్తే తాజా రేట్ల ప్రకారం టెండర్లు పిలవాల్సి వస్తుంది. దీంతో రూ.58 కోట్లుకు నిర్మించాల్సిన భవనం సుమారు రూ.100 కోట్లు అయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పెరిగే రేట్ల వివరాలను న్యాయశాఖ విభాగం దృష్టికి తీసుకెళ్లి వారి అనుమతితో ముందుకు తీసుకువెళ్లాల్సి ఉంటుంది.

నేడు బహిరంగ విచారణ

సూర్యారావుపేట(విజయవాడ సెంట్రల్) : బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై బుధవారం బహిరంగ విచారణ నిర్వహించనున్నట్లు విజయవాడ సహాయ కార్మిక కమిషనర్ డి.ఆంజనేయరెడ్డి మంగళవారం ఒక ప్రటనలో తెలిపారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో బహిరంగ విచారణ ఉంటుందని చెప్పారు. ఈ నెల 19 నుంచి 29వ తేదీ వరకు నగరంలో చేపట్టిన బాలకార్మికుల స్పెషల్ డ్రైవ్లో మొత్తం 72 మంది బాల కార్మికులను గుర్తించామని చెప్పారు.

మిర్చి గరిష్ట ధర రూ.8 వేలు

నందిగామ : స్థానిక ఏఎంసీలో నిర్వహించిన వేలంలో మంగళవారం మిర్చి గరిష్ట ధర రూ.8 వేలు పలికింది. కనిష్ట ధర రూ. 3,750 కొనుగోలు చేశారు. సుమారు 8 వేలకు పైగా టిక్కీలు తీసుకురాగా వ్యాపారులు 6 వేల టిక్కీలు కొనుగోలు చేశారు. మొత్తం 125 మంది రైతులు మిర్చిని తీసుకురాగా వారిలో 89 మంది రైతులకు చెందిన మిర్చిని వ్యాపారులు కొనుగోలు చేశారు.

దూర విద్యలోనూ సెమిస్టర్ విధానం

మచిలీపట్నం : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ దూరవిద్యలో సెమిస్టర్ విధానాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రవేశపెట్టినట్లు ఆంధ్రా జాతీయ కళాశాల అధ్యయన కేంద్రం కో–ఆర్డినేటర్ జి.శారదాదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలోని సీబీసీఎస్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ, పీజీ కోర్సుల్లో అడ్మిషన్ల గడువును సెప్టెంబరు 7వ తేదీ వరకు పొడిగించినట్లు చెప్పారు.

బీబీఏలో మహిళా న్యాయవాదులే కీలకం



విజయవాడ లీగల్ : బెజవాడ బార్ అసోసియేషన్ (బీబీఏ) కుమహిళా న్యాయవాదులే పునాదులని ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. నగరంలోని సివిల్ కోర్టుల ప్రాంగణంలోని బీబీఏ హాలు పై అంతస్తులో ఉన్న మహిళా న్యాయవాదుల హాలును రోటరీ వారి సహకారంతో ఆధునీకీకరించారు. మహిళా బార్ అసోసియేషన్ హాలును మంగళవారం ప్రారంభించారు. ఎంపీ మాట్లాడుతూ మహిళా బార్ అసోసియేషన్లో సుమారు 700 లు మహిళా న్యాయవాదులు ఉండడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీబీఏ అధ్యక్షుడు సోము కృష్ణమూర్తి మాట్లాడుతూ రాజధానిగా ఉన్న బెజవాడలో సీబీఐ, డెట్ రికవరీ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు జి.రామకృష్ణ ప్రసాదు, స్థానిక కార్పొరేటర్, న్యాయవాది నెలిబండ్ల బాలస్వామి, మాజీ మేయర్ తాటి శకుంతల, బీబీఏ ప్రధాన కార్యదర్శి కందుల శ్రీనివాసరావు, మహిళా కార్యదర్శి కొలుసు ఉషారాణి పాల్గొన్నారు.

ముగిసిన ఎన్డీటీ వర్క్ షాప్

మచిలీపట్నం సబర్బన్ : స్థానిక డీఎంఎస్ఎస్వీహెచ్ ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న నాన్ డిస్ట్రక్టీవ్ టెస్టింగ్(ఎన్డీటి) వర్క్ షాప్ మంగళవారంతో ముగిసింది. విజయవాడకు విడాల్ కంపెనీ నిర్వహించిన ఈ వర్క్ షాప్కు కాకినాడ జేఎన్టీయూ ప్రొఫెసర్ డాక్టర్ మీరా సాహెచ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఇద్దరు విద్యార్థులకు విడాల్ కంపెనీలో ఉద్యోగం కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. శ్రీనివాసరావు, డీన్ డాక్టర్ కె.సూర్యప్రకాశరావు, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ టి.రవికుమార్, ఎంటెక్ విభాగాధిపతి డాక్టర్ అమర నాగేంద్రం పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల మిగులుపై సందిగ్ధం

- జిల్లాలో 60 మంది అదనం గుర్తింపు
- వేతనాలు విడుదలపై సందేహం

మచిలీపట్నం : ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ పూర్తయిన అనంతరం జిల్లాలో మిగులుగా ఉన్న ఉపాధ్యాయుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రేషనలైజేషన్ ప్రకారం బదిలీల ప్రక్రియ పూర్తయిన అనంతరం జిల్లాలో 138 మందికి పైగా ఉపాధ్యాయులు మిగులుగా ఉన్నారు. వీరిలో 70 మంది పీఈటీలను సర్దుబాటు చేస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ అయ్యాయి. మిగిలిన 60 మంది ఎస్జీటీలు, ఐదుగురు గ్రేడ్–2 లాంగ్వేజ్ పండిట్లు, ఒక లెక్కలు, ఇద్దరు పీఈటీలు ఇంకా మిగులుబాటుగానే ఉన్నట్లు చూపారు. వీరిని డీఈవో పూల్లో ఉంచారు. జిల్లాలో ఉన్న స్థానిక పరిస్థితులను బట్టి డైట్, డీవైఈవో, ఎంఈఓ, డీఈఓ కార్యాలయాల్లో వీరిని సర్దుబాటు చేయాల్సి ఉంది. అయితే ఈ ప్రక్రియ జరిగేందుకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడలేదు. మిగులుబాటుగా ఉన్న ఉపాధ్యాయులు ఎక్కడ పనిచేస్తున్నారో చూపేందుకు అవకాశం లేకపోవటంతో వీరికి వేతనాలు కూడా నిలిచిపోయిన పరిస్థితి. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నుంచి వీరికి కౌన్సెలింగ్ నిర్వహించాలని డీఈఓ కార్యాలయానికి ఉత్తర్వులు అందాల్సి ఉంది. అయితే ఈ ఉత్తర్వులు విడుదల కావటం లేదు. బదిలీల ప్రక్రియ పూర్తయిన అనంతరం తమను ఎక్కడో ఒక చోట సర్దుబాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ ఉపాధ్యాయులు డీఈఓ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. ఉపాధ్యాయులకు పోస్టులు కేటాయించే అంశంపై డీఈఓ డి.దేవానందరెడ్డిని 'సాక్షి' సంప్రదించగా ఒకటి, రెండు రోజుల్లో దీనికి సంబంధించిన ఉత్తర్వులు విడుదలయ్యే అవకాశం ఉందని చెప్పారు.

హక్కులే కాదు బాధ్యతలూ ఉంటాయి

చీఫ్ మెట్రోపాలిటన్ జడ్జి భూపాల్రెడ్డి



మాట్లాడుతున్న జడ్జి భూపాల్రెడ్డి

భవానీపురం(విజయవాడ పశ్చిమ) : సమాజంలో పౌరులకు హక్కులతోపాటు బాధ్యతలూ ఉంటాయని, వాటిని నెరవేర్చాలని చీఫ్ మెట్రోపాలిటన్ జడ్జి జి.భూపాల్రెడ్డి అన్నారు. న్యాయ సేవా సాధికార సంస్థ ఆధ్వర్యంలో భవానీపురంలోని ఐరన్ మర్చంట్స్ అసోసియేషన్ హాల్లో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చట్టాలపై అవగాహన అవసరమని చెప్పారు. ఇటీవల ఆన్లైన్ మోసాలు అధికంగా నమోదు అవుతున్నాయని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే ఇళ్లకు వచ్చే అపరిచిత వ్యక్తులతో కూడా జాగ్రత్తగా ఉండాలన్నారు. పిల్లలు తల్లిదండ్రులను సరిగ్గా చూడకపోతే వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చన్నారు. కార్యక్రమంలో భవానీపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ అబ్దుల్ సలాం, ఐరన్ మర్చంట్స్ అసోసియేషన్ కార్యదర్శి కామేశ్వరరావు పాల్గొని మాట్లాడారు.

పోలీసులు క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి

జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి



పోలీసు శిక్షణ పొందుతున్న సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి

కోనేరుసెంటర్(మచిలీపట్నం : పోలీసులు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి కోరారు. జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో పోలీసు అభ్యర్థుల శిక్షణను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా లా అండ్ ఆర్డర్కు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. తొమ్మిది నెలల పాటు తీసుకునే శిక్షణ మీ 35 ఏళ్ల సర్వీసుకు సోపానాలుగా నిలుస్తోందన్నారు. శిక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఇండోర్లో శిక్షణ తరగతులు, అవుట్డోర్లో డ్రిల్ పిరియడ్, కంప్యూటర్లో శిక్షణ స్వయంగా పరిశీలించారు. కార్యక్రమంలో డీటీసీ డీఎస్పీ రమణమూర్తి, ఏఆర్ డీఎస్పీ బి.నారాయణరావు, ఆర్ఐ–1 కృష్ణంరాజు పాల్గొన్నారు.

స్వరాజ్ మైదాన్ రైతుబజార్/ కేఆర్ మార్కెట్
కూరగాయల ధరలు

కూరగాయలు – కేజీలలో	రైబ	కామా			
టమాటా (నాటు)	29	46	ములగ పెద్దది/ చిన్నది	6/5.00	5/4
వంగ (గులాబి)	25	29	ఆకుకూరలు 1కట్ట	2	05
వంగ (గుండ్రం)	22	25	కంద	24	25
బెండ	12	23	బీట్రూట్	26	25
పచ్చిమిర్చి సన్నం	18	28	కీరదోస	20	20
బజ్జిమిర్చి	22	27	బీన్స్	52	68
కాకర	12	20	కాప్సికం	45	52
బీర	14	18	అలచంద	20	–
కాలీఫ్లవర్–హైబ్రీడ్	25	–	చింతకాయలు	55	–
కాలీఫ్లవర్ పెద్దది, చిన్నది	20	–	బూడిద గుమ్మడి	16	40
క్యాబేజి	19	19	కూరగుమ్మడి	16	30
క్యారెట్	45	59	ఉసిరి	40	–
దొండ	18	20	విడిగోంగూర	40/50	40
బంగాళదుంపలు	13	18	చిలకడ దుంప	28	30
ఉల్లిపాయలు	20	25	నిమ్మకాయలు,పెద్దవి/చిన్నవి (12)	14/16	30/28
గోరుచిక్కుళ్లు	18	28	బొప్పాయి	22	–
దోస	12	15	కొత్తిమీర కట్ట పెద్దది/చిన్నది	12/6	6/10
సొర పెద్దది/చిన్నది	8/10	7/6	పుదీనా– 1 కట్ట	3/7	10
పొట్ల..పెద్దది/ చిన్నది	10/12	10	ముల్లంగి –1కి	8	6
అరటి..పెద్దది/ చిన్నది	7/8	6/5	పచ్చిమామిడి పెద్దది/చిన్నది	6/8	10/8.00
చిక్కుళ్లు నాటు	44	36	వేరుశనగ కాయలు (పచ్చివి)	58	-
చామదుంప	25	35	కొబ్బరికాయ పెద్దది/చిన్నది	14/16	12/15
			స్వీట్ కార్న్ (1)	7/8	–
			అల్లం–కేజీ	60/44	70

తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాలు చేసిన కేసు?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. స్వాతంత్ర్యానంతరం తొలి భాషాప్రయుక్త రాష్ట్రం ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1948 2) 1953
3) 1955 4) 1956

2. భారత్, బ్రిటిష్ రాజ్యాంగాల్లో ఉండే సాధారణ అంశాలు ఏవి?
ఎ) సమన్యాయ పాలన
బి) ఏక పౌరసత్వం
సి) డాక్ట్రిన్ ఆఫ్ ప్లెజర్
డి) తాత్కాలిక సభాధ్యక్షుడు
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

3. జమ్ము-కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) అసెంబ్లీ పదవీ కాలం ఆరేళ్లు
2) గవర్నర్ కనీస వయసు 30 ఏళ్లు
3) విధాన పరిషత్ సభ్యుల సంఖ్య - 36
4) తొలిసారి రాష్ట్రపతి పాలన - 1984

4. భారతదేశంలో ప్రధానమంత్రి అధికారం కింద పేర్కొన్న ఏ సందర్భంలో బలహీనమవుతుంది?
1) సంకీర్ణ ప్రభుత్వం వల్ల
2) పార్లమెంటరీ ప్రభుత్వం వల్ల
3) ఏక పార్టీ ఆధిపత్యం వల్ల
4) అత్యవసర అధికారాల వల్ల

5. భారత రాజ్యాంగం ప్రకారం, బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అనేవి..?
1) ఆదేశిక సూత్రాలు
2) సంక్షేమ సూత్రాలు
3) ప్రాథమిక హక్కులు
4) పౌరహక్కులు

6. భారతదేశంలో 'నిర్ణయీకరణ'కు అత్యున్నత వేదిక ఏది?
1) సుప్రీంకోర్టు
2) పార్లమెంట్ 3) రాజకీయ పార్టీలు
4) గ్రామసభ

7. భారత పార్లమెంట్‌ను రాష్ట్రపతి 'ప్రోరోగ్' చేస్తారు. దీని అర్థం?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్‌ను సమావేశ పరచడం
3) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించడం

8. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం, రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది?
1) 142 2) 144
3) 146 4) 147

9. భారత రాజ్యాంగంలో 'పీఠిక' అనేది?
1) షెడ్యూళ్లలో అంతర్భాగం
2) భాగాల్లో అంతర్భాగం
3) ఆర్టికల్స్‌లో అంతర్భాగం
4) రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఉండే అంతర్భాగం

10. దేశంలో అతిపెద్ద హైకోర్టు 'అలహాబాద్ హైకోర్టు' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1866 2) 1871
3) 1884 4) 1862

11. రాష్ట్ర స్థాయిలో విధాన సభ ఆమోదించిన సాధారణ బిల్లును విధాన పరిషత్ గరిష్టంగా ఎంతకాలం జాప్యం చేయగలుగుతుంది?
1) ఒక నెల 2) మూడు నెలలు
3) నాలుగు నెలలు 4) ఆరు నెలలు

12. మండల సంఘాలు (జోనల్ కౌన్సిల్స్) అనేవి?
1) రాజ్యాంగబద్ధమైనవి
2) సలహా సంఘాలు
3) కార్య నిర్వాహక సంస్థలు
4) శాసనపర సంస్థలు

13. రాజ్యాంగ సవరణ మొదటగా ఎక్కడ నుంచి ప్రారంభమవుతుంది?
1) రాజ్యసభలో 2) లోక్‌సభలో
3) రాజ్యసభలో లేదా లోక్‌సభలో
4) రాజ్యసభలో, లోక్‌సభలో లేదా రాష్ట్ర శాసనసభలో

14. జాతీయ వేతన సవరణ కమిషన్ మొదటి చైర్మన్ ఎవరు?
1) రవీంద్ర వర్మ
2) వి.టి. కృష్ణమాచారి
3) ఎస్.ఎన్. ముఖర్జీ
4) వరదాచారి అయ్యర్

15. కింది వాటిలో నిర్ణీత కాల పరిమితి లేని పదవి ఏది?
1) అటార్నీ జనరల్
2) యూపీఎస్సీ చైర్మన్
3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
4) ప్రధాన ఎన్నికల కమిషనర్

16. జిల్లా కలెక్టర్ ఏ శాఖ పరిధిలోకి వస్తాడు?
1) రెవెన్యూ 2) ఫైనాన్స్
3) ప్రణాళిక శాఖ
4) సాధారణ పరిపాలన శాఖ

17. కింది వాటిలో ప్రాథమిక హక్కు ఏది?
1) ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు
2) ఎస్సీ, ఎస్టీలకు లోక్‌సభ, అసెంబ్లీల్లో రిజర్వేషన్లు
3) ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు
4) పైవన్నీ

18. కేంద్ర, రాష్ట్రాల సంబంధాల పునఃపరిశీలనకు ఎం.ఎం. పూంఛీ కమిషన్‌ను వేసిన ప్రధాని ఎవరు?
1) అటల్ బిహారీ వాజ్‌పేయి
2) మన్మోహన్ సింగ్
3) వి.పి. సింగ్ 4) దేవెగౌడ

19. కింది వారిలో 1966లో తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేసిందెవరు?
1) ఎల్.బి. శాస్త్రి, జుల్ఫికర్ అలీభుట్టో
2) ఎల్.బి. శాస్త్రి, అయూబ్ ఖాన్
3) ఇందిరాగాంధీ, జుల్ఫికర్ అలీ భుట్టో
4) ఇందిరాగాంధీ, అయూబ్ ఖాన్

20. లోక్‌సభకు తొలిసారి 'హంగ్' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1977 2) 1971
3) 1989 4) 1991

21. కింది వాటిలో హైకోర్టు లేని నగరం ఏది?
1) రాంచీ 2) బిలాస్‌పూర్
3) డెహ్రాడూన్ 4) అహ్మదాబాద్

22. 'ఆపరేషన్ విజయ్' ద్వారా భారత్‌లో విలీనమైన రాష్ట్రం?
1) పుదుచ్చేరి 2) సిక్కిం
3) గోవా 4) జమ్ము-కశ్మీర్

23. కింది వారిలో భారత్‌లో వైస్రాయ్, గవర్నర్ జనరల్‌గా పనిచేసిన వారెవరు?
1) లార్డ్ కానింగ్, లార్డ్ రీడింగ్
2) లార్డ్ కానింగ్, మౌంట్ బాటెన్
3) మౌంట్ బాటెన్, లార్డ్ రీడింగ్
4) లార్డ్ వెల్లింగ్టన్, లార్డ్ మెకాలే

24. కొంతమంది విధాన పరిషత్ సభ్యులను విధాన సభ సభ్యులు ఎన్నుకునే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) జర్మనీ 2) దక్షిణాఫ్రికా
3) నార్వే 4) ఫ్రాన్స్

25. రాజ్యాంగాన్ని అధికారికంగా హిందీ, అరబిక్ భాషల్లోకి తర్జుమా చేసిన సంవత్సరాలు వరుసగా?
1) 1987, 2007 2) 1987, 2014
3) 1997, 2014 4) 1997, 2007

26. 1946లో భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం దేని ప్రకారం ఏర్పడింది?
1) రాజాజీ ఫార్ములా
2) వేవెల్ ప్లాన్
3) కేబినెట్ మిషన్ ప్లాన్
4) మౌంట్ బాటెన్ ప్లాన్

27. "Constitution Government in India" గ్రంథ రచయిత ఎవరు?
1) బార్కర్ 2) గ్రాన్‌విల్ ఆస్టిన్
3) జె.ఆర్. శివాక్ 4) ఎం.వి. పైలీ

28. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నిబంధనలను తెలిపే ఆర్టికల్ ఏది?
1) 307 2) 309
3) 314 4) 317

29. కొత్తగా ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే సవరించాల్సిన షెడ్యూళ్లు ఏవి?
1) 1, 2 2) 1, 3
3) 1, 4 4) 1

30. భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో ఉన్న 22 భాషల్లో కింది వాటిలో లేని భాషలు?
1) ఇంగ్లిష్, రాజస్థానీ
2) కశ్మీరీ, ఉర్దూ
3) సంస్కృతం, కొంకణి
4) డోగ్రీ, సంతాలీ

31. భారత రాజ్యాంగంలో అంతర్రాష్ట్ర వ్యాపారం గురించి ఏ భాగంలో పేర్కొన్నారు?
1) 12 2) 13
3) 14 4) 15

32. రాజకీయ పార్టీలు, అవి ఏర్పడిన సంవత్సరాల సరైన వరస క్రమం ఏది?
ఎ) డి.ఎం.కె బి) అకాలీదళ్
సి) శివసేన డి) నేషనల్ కాన్ఫరెన్స్
1) బి, సి, ఎ, డి 2) ఎ, బి, డి, సి
3) బి, డి, ఎ, సి 4) బి, ఎ, సి

33. కింద పేర్కొన్న ఏయే సంవత్సరాల్లో మనదేశం అణు ప్రయోగం నిర్వహించింది?
1) 1974, 1996 2) 1976, 1996
3) 1974, 1998 4) 1976, 1998

34. ఆర్టికల్స్‌కు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) బిరుదుల నిషేధం – ఆర్టికల్ 18
2) బాల కార్మిక వ్యవస్థ నిషేధం – ఆర్టికల్ 23
3) మద్యపాన నిషేధం – ఆర్టికల్ 47
4) వివక్షత నిషేధం – ఆర్టికల్ 15

35. భారత రాష్ట్రపతికి ఏ బిల్లుల విషయంలో నిరపేక్ష వీటో అధికారం ఉంటుంది?
1) పబ్లిక్ బిల్లులు
2) ప్రైవేట్ బిల్లులు 3) సాధారణ బిల్లులు
4) పైవన్నీ

36. 'పోటా' బిల్లు విషయంలో పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించిన వారెవరు?
1) జి.ఎం.సి. బాలయోగి
2) పి.ఎ. సంగ్మా 3) పి.ఎం. సయీద్
4) మనోహర్ జోషీ

37. ఆర్టికల్ 360 ప్రకారం, రాష్ట్రపతి విధించే ఆర్థిక అత్యవసర పరిస్థితి గరిష్ట కాల పరిమితి?
1) ఏడాది 2) రెండేళ్లు
3) మూడేళ్లు 4) అనిశ్చితం

38. అతి ఎక్కువ వయసులో భారత ప్రధాని అయిన వ్యక్తి?
1) చరణ్‌సింగ్ 2) మొరార్జీ దేశాయ్
3) అటల్ బిహారీ వాజ్‌పేయి
4) చంద్రశేఖర్

39. "A Foreign Policy of India" పుస్తక రచయిత ఎవరు?
1) ఐ.కె. గుజ్రాల్ 2) వి.పి. సింగ్
3) జవహర్ లాల్ నెహ్రూ
4) దేవెగౌడ

40. మైనారిటీ ప్రభుత్వం అంటే?
1) మైనారిటీలకు ప్రాధాన్యం ఇచ్చేది
2) మైనారిటీలు అధికారం చేపట్టడం
3) సాధారణ మెజారిటీ కూడా లేని ప్రభుత్వం
4) సంకీర్ణ ప్రభుత్వానికి మరో పేరు

41. కింది వాటిలో ఇప్పటి వరకు తెలుగువారు చేపట్టిన పదవులు ఏవి?
ఎ) లోక్‌సభ స్పీకర్
బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
సి) ఉపరాష్ట్రపతి
డి) ఉప ప్రధానమంత్రి
1) బి, డి 2) ఎ, బి
3) ఎ, డి 4) డి

42. పార్లమెంట్‌లో నిర్వహించే 'జీరో అవర్'ను ఏ సంవత్సరం నుంచి ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు?
1) 1994 2) 2004
3) 2008 4) 2010

43. పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ పేరుతో ఇచ్చే 'ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు' పొందిన ఏకైక మహిళ ఎవరు?
1) ఇందిరాగాంధీ 2) మీరాకుమార్
3) సుమిత్రా మహాజన్
4) సుష్మా స్వరాజ్

44. ప్రత్యేక సెలవుతో కూడుకున్న వివాదాల (SLP) గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 134 2) 136
3) 137 4) 138

45. తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాల్ చేసిన కేసు?
1) చంపకం దొరై రాజన్ కేసు
2) ఎ.కె. గోపాలన్ కేసు
3) బెలా బెనర్జీ కేసు
4) శంకరీ ప్రసాద్ కేసు

46. 'మంత్రాలయం' అని ఏ రాష్ట్ర సచివాలయ భవనాన్ని పిలుస్తారు?
1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర
3) కర్ణాటక 4) ఉత్తరప్రదేశ్

47. 'ఉన్నత విద్యా పరిశోధన' ఏ జాబితాలోని అంశం?
1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట అంశం

48. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక 'శవపరీక్ష' లాంటిదని విమర్శించిన వారెవరు?
1) వి.కె. షుంగ్లూ 2) పాల్ ఆపిల్ బీ
3) సి.జి. సోమయ్య
4) ఎం.పి. శర్మ

49. స్థానిక సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించిన తొలి రాష్ట్రం ఏది?
1) రాజస్థాన్ 2) మధ్యప్రదేశ్
3) కేరళ 4) బిహార్

50. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ఏ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది?
1) 2010 2) 2011
3) 2012 4) 2013

సమాధానాలు

1) 2	2) 2	3) 4	4) 1	5) 3
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 3	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 2	20) 3
21) 3	22) 3	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 2	29) 3	30) 1
31) 2	32) 3	33) 3	34) 2	35) 2
36) 3	37) 4	38) 2	39) 1	40) 3
41) 4	42) 2	43) 4	44) 2	45) 4
46) 2	47) 1	48) 2	49) 4	50) 3

Who is the new Chief Justice of India?



N. Vijayender Reddy

Subject Expert, Hyderabad.

GENERAL AWARENESS

1. Union Home Minister Rajnath Singh attended a meeting of the Shanghai Cooperation Organization (SCO) on disaster prevention and relief held in August 2017 in Cholpon Ata, a resort town in:
1) Kazakhstan 2) Tajikistan
3) Kyrgyzstan 4) Uzbekistan
5) None of these

2. Who was sworn in as the 45th Chief Justice of India on August 28, 2017?
(He succeeded Justice J.S. Khehar)
1) Justice Deepak Gupta
2) Justice Dipak Misra
3) Justice Arun Mishra
4) Justice Ranjan Gogoi
5) Justice Kurian Joseph

3. Who won the 2017 Mark Twain Prize for American Humor?
(It is awarded by the John F. Kennedy Center for the Performing Arts)
1) Bill Murray
2) Eddie Murphy
3) David Letterman
4) Neil Simon
5) None of these

4. Where was the 2017 Global Platform for Disaster Risk Reduction held?
1) Geneva, Switzerland
2) New York, USA
3) Cancun, Mexico
4) Havana, Cuba
5) Nairobi, Kenya

5. Prime Minister Narendra Modi laid the foundation stone of the Indian Agricultural Research Institute (IARI) on May 26, 2017 at Gogamukh in:
1) Bihar
2) Odisha 3) West Bengal
4) Assam
5) Arunachal Pradesh

6. Who was the winner of the first ever genderless award at the MTV Movie & TV Awards in May 2017?
1) Emma Stone
2) Megan Fox
3) Emma Watson
4) Anne Hathaway
5) Natalie Portman

7. Who is the first Bollywood actor to speak at the TED Talks?
(TED stands for Technology, Entertainment and Design)
1) Akshay Kumar
2) Shah Rukh Khan
3) Aamir Khan
4) Amitabh Bachchan
5) None of these

8. The Organization of American States (OAS) is headquartered in:
1) Ottawa 2) Santiago
3) Mexico City
4) Washington, D.C.
5) Buenos Aires

9. Which country announced its intention to withdraw from the Organization of American States in April 2017?
1) Bolivia 2) Cuba
3) Venezuela 4) Costa Rica
5) Ecuador

10. Donald Trump became the first sitting US President to visit the Western Wall in May 2017. It is a holy site located in:
1) Israel 2) Vatican
3) Saudi Arabia
4) Germany 5) Italy

11. S. Ramassamy passed away on May 15, 2017. He was the former Chief Minister of:
1) Kerala 2) Puducherry
3) Tamil Nadu 4) Goa
5) Karnataka

12. The United Nations Organization has established a medal in recognition and commemoration of those who have lost their lives as a result of UN peacekeeping operations. It is named after which of the following Secretaries-General of the UNO?
1) Trygve Lie
2) Dag Hammarskjold
3) U Thant
4) Kurt Waldheim
5) Boutros Boutros-Ghali


13. The International Day of United Nations Peacekeepers is celebrated on:
1) March 29 2) April 29
3) May 29 4) June 29
5) July 29

14. Jonathan Demme passed away recently. He won the Academy Award for Best Director in 1991 for which of the following films?
1) Philadelphia
2) Beloved
3) A Master Builder
4) The Silence of the Lambs
5) Rachel Getting Married

15. Who became the first woman to climb Mount Everest eight times in May 2017?
1) Maya Gurung
2) Pema Diki Sherpa
3) Lhakpa Sherpa
4) Nimdoma Sherpa
5) Pujan Acharya

16. Which is the first country to have national plan for disaster risk reduction?
1) Australia 2) Canada
3) UK 4) India
5) Mexico





17. Who has been appointed as the Director General of the Indo-Tibetan Border Police (ITBP)?
1) R.K. Pachnanda
2) Rajiv Jain
3) K. Durga Prasad
4) Anil Dasmana
5) Rajiv Rai Bhatnagar

18. Which former Union Minister is the author of the book "Hope in a Challenged Democracy: An Indian Narrative"?
1) Natwar Singh
2) Jairam Ramesh
3) P. Chidambaram
4) Ashwani Kumar
5) Jaswant Singh

19. The 15th edition of Indo-French naval exercise was held in April 2017. It is known as:
1) Indra 2) Yudh Abhyas
3) Varuna 4) Sampreeti
5) Konkan

20. Which of the following days was celebrated on April 22, 2017?
1) Science Day
2) Earth Day
3) Technology Day
4) Diabetes Day
5) None of these

21. Who received the P.C. Chandra Puraskar in April 2017?
1) Kailash Satyarthi
2) Gulzar
3) Sourav Ganguly 4) Rekha
5) Hema Malini

22. Which of the following countries currently has an Indian-Origin Prime Minister?
1) Canada 2) Ireland
3) Poland 4) Australia
5) New Zealand

23. Which State government has signed a Memorandum Of Understanding (MOU) with IIT Khargpur for the development of a Happiness Index?
1) Punjab 2) Haryana
3) Madhya Pradesh
4) Andhra Pradesh
5) West Bengal

24. Hubert Minnis was elected as the new Prime Minister of which of the following countries in May 2017?
1) Haiti 2) Cuba
3) Panama 4) Bahamas
5) Dominican Republic

25. Kumarakom Bird Sanctuary is situated in which of the following States?
1) Tamil Nadu
2) Kerala 3) Goa
4) Karnataka
5) Rajasthan

26. Who was crowned Miss teen Universe 2017 in Managua, the capital city of Nicaragua?
1) Samantha Pierre (Canada)
2) Ary Trava (Mexico)
3) Srishti Kaur (India)
4) Nicole Obando (Costa Rica)
5) None of these

27. Who is the Present Prime Minister of France?
1) Emmanuel Macron
2) Edouard Philippe
3) Bernard Cazeneuve
4) Manuel Valls
5) Francois Hollande

28. Who was conferred with the first Bhairon Singh Shekhawat Lifetime Achievement Honor in Public Service in May 2017?
1) Vasudhara Raje
2) Mamata Banerjee
3) Manik Sarkar
4) Pawan Kumar Chamling
5) Naveen Patnaik

29. Which private bank has launched a new trading platform called "Selfie" for its customers?
1) Yes Bank
2) Axis Bank
3) Federal Bank
4) Kotak Mahindra Bank
5) South Indian Bank

30. According to a recently released survey, which railway station is the dirtiest among 75 busiest stations in India?
1) Bhopal 2) Indore
3) Darbhanga 4) Beas
5) Jammu

31. Which of the following micro finance institutions became a commercial bank?
1) Disha 2) Janalakshmi
3) Ujjivan 4) Bandhan
5) Equitas

32. In which country is the International Criminal Court (ICC) located?
1) Italy 2) Netherlands
3) France 4) Switzerland
5) Russia

33. Which of the following regulates commodities market?
1) FCI 2) IRDAI
3) SEBI 4) RBI
5) PFRDA

34. Vinay Mohan Kwatra has been appointed as India's Ambassador to?
1) Russia 2) Germany
3) Ukraine 4) France
5) Spain

35. "SIMBEX-17" is the bilateral naval exercise between India and:
1) South Korea
2) Sudan 3) Singapore
4) Seychelles
5) Slovakia

36. Which football team won the prestigious I-League title in April 2017?
1) Mohan Bagan
2) Minerva Punjab
3) Aizawl 4) East Bengal
5) Shillong Lajong

37. Valtteri Bottas Won the Russian Formula One Grand Prix title recently. He belongs to?
1) Russia 2) Finland
3) Australia 4) Argentina
5) Germany

38. Who won the Italian Open tennis title in Rome in May 2017?
1) Novak Djokovic
2) Rafael Nadal
3) Dominic Thiem
4) Alexander Zverev
5) Carlos Moya

39. Who won the Reykjavik Open Chess tournament in Iceland in April 2017?
1) Anish Giri
2) Abhijeet Gupta
3) Gata Kamsky
4) John Pigott
5) None of these

40. Which Indian won the Women's title in the Asian Continental Blitz Chess championship in Chengdu, China in May 2017?
1) Padmini Rout
2) Dronavalli Harika
3) Mary Ann Gomes
4) R. Vaishali
5) Soumya Swaminathan

KEY

1) 3	2) 2	3) 3	4) 3
5) 4	6) 3	7) 2	8) 4
9) 3	10) 1	11) 2	12) 2
13) 3	14) 4	15) 3	16) 4
17) 1	18) 4	19) 3	20) 2
21) 1	22) 2	23) 3	24) 4
25) 2	26) 3	27) 2	28) 4
29) 3	30) 3	31) 4	32) 2
33) 3	34) 4	35) 3	36) 3
37) 2	38) 4	39) 1	40) 4

నేడు నగరానికి అర్జున అవార్డు గ్రహీత జ్యోతిసురేఖ రాక

వడ్డేశ్వరం (తాడేపల్లి రూరల్) : కె.ఎల్.యూనివర్సిటీ విద్యార్థిని, అంతర్జాతీయ విలువిద్య క్రీడాకారిణి, అర్జున అవార్డు గ్రహీత వెన్నెం జ్యోతిసురేఖ బుధవారం నగరానికి చేరుకోనుందని కె.ఎల్.యూనివర్సిటీ క్రీడావిభాగం అసోసియేట్ డీన్ కాకర్ల హరికిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం న్యూఢిల్లీ నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటుందని, అక్కడ నుంచి భారీ ప్రదర్శనలో కె.ఎల్.యూనివర్సిటీకి వస్తారని పేర్కొన్నారు. కె.ఎల్.యూనివర్సిటీ తరపున యూనివర్సిటీ విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ హబీబుల్లాఖాన్, క్రీడావిభాగం అధికారులు, విద్యార్థులు జ్యోతిసురేఖకు స్వాగతం పలికేందుకు వెళ్తున్నట్లు హరికిషోర్ తెలిపారు.

కిసాన్ మూవ్‌మెంట్ ఆఫ్ ఆచార్య ఎన్‌జీ రంగా పుస్తకావిష్కరణ



ఏఎన్‌యూ : యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎడ్యుకేషన్ విభాగ అధ్యాపకులు డాక్టర్ ఎం.వసంత రావు రచించిన 'కిసాన్ మూవ్‌మెంట్ ఆఫ్ ఆచార్య ఎన్‌జీ రంగా' పుస్తకాన్ని మంగళవారం వీసీ ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ఎ. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో పెనుమార్పులకు శ్రీకారం చుట్టిన ఆచార్య ఎన్‌జీ రంగాపై పుస్తకాన్ని రచించటం మంచి పరిణామమన్నారు. సమాజాభివృద్ధికి దోహదం చేసే పుస్తకాల రచనకు అధ్యాపకులు కృషి చేయాలని కోరారు. పుస్తక రచయిత డాక్టర్ ఎం.వసంతరావు మాట్లాడుతూ కిసాన్ ఉద్యమానికి ఆచార్య ఎన్‌జీ రంగా పునాదులు వేశారన్నారు. రైతుల కోసం ప్రత్యేకంగా పాఠశాలలు పెట్టి వారిని నిపుణులుగా తీర్చిదిద్దిన మహనీయుడు ఎన్‌జీ రంగా అని కొనియాడారు. యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య అబ్దుల్ నూర్‌బాషా, తెలుగు విభాగ అధ్యాపకులు ఆచార్య పి. వరప్రసాదమూర్తి, సోషియాలజీ, సోషల్‌వర్క్ విభాగ అధ్యాపకులు డాక్టర్ వై.అశోక్ కుమార్, ఎంహెచ్‌ఆర్ఎం అతిథి అధ్యాపకులు డాక్టర్ మధుబాబు పాల్గొన్నారు.

సాంకేతికతతో గ్రామాల సమగ్రాభివృద్ధి

- కేఎల్‌యూలో ప్రారంభమైన ఓపెన్ ఇన్నోవేషన్ ఫోరం
- సదస్సుకు హాజరైన విదేశీ ప్రతినిధులు



వడ్డేశ్వరం (తాడేపల్లి రూరల్) : సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామాల సమగ్రాభివృద్ధికి వినియోగించాలని బర్కిలీలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా ఆచార్యులు, ఓపెన్ ఇన్నోవేషన్ ఫోరం ప్రోగ్రాం డైరెక్టర్ సోలమన్ డార్విన్ పిలుపునిచ్చారు. సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న ఆలోచనలతో రాష్ట్రంలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను శక్తివంతం చేసే లక్ష్యంతో కె.ఎల్.యూనివర్సిటీలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న సదస్సును మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి పట్టుకొమ్మలైన గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్యం, వ్యవసాయం, యాజమాన్యం, రవాణా, విద్య, నైపుణ్యాభివృద్ధి, రక్షణ, శక్తి వంటి అంశాలలో సమస్యలను గుర్తించామని తెలిపారు. ఆయా అంశాలలో గ్రామీణ ప్రజానీకానికి సంపూర్ణ అవగాహన కల్పించేలా తేలిక పాటి పరిజ్ఞానాన్ని రూపొందించాలని నిర్ణయించినట్లు చెప్పారు. రాష్ట్రంలో వెనుకబడిన 100 గ్రామాలను ఎంపిక చేసి అందరి సహాయ సహకారాలు, సమన్వయంతో అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లక్ష్యాలు, ఇందులో భాగస్వాములైన విద్యాసంస్థలు, కార్పొరేట్ కంపెనీల వివరాలను పవర్‌పాయింట్ ప్రదర్శన ద్వారా డార్విన్ విశదీకరించారు. కేఎల్‌యూ ఉపకులపతి డాక్టర్ ఎల్.ఎస్.ఎస్.రెడ్డి మాట్లాడుతూ సాంకేతిక విజ్ఞానాన్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తరించినప్పుడు మాత్రమే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రపంచం వేగంగా ముందుకు వెళ్తున్నా ఇంకా అనేక ప్రాంతాలు వెనుకబడి ఉండడం బాధాకరమన్నారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ఆచార్యులు టెర్రీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సదస్సుకు ముఖ్య అతిథిగా 31న చంద్రబాబు రాక

సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామీణ ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా జరుగనున్న సదస్సులో భాగంగా 31న నిర్వహించనున్న కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని సదస్సు కమిటీ చైర్మన్ డాక్టర్ కిషోర్‌బాబు తెలిపారు.

బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ ఇంటర్వ్యూల్లో అనర్హులకే అధికారులు పెద్దపీట వేశారు అనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అక్రమార్జన కోసం అడ్డదారులు తొక్కారని పలువురు అర్హులు విమర్శలు గుప్పిస్తున్నారు. మొదటి జాబితాల్లో అనర్హులుగా ప్రకటించి, తొలగించిన అభ్యర్థుల పేర్లను తిరిగి జాబితాలో చేర్చి బంధుప్రీతిని చాటుకోవడమే కాకుండా, ఇంటర్వ్యూలకు పంపడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం విజయవాడలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగాల ఎంపికకు నిర్వహించిన ఇంటర్వ్యూల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద ఇంటర్వ్యూలకు వచ్చిన అభ్యర్థులతో సందడి



బ్యాక్‌లాగ్‌లో అనర్హులకే ఆహ్వానం!?

సాక్షి, మచిలీపట్నం : జిల్లాలోని పలు శాఖల్లో ఖాళీగా ఉన్న గ్రూప్–4 బ్యాక్‌లాగ్ పోస్టుల(ఎస్సీ, ఎస్టీలకు) భర్తీకి ప్రభుత్వం ఈ ఏడాది జనవరిలో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో 6 కేటగిరీలుండగా.. (అంటే సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, ఫార్మసిస్ట్ తదితర) వందలాది మంది దరఖాస్తులు చేసుకున్నారు. అనంతరం వాటిని పరిశీలించిన అధికారులు నిబంధనల మేరకు సర్టిఫికెట్లు, ధ్రువీకరణ పత్రాలు సక్రమంగా సమర్పించలేదన్న కారణంతో కొందరిని తొలగించారు. ఒక్కో క్యాటగిరిలో (అంటే ఒక్కో ఉద్యోగానికి ఉదాహరణకు జూనియర్ అసిస్టెంట్) 60 మందిని అర్హులుగా ఎంపిక చేసి 360 మందికి సంబంధిన జాబితా ఇంటర్వ్యూలకు ఎంపిక చేశారు. ఇదంతో గతంలో జిల్లా కలెక్టర్‌గా బాబు.ఏ ఉన్న సమయంలో జరిగింది.

ఇక్కడే మొదలైన అసలు కథ..

కలెక్టర్ బాబు.ఏ బదిలీ కావడంతో ఇదే అదునుగా భావించిన వివిధ శాఖల్లోని అధికారులు కలెక్టరేట్‌లోని ఓ అధికారి సాయంతో జాబితాలో తమ పిల్లల పేర్లు నమోదు చేసి మరొక జాబితా రూపొందించారు. మొదటి జాబితాలో అనర్హులుగా ప్రకటించిన వారి పేర్లను ద్వితీయ జాబితాలో చేర్చారు.

- 'సాక్షి' చెప్పిందే నిజమైంది..
- అర్హుల జాబితాలో అనర్హుల పేర్లు.. వారికే ఇంటర్వ్యూలని ఆరోపణలు
- అక్రమాలకు కలెక్టరేట్ అధికారులు తెరతీశారని విమర్శలు
- ఆందోళనలో నిరుద్యోగులు

సాక్షి కథనాలతో వెలుగులోకి..

ఈ వ్యవహారంపై 'సాక్షి'లో 'అనర్హులకే బ్యాక్‌లాగ్' శీర్షికన కథనాలు ప్రచురితం కావడంతో తేరుకున్న అధికారులు తమ బండారం బయట పడుతుందని ఓ అధికారి సెలవుపై వెళ్లిన సందర్భాలు కూడా ఉన్నాయి. కథనాలకు స్పందించిన జేసీ గంధం చంద్రుడు సంబంధిత అధికారులను విజయవాడకు పిలిపించి తీవ్ర స్థాయిలో మందలించారు. 10 రోజుల్లో జాబితాలో దొర్లిన తప్పులను సవరించి అర్హులతో కూడిన మరో జాబితా రూపొందించి న్యాయం చేస్తామన్నారు. పది రోజుల పరిశీలన కాస్తా.. నెల రోజులు గడిచింది. విచారణలో అంతులేని జాప్యం చోటు చేసుకోవడంతో అసహనానికి గురైన అభ్యర్థులు మీకోసం తదితర మార్గాల ద్వారా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ లక్ష్మీకాంతం మూడు రోజుల్లో అభ్యర్థులను ఇంటర్వ్యూలకు పిలవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ద్వితీయ జాబితాలోనూ అక్రమాలే!

విచారణ పేరుతో కాలయాన చేసిన అధికారులు జాబితాను మరోమారు తారుమారు చేసినట్లు సమాచారం. కలెక్టర్ బాబు.ఏ బదిలీ అనంతరం రూపొందించిన జాబితాలో ఉన్న అనర్హుల పేర్లను ఏ మాత్రం తొలగించలేదు. పైగా వారినే మంగళవారం విజయవాడలోని సబ్ కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ఇంటర్వ్యూలకు ఆహ్వానించారు. నెల రోజుల పాటు కసరత్తు చేసిన జేసీకి ఒక అనర్హుడి పేరు కూడా కంట పడలేదా? ఒక వేళ పడినా ఎందుకు తొలగించలేదన్నది ప్రశ్నార్థకంగా మారింది.

పంతం నెగ్గించుకున్న అక్రమార్కులు

బ్యాక్‌లాగ్ ఉద్యోగాల ఎంపికలో అక్రమార్కులు పంతం నెగ్గించుకున్నట్లు తెలిసింది. మంగళవారం విజయవాడ కలెక్టరేట్‌లో అక్రమ మార్గం ద్వారా ఇంటర్వ్యూలకు హాజరైన వారు ఉద్యోగాలకు ఎంపికయ్యారని సమాచారం. నాటకీయ పరిణామాల్లో భాగంగా రాత్రి 7 గంటల సమయంలో ఉద్యోగాలకు ఎంపికైన వారి జాబితా ప్రకటించారు. రెండో జాబితాలో పేర్లు లేని వారివి సైతం ఇటీవల కొత్తగా జాబితాలో చోటు కల్పించి ఉద్యోగాలకు ఎంపిక చేయడంపై అర్హులు కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నారు. ఎస్టీ జనరల్‌లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం రద్దు చేశామని అధికారులు అంటున్నారు. మిగిలిన ఉద్యోగాలు భర్తీ చేసి ఈ ఉద్యోగం రద్దు చేయడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

- నెల రోజుల పాటు విచారణ నిర్వహించిన జేసీ అదే జాబితాలోని అభ్యర్థులను ఇంటర్వ్యూలకు ఆహ్వానించడం గమనార్హం.
- ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను గోప్యంగా ఉంచారు. పలుమార్లు అభ్యర్థులు ఫోన్లు చేసి విచారించినా 'మీ పేరు ఉంటే మీకు ఫోన్ వస్తుందని నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు.
- సాధారణంగా ఇంటర్వ్యూలున్నాయని పత్రికా ప్రకటన ఇస్తారు. కానీ ఈ సారి ఇవ్వలేదు. కనీసం కలెక్టరేట్‌లోని నోటీసు బోర్డులో కూడా పెట్టలేదు.

అనుమానాలను బలపరుస్తున్న అంశాలు..

- మంగళవారం విజయవాడలో నిర్వహించిన ఇంటర్వ్యూలకు రెండో సారి రూపొందించిన జాబితాలో పేర్లు లేని కొత్త అభ్యర్థులను పిలిచారు.
- ఎవరికీ అనుమానం కలగకుండా గ్రూప్–4కు రెండు నెలల తర్వాత విడుదలైన క్లాస్–డి(స్వీపర్, వాచ్‌మెన్) ఉద్యోగాల ఎంపికకు సైతం ఇదే రోజు ఇంటర్వ్యూలకు ఆహ్వానించారు.
- తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలు సృష్టించిన వారికి సైతం జాబితాలో చోటు కల్పించినట్లు సమాచారం.
- మిగిలిన ఉద్యోగాలకు మెరిట్‌ను ప్రాతిపదికగా తీసుకుని, ఫార్మసిస్ట్ పోస్టుకు మాత్రం యావరేజ్ కింద భర్తీ చేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఇదే విషయాన్ని ఓ అభ్యర్థి ప్రశ్నించడంతో 'ఎక్కువ మాట్లాడితే ఉద్యోగం కూడా రాదని.. ఇక్కడి నుంచి వెళ్లిపో అంటూ' పంపించేశారు.
- ఒక్కో ఉద్యోగానికి లక్షల్లో చేతులు మారినట్లు సమాచారం.

మిశ్రమ చేపల పెంపకమే లాభసాటి

- ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బాలకృష్ణ
- మత్స్యకారులకు ముగిసిన శిక్షణ తరగతులు

భవానీ ఐలాండ్ (తాడేపల్లి రూరల్) : బొచ్చె, రాగండి, మోసు చేపలను ఒకే చెరువులో పెంచడం వలన మిశ్రమసాగు జరిగి రైతులకు లాభాలు సమకూరతాయని ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బాలకృష్ణ సూచించారు. మూడు రోజులుగా మత్స్యకారులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు భవానీ ఐలాండ్‌లో మంగళవారం ముగిశాయి. బాలకృష్ణ కేజ్‌కల్చర్, పెన్‌కల్చర్‌పై మాట్లాడుతూ నాలుగు రోజుల చేప పిల్లలను పెంపకానికి తెచ్చినప్పుడు అవి 6 మి.మీ సైజు ఉంటాయని, 9 నెలలకు ఒక కేజీ సైజుకు ఈ పెరుగుతాయని చెప్పారు. చిన్న చేపపిల్లలను పెంచేటప్పుడు వాటికి ఆహారంగా తవుడు, చెక్క, వేరుశనగ వినియోగిస్తారని, చేపల పరిమాణం పెరిగిన తర్వాత నీటిలో వృక్షప్లవకాలు తిని జీవిస్తాయని తెలిపారు. మత్స్యకారులకు చేపల పెంపుదల, క్లీనింగ్‌పై శిక్షణ ఇచ్చారు. గుంటూరు జిల్లా మత్స్య శాఖ సహకార సంఘ, పోలకంపాడు ఫిషర్‌మెన్ కో–ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు నడకుదిటి శివయ్య, సైకం వెంకటనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే రుణాలను మత్స్యకారులు ఉపయోగించుకోవాలని కోరారు. డిప్యూటీ డైరెక్టర్ మోహనరావు, ఫిషరీస్ డెవలెప్‌మెంట్ ఆఫీసర్ నరసింహారావు, మత్స్య శాఖ సహాయ సంచాలకులు గాలిదేవుడు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బాలకృష్ణ

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 4 నీడల్లో రంగులలో ఉన్న కుందేలు నీడ ఏదో గుర్తించండి



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

car	h	o	m	e	a	b
lip	m	y	p	p	r	q
worm	r	o	i	a	s	y
yoyo	o	y	l	n	s	u
home	w	o	t	d	u	i
panda	c	a	r	a	e	f

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న వంకాయ, ఉల్లిగడ్డ, బీరకాయ దగ్గరికి బయటి నుంచి టమాటా వెళ్లాలి. వెళ్లే దారి చూపండి.



నాన్నా చెప్పవా?

పేరుపెట్టి పిలిస్తే పందులు స్పందిస్తాయా?



మనుషులను పక్కన పెడితే, మిగతా జంతువులలోకి చింపాంజీలు చాలా తెలివైనవి. ఇక ఆ తరువాత మూడు స్థానాలనూ వరుసగా డాల్ఫిన్లు, ఏనుగులు, పందులు ఆక్రమిస్తాయి. అంటే తెలివైన జంతువుల్లో పందులది నాలుగో స్థానమన్న మాట. మనం పెంచుకునే జంతువులకు గాని, మనకు తరచూ ఎదురయ్యే జంతువులకిగానీ మనం ఏదన్నా పేరు పెట్టి పిలవడం మొదలుపెడితే దానిని అర్థం చేసుకోడానికి, అంటే అది 'తన పేరే' అని తెలుసుకోవడానికి ఒక్కో జంతువుకీ ఒక్కో సమయం పడుతుంది. ఆవులు, గేదెలు, మేకలు, ఎలుకలు, కుక్కలు, పిల్లులు, గుర్రాల వంటి ఎన్నో జంతువులు ...మనమేదైనా పేరు పెట్టి పిలిస్తే చక్కగా స్పందిస్తాయి. ఆఖరికి కొన్ని పక్షులు కూడా తమకుపెట్టిన పేరుని అర్థం చేసుకోగల్గుతాయి. అయితే దీనిని గుర్తించడానికి కొన్ని జంతువులు కేవలం కొన్ని వారాల సమయమే తీసుకుంటే మరికొన్ని జంతువులు కొన్ని నెలల సమయాన్ని తీసుకుంటాయి. అంతే తేడా. మనం పెంచుకునే పందికి గాని, రోజూ మన ఇంటి ముందు నుంచి పోయే పందికిగాని ఓ పేరుని పెట్టి పిలవడం మొదలు పెడితే కేవలం రెండు–మూడు వారాలలోనే దానికి ఆ విషయం అర్థమవుతుంది. మన పిలుపుకి, మాటలకి తగినట్లుగా అది స్పందించడం కూడా మొదలుపెడుతుంది. కుక్కలు తమ 'పేరుని' గుర్తించడానికి సాధారణంగా నెల రోజులకుపైగా సమయాన్ని తీసుకుంటాయి. వాటితో పోలిస్తే ఈ విషయంలో పందులు చాలా తెలివైనవని చెప్పవచ్చు. అన్నట్లు మనుషులకు ఎంతో అవసరమైన ఇన్సులిన్‌తో సహా, 40 రకాలకు పైగా మందుల తయారీకి పందులు ఉపయోగపడుతున్నాయి. ఆఖరికి, పాడైన మనిషి గుండె తాలూకు కవాటాలకు బదులుగా పందుల గుండె కవాటాలను అమర్చేందుకూ వీలవుతుంది.

మీకు తెలుసా?



మోటార్ సైకిల్ హెల్మెట్‌ను ఒక న్యూరోసర్జన్ కనుగొన్నాడు



ఇండోనేషియాలో నీలిరంగు లావాను వెదజల్లే అగ్నిపర్వతం ఉంది

హోండా 1949లో తన మొదటి మోటార్ సైకిల్‌ను ఉత్పత్తి చేసింది. 15 సంవత్సరాలకే ఉత్పత్తుల్లో ప్రపంచ నెం.1 స్థాయికి చేరుకుంది




కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి





కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో ఒకేలా ఉన్న రెండు బొమ్మలను కనుక్కోండి.




రంగులు వేయండి





కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



కృష్ణాజిల్లా | బుధవారం | ఆగస్టు | 30 | 2017 సాక్షి

భూ సేకరణ పేరుతో భయపెడతారా..

- చట్టాలను ఉల్లంఘించి రైతులను ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందని మండిపాటు
- ఎట్టి పరిస్థితుల్లోనూ భూములను వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- నిడమర్రు భూ సేకరణ సదస్సును బహిష్కరించిన రైతులు

నిడమర్రు (మంగళగిరి) : ప్రభుత్వం భూ సేకరణ పేరుతో తమను భయపెట్టడం సమంజసం కాదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని నిడమర్రు గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం సీఆర్‌డీఏ అధికారులు ఈపీటీఆర్‌ఐ (ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) ఆధ్వర్యంలో భూ సేకరణపై అభ్యంతరాల కొరకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు.

రాజధాని నిర్మాణానికి తాము అడ్డుపడడం లేదని, ఇప్పటికే తీసుకున్న వేలాది ఎకరాల్లో ఎలాంటి నిర్మాణం చేయని ప్రభుత్వం భూ సేకరణ పేరుతో మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేయడం ఏమిటని ప్రశ్నించారు. చట్టాలను పరిగణనలోకి తీసుకోకుండా ఇష్టానుసారం వ్యవహరిస్తూ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతోందన్నారు. అసలు భూముల ధరలు కోట్లలో ఉందని.. సాక్షాత్తూ రైతుల నుంచి తీసుకున్న భూములను సర్కారు నాలుగు కోట్లకు విక్రయిస్తూ మాకు పరిహారంగా రూ.12 లక్షలు విలువగా ఎలా నిర్ధేశించారని ధ్వజమెత్తారు. భూ సమీకరణకు ప్రభుత్వం ముందుకు వచ్చినప్పుడే తమ గ్రామం మొత్తం భూములలో బహుళ పంటలు పండడంతో పాటు చుట్టుపక్కల పది గ్రామాల ప్రజలకు ఉపాధి కల్పిస్తున్నామని గుర్తు చేశారు.

అలాంటి సారవంతమైన భూములను తాము వదులుకోలేమని స్పష్టం చేయడంతో పాటు పంచాయతీ తీర్మానాలు మూడు సార్లు, గ్రామ సభ తీర్మానం ఒక సారి చేసి మండలంలో సైతం తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపామని చెప్పారు. ఆ తీర్మానాలకు విలువ ఇవ్వకుండా అధికారులు మాత్రం సమావేశాలు ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు. లేదా స్థానిక ప్రజా ప్రతినిధుల తీర్మానాలు చెల్లవని ప్రభుత్వం ఏమైనా జీవో జారీ చేసిందా అని నిలదీశారు.

గ్రామంలో భూ సేకరణను 84 శాతం మంది రైతులు వ్యతిరేకించారని చెబుతూ మరలా సేకరణ అంటూ సమావేశాలు ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని వారు ప్రశ్నించారు. ఇప్పటికే తామంతా కోర్టును ఆశ్రయించి దాని ద్వారా న్యాయం పొంది వ్యవసాయం చేసుకుంటున్నామని చెప్పారు. ప్రభుత్వ కుట్రలకు భయపడే ప్రసక్తే లేదని, సెంటు భూమిని కూడా వదులుకోబోమని రైతులు తేల్చి చెప్పారు. సమావేశంలో పాల్గొన్న రైతుల అభిప్రాయాలు వారి మాటల్లోనే....

భూ సేకరణపై జరిగిన సమావేశాన్ని బహిష్కరించి వెనుతిరిగిన రైతులు



ఎలాగైనా అడ్డుకుంటాం..



ప్రభుత్వం చట్టాలను ఉల్లంఘించి భూ సేకరణ చేయడానికి ప్రయత్నించడాన్ని ఎలాగైనా అడ్డుకుంటాం. గ్రామంలో సర్వే నిర్వహించకుండానే సర్వే చేసినట్లు చెప్పడం సరికాదు. వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న భూములను వదులుకోవడానికి సిద్ధంగా లేం. 84 శాతం గ్రామ ప్రజలు సేకరణను వ్యతిరేకించినా మరలా సమావేశాలు నిర్వహించడం ఏంటి. – మండెపూడి మణెమ్మ, సర్పంచ్, నిడమర్రు

బెదిరించినా, బుజ్జగించినా..



భూ సమీకరణ సమయంలో మంత్రులు, అధికారులు ఎన్ని బెదిరింపులు చేసినా, బుజ్జగించినా గ్రామంలో భూములను ఇవ్వకుండా వ్యవసాయం చేసుకుంటున్నాం. ఎమ్మెల్యే ఆర్కే అండతో కోర్టును ఆశ్రయించి భూములను కాపాడుకున్నాం. భూములు ఇచ్చిన రైతులకు సర్కారు ఇచ్చిన హామీలే నెరవేర్చలేదు. మేమెందుకు భూములు ఇస్తాం. – కొదమగొండ్ల నాగరత్నం, ఎంపీటీసీ, నిడమర్రు

సర్వే నివేదికలు ఏవీ..



చట్టాలను, తీర్మానాలను ఉల్లంఘిస్తూ రైతుల భూములను లాక్కునేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుని తీరుతాం. కాల పరిమితి ముగిసిన నివేదికలను ఎలా పరిగణనలోకి తీసుకుంటారు. సర్వే చేసిన నివేదికను రైతులకు ఇంటింటికి తిరిగి పంచకుండా ఇప్పటికిప్పుడు సమావేశంలో అందజేస్తే వారు ఎలా చదువుతారు. ఎలా అభిప్రాయాలు వెల్లడిస్తారు. – జంగా నాగిరెడ్డి, రైతు

కోటిన్నర ధర పలుకుతోంది..



గ్రామంలో ఎకరా భూమి బహిరంగ మార్కెట్‌లో కోటిన్నరకు పైగా ధర పలుకుతుంటే రూ.12 లక్షలు అని ఎలా నిర్ణయిస్తారు. గ్రామంలో రూ.12 లక్షలకు సెంటు భూమి కూడా దొరకదు. అలాంటి వంద సెంట్లను రూ.12 లక్షలు విలువ కట్టడమేంటి. రైతుల నుంచి తీసుకున్న భూమిని ప్రభుత్వం కోట్లాది రూపాయలకు ప్రవేటు సంస్థలకు కట్టబెడుతోంది. రైతులకు మాత్రం ముష్టి వేస్తారా. – ఉయ్యూరు శివారెడ్డి, రైతు

దసరా భక్తులకు ఇబ్బంది కలగనీయొద్దు..

విజయవాడ మేయర్ శ్రీధర్ సూచన

విజయవాడ సెంట్రల్ : దసరా ఉత్సవాలను పురస్కరించుకొని వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కనకదుర్గ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు చేయాలని మేయర్ కోనేరు శ్రీధర్ సూచించారు. ఇంజినీరింగ్ అధికారులతో కలిసి మంగళవారం ఆయన నిర్మాణ పనుల్ని పరిశీలించారు. బొడ్డు బొమ్మ సెంటర్లో కల్వర్టును సాధ్యమైనంత త్వరలో నిర్మించి మట్టి దిబ్బల్ని సరి చేయాలన్నారు. భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. హెడ్ వాటర్ వర్క్స్ పరిసర ప్రాంతాల్లో నిర్మించిన డ్రెయిన్లను పరిశీలించారు. ఎక్కడా మురుగునీరు మేట వేయకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్ఈ పి.ఆదిశేషు, ఈఈ కె.కోటేశ్వరరావు, 25, 33 డివిజన్ల కార్పొరేటర్లు ఉమ్మడి వెంకటేశ్వరరావు, వి.హరినాథస్వామి, సోమా కన్‌స్ట్రక్షన్స్ కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ మాస్టర్ హోదా పొందిన ధూళిపాళ్ల బాలచంద్ర



విజయవాడ స్పోర్ట్స్ : చెస్‌లో ఇంటర్నేషనల్ మాస్టర్ హోదాను ధూళిపాళ్ల బాలచంద్ర ప్రసాద్ సాధించాడు. స్పెయిన్‌లో జరిగిన టోర్నీలో ఇంటర్నేషనల్ మాస్టర్ హోదాకు సంబంధించి ఫైనల్ నార్మ్‌ను సాధించాడు. స్పెయిన్ నుంచి మంగళవారం నగరానికి చేరుకున్న బాలచంద్ర ప్రసాద్‌కు ఏపీ చెస్ అసోసియేషన్ కార్యదర్శి డి.శ్రీహరి, గ్రాండ్ మాస్టర్ ఎంఆర్ లలిత్‌బాబు, గ్లోబల్ చెస్ అకాడమీ కార్యదర్శి ఎస్‌కే ఖాసీం, చైతన్య, క్రీడాకారులు తదితరులు అభినందనలు తెలిపారు. గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన ధూళిపాళ్ల బాలచంద్రప్రసాద్‌కు ప్రముఖ చెస్ శిక్షకుడు జి.మురళీ కృష్ణ కోచ్‌గా వ్యవహరించారు.

మా స్థలాలకు ప్రత్యామ్నాయం చూపండి..

భూ సేకరణలో భూములు కోల్పోయిన స్థల యజమానుల వేడుకోలు

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్) : భూ సేకరణలో ఇళ్లు, ఇళ్ల స్థలాలు కోల్పోతున్న తమకు గ్రామంలోనే ప్రత్యామ్నాయం చూపాలని మంగళగిరి మండలం నవులూరు గ్రామానికి చెందిన స్థల యజమానులు మీడియా ఎదుట తమ గోడు వెళ్లబోసుకున్నారు. నవులూరు గ్రామంలో ఇళ్లు, ఇళ్ల స్థలాలు కోల్పోతున్న యజమానులు ప్రెస్ క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్థల యజమాని రామకృష్ణ మాట్లాడుతూ 1979లో నవులూరులోని పుట్టతోట వెనుక ఉన్న సర్వే నెం.64, 65 ఏబీ, 65బీలలో 5.40 ఎకరాల స్థలం కొనుగోలు చేసి ప్లాట్లుగా విభజించినట్లు చెప్పారు. గ్రామ లెక్కల రికార్డులను పరిశీలించి పట్టా భూములనే కొనుగోలు చేశామన్నారు. నవులూరు పంచాయతీ గతంలోనే లే అవుట్ అప్రూవ్ చేసిందని తెలిపారు. ఈ క్రమంలో 1986లో ఆ భూమిని వీజీటీఎం ఉడా భూ సేకరణలో భాగంగా తీసుకుందన్నారు. దీనికి సంబంధించిన అవార్డు మొత్తాన్ని తాము తీసుకోకుండా నిరాకరించామని వివరించారు. అధికారులు మాత్రం ఆ మొత్తాన్ని కోర్టులో తమ పేరిట డిపాజిట్ చేసినట్లు చెబుతున్నారన్నారు. తాము అవార్డు మొత్తాన్ని తీసుకోబోమని, సీఆర్‌డీఏ అధికారులు, సీఎం స్పందించి స్థలానికి బదులు గ్రామంలోనే మరోచోట ప్రత్యామ్నాయం చూపాలని వేడుకున్నారు. మరో యజమాని హనుమంతరావు మాట్లాడుతూ తాము కొనుగోలు చేసిన స్థలాన్ని ఉడా సేకరించి అమరావతి టౌన్ షిప్‌కు కేటాయించిందన్నారు. ప్లాట్లు ముప్పై ఏళ్ల కిందటే అభివృద్ధి చేసినట్లు సీఆర్‌డీఏ అధికారులు చెబుతున్నారని, వాస్తవానికి అక్కడ ఎటువంటి అభివృద్ధి జరగలేదని తెలిపారు. ఉడా భూసేకరణ జరిపినందున తామేమీ చేయలేమని అధికారులు తేల్చి చెప్పారన్నారు. ఈ విషయంలో సీఎం చంద్రబాబు జోక్యం చేసుకుని తమకు గ్రామంలోనే ప్రత్యామ్నాయ స్థలం చూపాలని కోరారు. అంతా సామాన్య, మధ్య తరగతికి చెందిన వారమని, తమ గోడు ఆలకించాలని వేడుకున్నారు. ఈ సమావేశంలో స్థల యజమానులు సాంబశివశాస్త్రి,, జీ. లీల, వి. విజయలక్ష్మి, లక్ష్మీఅన్నపూర్ణ, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నవులూరుకు చెందిన స్థల యజమానులు

ముగిసిన ఎడ్ల పోటీలు

ప్రత్తిపాడు : నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో ఈనెల 25వ తేదీ నుంచి జరుగుతున్న ఎన్టీఆర్ మెమోరియల్ రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి గిత్తల బండ లాగుడు ప్రదర్శన పోటీలు మంగళవారం ముగిశాయి. చివరి రోజు

సత్తాచాటిన కృష్ణా జిల్లా గిత్తలు

సీనియర్స్ విభాగంలో వివిధ జిల్లాల నుంచి 11 జతల గిత్తలు పోటీల్లో పాల్గొన్నాయి.

సీనియర్స్ విభాగంలో విజేతలు..

కృష్ణా జిల్లా పెనమలూరు మండలం యనమలకుదురు గ్రామానికి చెందిన అనంతనేని శ్రీకావ్య, శ్రీమధులకు చెందిన గిత్తలు 2,711.4 అడుగులు లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. గుంటూరు జిల్లా రాజుపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన మర్రి సుందరరామిరెడ్డి గిత్తలు 2,700 అడుగులు లాగి ద్వితీయ స్థానాన్ని, కృష్ణా జిల్లా పెనమలూరు మండలం యనమదలకుదురు గ్రామానికి చెందిన అనంతనేని శ్రీకావ్య, శ్రీమధు (ఒక గిత్త), కృష్ణా జిల్లా తోటవల్లూరు మండలం కల్లంవారిపాలెంకు చెందిన బుద్ధి గాంధరహాసరెడ్డి (ఒక గిత్త) ల జోడీ 2,416 అడుగులు లాగి తృతీయ స్థానాన్ని గెలుచుకున్నాయి. అలాగే, కృష్ణా జిల్లా ఘంటసాలకు చెందిన బొర్రపాటి నవనీత్‌కృష్ణచౌదరి గిత్తలు 2,403.7 అడుగులు లాగి నాల్గవ స్థానాన్ని, గుంటూరు జిల్లా రాజుపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన శామనపూడి శివారెడ్డి గిత్తలు 2,400 అడుగులు లాగి ఐదవ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. కాగా, కృష్ణా జిల్లా మోపిదేవి మండలం బొబ్బర్లంక గ్రామానికి చెందిన కోనేరు నిరూప్‌బాబు గిత్తలు 2,270 అడుగులు లాగి ఆరవ స్థానంలో నిలిచాయి. విజేతలకు స్థానిక ఎమ్మెల్యే రావెల కిషోర్ బాబు బహుమతులను ప్రదానం చేశారు.



సీనియర్స్ విభాగంలో బండ లాగుతున్న కృష్ణా జిల్లా గిత్తలు

ఎలుకలను నిర్మూలించకుంటే అపార నష్టం

గుడ్లవల్లేరు (గుడివాడ) : వారి సాగు ఆరంభం నుంచి కోత దశ వరకు పైరుపై ఎలుకలు దాడి చేస్తాయి. వీటిని సకాలంలో నిర్మూలించకుంటే అపార నష్టం తప్పదు. రైతులు ప్రతి పంట కాలంలో ఎలుకల నివారణ చేస్తున్నప్పటికీ వాటిని సమర్థంగా నివారించలేకపోతున్నారు. ఇందుకు కారణాలు చాలా ఉన్నాయి. ఈ విషయాలపై మచిలీపట్నం జిల్లా ఏరువాక కేంద్ర కీటక శాస్త్రవేత్త డాక్టర్ కె.వసంతభాను ఇస్తున్న సలహాలు ఇవి...



ఎలుకలు కొట్టిన పొలం



వివరిస్తున్న డాక్టర్ వసంతభాను

ఎలుకలను నిర్మూలించకపోవడానికి కారణాలు ఇవీ..

- రైతులందరూ కలిసి ఒకేసారి సకాలంలో ఎలుకల నివారణ చర్యలు చేపట్టకపోవడం.
- సరైన మోతాదుల్లో విషపు ఎరలను తయారు చేయకపోవడం.
- పంటకు నష్టం కలిగించే ఎలుక జాతులను గుర్తించకపోవడం.
- ఎలుకల ప్రవర్తన, ప్రత్యుత్పత్తిపై రైతులకు సరైన అవగాహన లేకపోవడం.
- ముందు జాగ్రత్త చర్యలు చేపట్టక పోవడం.
- ఎర మందులను సరైన ప్రదేశాల్లో పెట్టకపోవటం.

సేద్య పద్ధతులివి...

వరినాము పెరిగి ఎలుకలకు ఆహారం లభ్యం కాకుండా దుక్కుల సమయంలో లోతుగా దున్నాలి. పొలం, గట్లపై కలుపు మొక్కలు లేకుండా చూడాలి. దీని వల్ల ఎలుకలకు ప్రత్యామ్నాయ ఆహారం దొరకదు. సాధ్యమైనంత వరకు పొలంలో గట్ల సంఖ్య, పరిమాణాన్ని తగ్గిస్తే ఎలుకలు బొరియలు పెట్టే ప్రాంతం తగ్గి వాటి సాంద్రత తగ్గుతుంది. ఒక ఆయుకట్టు ప్రాంతంలోని రైతులందరూ ఒకే సమయంలో సాగు పనులు చేపడితే ఎలుకల ప్రత్యుత్పత్తి కాలం తగ్గుతుంది.

ఎలుకల నివారణ పద్ధతులు ఇవి...

ఏవో ఒక పద్ధతి ద్వారా ఎలుకలను నివారించలేం. అందుబాటులో ఉన్న అన్ని పద్ధతులను సమగ్రంగా, సామూహికంగా రైతులందరూ ఆచరిస్తేనే ఎలుకలను అరికట్టకట్టవచ్చు.

ఎలుకల నివారణ ఇలా...

- ఎర బుట్టలను ఉపయోగించి ఎలుకలను నివారించుకోవచ్చు.
- ఎలుకల బొరియల్లో పొగ పెట్టడం ద్వారా వాటితో పాటు వాటి సంతతిని కూడా నివారించవచ్చు.
- రసాయన పద్ధతుల్లో బ్రోమడయోలోన్, జింక్ ఫాస్ఫైడ్ ఏదో ఒక దానితో విషపు ఎరను తయారు చేసుకుని, దాని సాయంతో ఎలుకలను నిర్మూలించాలి.
- ఎలుక కన్నాలను గుర్తించి వాటిలో బ్రోమడయోలోన్ బెయిటింగ్‌తో చేసిన విషపు ఎరలను పొట్లాలుగా చేసి ఉంచాలి.
- గ్రామస్తులందరూ ఒకే సారి ఈ విధానం ఆచరిస్తే సత్ఫలితాలను పొందవచ్చు.
- విషపు ఎరను ఎలుక కన్నాల్లో కాకుండా (బెయిట్ స్టేషన్స్)ఎర స్థావరాల్లో పెట్టి నిర్మూలించొచ్చు.
- పంట కాలమంతా ఎలుకల నివారణ విషపు ఎరల పెట్టే పద్ధతిలో ఎలుకలను క్రమక్రమంగా నిర్మూలించొచ్చు.
- ఈ విధానంలో బ్రోమడయోలోన్ వంటి యాంటికోయాగ్యులాంట్ మందు, ఎర పదార్థం, విషపు ఎరను పెట్టడానికి అనువుగా ఒక ఎర కేంద్రం(బెయిట్ హూల్డర్)ను ఎంచుకోవాలి.
- 96 పాళ్ల నూకలు, 2 పాళ్ల నూనె, 2 పాళ్ల బ్రోమడయోలోన్ కలిపిన ఎరను కొబ్బరి చిప్పలు, వెదురు బొంగులు, మట్టి కుండలు లేదా అరటి డొప్పల్లో ఉంచి కర్రల సాయంతో హెక్టారుకు ఐదు చోట్ల ఉంచాలి.
- వారానికి 2 సార్లు ఈ ఎర కేంద్రాలను తనిఖీ చేయాలి. ఖాళీగా ఉన్న కేంద్రాలను మళ్లీ విషపు ఎరతో నింపుతూ ఉండాలి.

ఎర స్థావరాల ద్వారా ఎలుకల నివారణ ఇలా...



- బ్రోమడయోలోన్ వంటి యాంటీ కోయాగ్యులాంట్ మందులను తప్ప త్వరితంగా పని చేసే జింక్ ఫాస్ఫైడ్ వంటి మందులను వాడరాదు.
- నాటిన రెండు వారాల తర్వాత నుంచి పంట కోతకు వచ్చే వరకు ఎర స్థావరాలను గమనించుకోవాలి.
- ఎర స్థావరాల్లోని విషపు ఎరను పక్షులు, పెంపుడు జంతువులు తినకుండా జాగ్రత్త పడాలి. అవి వర్షానికి తడవకుండా చూడాలి.
- బూజు పట్టిన, తడిసిన విషపు ఎరలను తొలగించి మరల నింపాలి.
- కొన్ని ఎర స్థావరాలను స్థిరంగా ఉంచాలి. మిగిలిన వాటిని అవసరాన్ని బట్టి మార్చుకోవాలి. బ్రోమడయోలోన్ వంటి యాంటీకోయాగ్యులాంట్ మందుల వలన ఎలుకల్లో తీవ్ర రక్తస్రావం జరిగి అవి రక్తహీనతతో కదలలేక కన్నాల్లోనే చనిపోతాయి.

పీతల సాగు ప్రోత్సాహానికి చర్యలు



కమ్మనమోలలో సాగుచేస్తున్న పీతలను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

- సాంకేతిక పరిజ్ఞానం, మార్కెట్ సౌకర్యం కల్పిస్తాం
- కలెక్టర్ లక్ష్మీకాంతం

నాగాయలంక (అవనిగడ్డ) :

ఆక్వా రైతులకు మరింత ఆదాయాన్ని సమకూర్చే లక్ష్యంతో పీతల సాగును ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ లక్ష్మీకాంతం తెలిపారు. మండలంలోని కమ్మనమోలలో పీతలు (సిల్లాసెరేట) సాగును కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందర్ బన్స్, ఒడిశా ప్రాంతంలో పీతల సాగు వల్ల అక్కడి రైతులు అధిక ఆదాయం పొందుతున్నారని తెలిపారు. జిల్లాలోనూ సాగు చేపట్టేందుకు మత్స్యశాఖ ద్వారా రైతులకు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. స్పైరులైన్ కల్చర్ (ఒక రకమైన నాచు) ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని చెప్పారు. ఎకరం పొలంలో దీనిని సాగుచేసుకుని మంచి లాభాలు పొందవచ్చన్నారు. హెచ్‌డీపీఈ బాక్సుల ద్వారా పీతల సాగు చేయవచ్చన్నారు. ఎకరాకు రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల ఆదాయం వచ్చే పీతల సాగును రైతులు చేపట్టాలని సూచించారు. పీతల సాగుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ప్రత్యేక శిక్షణ, ల్యాబ్‌లు ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. పీతల సాగుపై 35 మంది మల్టీపర్పస్ ఎక్స్‌టెన్షన్ అసిస్టెంట్లకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సంగమేశ్వరం నుంచి తీరం రోడ్డు వరకూ రహదారి అభివృద్ధికి రిజర్వ్ ఫారెస్ట్ అనుమతి తీసుకుంటామని వివరించారు. కమ్మనమోలలో తాగునీటి చెరువు పెన్సింగ్‌కు చర్యలు చేపడతామన్నారు. కమ్మనమోల-సంగమేశ్వరం కాలువ ఆధునికీకరణకు అంచనాలు రూపొందించి తనకు పంపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సాయిబాబు, జెడ్పీటీసీ సభ్యుడు కన్నా నాగరాజు, ఎంపీపీ సజ్జా గోపాలకృష్ణ, సర్పంచ్ కొక్కిలిగడ్డ వెంకటాద్రి, తహసీల్దార్ నరసింహారావు, మత్స్యశాఖ జేడీ యాకూబ్‌బాషా, ఏడీలు సురేష్, రాఘవరెడ్డితో పాటు పలుశాఖల అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉద్యమాల అణచివేతకు నిరసనగా 2, 3 తేదీల్లో సదస్సు

పౌరహక్కుల సంఘం

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్) : ప్రజాఉద్యమాలపై ప్రభుత్వ అణచివేతకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 2, 3 తేదీల్లో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అఖిల భారత సదస్సు నిర్వహిస్తున్నట్లు పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు టి.ఆంజనేయులు తెలిపారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మంగళవారం సదస్సు వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజాస్వామిక హక్కుల సమన్వయ సంస్థ (సీడీఆర్ఓ), పౌరహక్కుల సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్న సదస్సులో భాగంగా తొలిరోజు 'ఆదివాసీ మహిళలపై రాజ్యహింస' అంశంపై పౌరహక్కుల ఉద్యమకారి సోనీసోరీ, 'ప్రజాఉద్యమాలపై అణచివేత న్యాయవ్యవస్థ' అంశంపై క్రాంతి చైతన్య, 'జాతీయ ఉద్యమాలు- రాజ్యం అణచివేత' అంశంపై గౌతం నవలాఖి, 'హక్కుల ఉద్యమకారులపై ప్రభుత్వ అణచివేత' బాలా భాటియా ప్రసంగిస్తారని పేర్కొన్నారు. 3వ తేదీన 'పత్రికా స్వేచ్ఛ- రాజ్యవిధానం' అంశంపై మాలిని సుబ్రహ్మణ్యం, 'పౌరప్రజాస్వామిక హక్కుల ఉద్యమాలు- కార్యచరణ' అంశంపై హరగోపాల్ ప్రసంగిస్తారన్నారు. అదే రోజు బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ విరుద్ధంగా, చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. బాక్సైట్ తవ్వకాలు సాగిస్తూ ఆదివాసీలను పూర్తిగా అణచివేస్తున్నారన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన తెలిపే అవకాశం ప్రభుత్వాలు ఇవ్వడం లేదన్నారు. దుర్మార్గ పాలన సాగిస్తూ హక్కులను కాలరాస్తున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా భావ ప్రకటన స్వేచ్ఛపై దాడి ముమ్మరమైందన్నారు. బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ అణచివేతకు నిరసనగా సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీధర్, కార్యవర్గ సభ్యులు విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న పౌరహక్కుల నేతలు

జిల్లాలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు

మొత్తం 229 కేసులు నమోదు

కోనేరుసెంటర్ (మచిలీపట్నం) : జిల్లాలో నిబంధనలను అతిక్రమించి వాహనాలు నడిపే వ్యక్తులపై పోలీసులు చర్యలు చేపట్టారు. ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా 229 కేసులు నమోదు నమోదు చేశారు. పరిమితికి మించిన లోడుతో వెళుతున్న 62 వాహనాలను గుర్తించి, రూ.10 వేల జరిమానా విధించారు. మితిమీ రిన వేగంతో వెళ్తున్న ఎనిమిది మంది నుంచి రూ.1900 ఫైన్ వసూలుచేశారు. ద్విచక్ర వాహనాలపై పరిమితికి మించి వెళ్తున్న 37 మందిపై కేసులు నమోదు చేసి రూ.7,100 వసూలు చేశారు. పత్రాలు సక్రమంగా లేని వాహనాలకు 44 వాహనాలకు సంబం ధించి కేసులు నమోదు చేసి రూ.6,100, హెల్మెట్‌లు, సీటుబెల్టులు ధరించకుండా వాహనాలు నడుపుతున్న 28 మందిపై కేసులు నమోదు చేసి 3,400లను జరిమానా విధించారు. మొత్తం 229 మంది వాహనదారులకు రూ.34,200లను జరిమానాలు విధించారు. డ్రంకెన్ డ్రైవ్ కేసులకు సంబంధించి 50 మందిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. వారిలో ముగ్గురికి కోర్టు వారం రోజుల జైలు శిక్ష విధించింది. వాహనచోదకులు నిబంధనలు పాటించని పక్షంలో చర్యలు తప్పవని ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి హెచ్చరించారు.



బందరులో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్న పోలీసులు

■ రెపరెపలాడిన భారీ జాతీయ జెండా



జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని అవనిగడ్డ డిగ్రీ కళాశాల మైదానంలో భారీ జాతీయ జెండాను ఎగురవేశారు. చల్లపల్లి సబ్ జోన్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఏర్పాటు చేసిన 50 అడుగుల భారీ జాతీయ పతాకాన్ని అసెంబ్లీ డెప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, క్రీడలు, యోగా రాష్ట్ర కో–ఆర్డినేటర్ రవీంద్ర నాథ్ ఆవిష్కరించారు. ఈ భారీ జాతీయ జెండా మైదానంలో రెపరెపలాడుతుండగా యువకులు, విద్యార్థులు సెల్యూట్ చేసి తమ దేశభక్తిని చాటుకున్నారు.

– అవనిగడ్డ

ఎస్‌జీఎఫ్ బాస్కెట్‌బాల్ జట్లు ఇవే..

నూజివీడు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యాన పట్టణంలోని విక్టోరియా పురమందిరంలో బాస్కెట్‌బాల్ అండర్–14, అండర్–17 బాలబాలికల జిల్లా జట్లను మంగళవారం ఎంపిక చేశారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కె.శకుంతలాదేవి, కోచ్ వాకా నాగరాజు, పలువురు పీఈటీల సారథ్యంలో సెలెక్షన్ ట్రయల్స్ నిర్వహించారు. ఎంపిక చేసిన జట్లు గుంటూరులో నిర్వహించే అండర్–14 పోటీల్లో, నూజివీడులో జరిగే అండర్–17 పోటీల్లో జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తాయి.



అండర్ -17 బాస్కెట్‌బాల్ జల్లా బాలికల జట్టు

అండర్–14 బాలుర జట్టు : కె.ఉదయకిరణ్, ఎన్‌వీఎన్ శశాంక్, ఎ.సాయిరామ్, వి.రాహుల్, పి.శ్రీరామ్, షేక్ నాగూర్‌షరీఫ్, డి.సతీష్, పి.నజీర్ ఖాన్, వై.సూర్యప్రవీణ్, షేక్ షెహన్‌షా, ఎం.రాజేష్(నూజివీడు), జి.సూర్యతేజ, ఎం.సాత్విక్(విజయవాడ), ఎ.సాకేత్, పి.చరణ్(గుడివాడ), ఎ.కుషాగ్ర(గూడవల్లి), ఎస్.తిరుమలరావు(చంద్రాల).

అండర్–14 బాలికల జట్టు : షేక్ ఫర్హీన్‌ఫరాజ్, గుమ్మలవరపు భువనేశ్వరి, సయ్యద్ జీనత్ హున్నీసా, పామర్తి చందన, వేమూరి లక్ష్మీసాయి గీతిక, చిట్టి సుశీల, సీరపు పద్మిని, దూళ్లిపూడి గౌరీసాయి మేఘన, గుమ్మలవరపు జ్యోతి(నూజివీడు), రెబ్బా అనుహ్య(విజయవాడ), గణపతిరాజు శ్రీసాయి అనన్య(గుడివాడ), గోళ్ల నిరీషా, మూడుముంతల ఉదయభాను(చంద్రాల), శ్రీకాకుళపు గ్రేసీ (విస్సన్నపేట), అల్లు సాహిత్య, గంగిరెడ్ల శ్రీలాస్య, కంచర్ల శ్రావణి (గొల్లపూడి).

అండర్–17బాలుర జట్టు : జి.నాగసందీప్, ప్రణవ్ శ్రీహాస్, కె.శ్యామ్‌సుందర్, డి.దుర్గారావు, జి.నాగ వెంకట ఈశ్వరరావు, డి.సాయిపవన్, ఇ.సంజయ్‌కుమార్, ఎ.సందీప్, ఎం.వర్షిత్, ఎస్‌కే ఏకేఎం నవాజ్, ఎ.వంశీ(నూజివీడు), డి.ఈశ్వర్‌భవానీకుమార్, ఆర్.విజయ్‌శెట్టి(విజయవాడ), వి.జాన్‌హాస్రీ(గుడివాడ), షేక్ సైపుల్లా(ఆగిరిపల్లి), దీపక్‌కిషోర్, కమల నాయర్(గూడవల్లి).

అండర్–17 బాలికల జట్టు : వాకా సాత్విక, బోను వెన్నెల, షేక్ ఉర్ఫాఫరోజ్, మామిడి సౌజన్య, బండి హడస్సా, షేక్ మైమునీసా(నూజివీడు), నందిగామ థెరిస్సా, తోటపల్లి మోహన ఐశ్వర్య(విజయవాడ), జాస్తి తన్వీ, పొన్నం భువనేశ్వరి(ఆగిరిపల్లి), గోళ్ల శైలజ, మరీదు ప్రసన్న(చంద్రాల), మొలుగుమాటి నిఖిత (విస్సన్నపేట), చుండూరి రాణి, కండవల్లి శిరీషా(రమణక్కపేట), రుద్రపాక రక్షిత(గొల్లపల్లి), తోట ఆదిలక్ష్మి(ఈదులగూడెం).

సెపక్‌తక్రా చాంప్స్ తమిళనాడు, తెలంగాణ

విజయవాడ స్పోర్ట్స్ : నగరంలోని దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న 5వ సౌత్‌జోన్ సెపక్ తక్రా టీమ్ చాంపియన్‌షిప్‌ను పురుషుల విభాగంలో తమిళనాడు, మహిళల విభాగంలో తెలంగాణ జట్లు కైవసం చేసుకున్నాయి. పురుషుల విభాగంలో ఆంధ్రప్రదేశ్ జట్టు ద్వితీయ స్థానం, కేరళ, గోవా జట్లు సంయుక్తంగా తృతీయ స్థానాన్ని పొందాయి. మహిళల విభాగంలో గోవా జట్టు ద్వితీయ స్థానం, ఆంధ్రప్రదేశ్, కేరళ జట్లు సంయుక్తంగా తృతీయ స్థానాలను దక్కించుకున్నాయి. మంగళవారం జరిగిన పురుషుల విభాగం మ్యాచ్‌లలో కేరళ జట్టుపై 03 తేడాతో ఆంధ్రప్రదేశ్, గోవాపై 0–3 తేడాతో తమిళనాడు, కర్ణాటక జట్టుపై 1–2 తేడాతో ఆంధ్రప్రదేశ్, గోవాపై 0–3 తేడాతో తమిళనాడు జట్లు విజయం సాధించాయి. సెమీఫైనల్స్‌లో కేరళపై 0–2 తేడాతో తమిళనాడు, గోవాపై 0–2 తేడాతో ఆంధ్రప్రదేశ్ గెలుపొంది ఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఫైనల్స్‌లో ఆంధ్రప్రదేశ్‌పై 0–2 తేడాతో కేరళ జట్టు విజయం సాధించింది. మహిళల విభాగంలో గోవా జట్టు 3–0 తేడాతో కర్ణాటకపై, తెలంగాణ జట్టు 3–0 తేడాతో గోవాపై, గోవా జట్టు 3–0 తేడాతో ఆంధ్రప్రదేశ్‌పై గెలుపొందాయి. మహిళల విభాగం మ్యాచ్‌లు రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో నిర్వహించారు.

- పురుషుల విభాగంలో రన్నరప్‌గా ఆంధ్రప్రదేశ్
- తృతీయ స్థానంలో నిలిచిన ఏపీ మహిళా జట్టు





గాలిలో డైవ్ చేస్తూ షాట్ కొడుతున్న ఏపీ క్రీడాకారుడు, హోరాహోరీగా సాగిన పోరు

జ్యోతిసురేఖ, సాకేత్‌కు అభినందనలు

విజయవాడ స్పోర్ట్స్ : క్రీడల్లో ప్రతిష్టాత్మక అర్జున అవార్డును న్యూఢిల్లీలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా అందుకున్న అంతర్జాతీయ ఆర్చర్ వెన్నం జ్యోతిసురేఖ, టెన్నిస్ క్రీడాకారుడు మైనేని సాకేత్‌కు మంగళవారం పలువురు క్రీడా ప్రముఖులు అభినందనలు తెలిపారు. రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎల్‌వీ సుబ్రహ్మణ్యం, శాప్ ఇన్‌చార్జి వీసీ అండ్ ఎండీ జి.కోమల్ కిషోర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. వారు భవిష్యత్‌లో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. జ్యోతిసురేఖ ఢిల్లీ నుంచి బుధవారం ఉదయం 8.20 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకోనుంది. ఈ మేరకు విమనాశ్రయంలో ఘన స్వాగతం పలికేందుకు క్రీడా వర్గాలు ఏర్పాట్లు చేస్తున్నాయి.

ఇష్టపడి సాధన చేయండి

జాతీయ క్రీడాదినోత్సవంలో నగరపాలక సంస్థ కమిషనర్ జె.నివాస్



ర్యాలీలో పాల్గొన్న నివాస్, ఇతర అధికారులు, క్రీడాకారులు

విజయవాడ స్పోర్ట్స్ : మక్కువ ఉన్న ఆటను ఎంచుకొని నిరంతరం సాధన చేసి జాతీయ, అంతార్జతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని నగరపాలక సంస్థ కమిషనర్ జె.నివాస్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యాన స్థానిక ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో మంగళవారం నిర్వహింన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిల్లా క్రీడాప్రాధికార సంస్థ, మునిసిపల్ కార్పొరేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న లీగ్ టోర్నీ ద్వారా క్రీడాకారులకు మరింత లాభం చేకూరుతుందన్నారు. ఈ ర్యాలీలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత కోనేరు అశోక్, చెస్ గ్రాండ్‌మాస్టర్ ఎంఆర్ లలిత్ బాబు, అంతర్జాతీయ స్థాయి అథ్లెట్ జ్యోతికశ్రీ, టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి శైలూ నూర్‌బాషా తదితరులు పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం 4గంటలకు జరిగిన కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను సన్మానించారు. క్రీడా దినోత్సవం సందర్భంగా హాకీ, వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

క్రీడా సంఘాలు దూరం

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి తమకు మర్యాదపూర్వకంగా ఆహ్వానం అందలేని క్రీడా సంఘాల ప్రతినిధులు చెబుతున్నారు. మధ్యాహ్నం 3.30 గంటలకు క్రీడాకారులను సన్మానించే కార్యక్రమం ఏర్పాటు చేసి... తమను మూడు గంటల ముందుగా పిలవడంతో చాలా క్రీడా సంఘాల ప్రతినిధులు డుమ్మా కొట్టారు. కొన్ని క్రీడా సంఘాలు మాత్రమే ఈ కార్యక్రమానికి హాజరయ్యాయి. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, యువజన సర్వీసుల శాఖ ఈ కార్యక్రమానికి భారీగా నిధులు కేటాయించినా, అందుకు తగిన ఏర్పాట్లు ఎక్కడా కానరాలేదు.

2న ఎస్‌జీఎఫ్ టెన్నిస్ జట్ల ఎంపిక

4న ఖోఖో జట్ల ఎంపిక

విజయవాడ స్పోర్ట్స్ : స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సెప్టెంబర్ 2వ తేదీన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా అండర్–14, 17 బాలబాలికల లాన్‌టెన్నిస్ జట్ల ఎంపికకు సెలెక్షన్ ట్రయల్స్ నిర్వహిస్తామని ఫెడరేషన్ కార్యదర్శి కె.శకుంతలాదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో 4వ తేదీన ఖోఖో జట్లను ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ఆసక్తిగల బాలబాలికలు ఆయా తేదీల్లో ఉదయం 9గంటలకు వయస్సు ధ్రువీకరణపత్రం, ఆధార్‌కార్డులతో హాజరుకావాలని కోరారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో బాక్సింగ్, తైక్వాండో జట్లను ఎంపిక చేశామని వివరించారు. ఈ జట్లు విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాయని శకుంతలాదేవి తెలిపారు.

సమాజ గతకి.. ఉన్నతికి.. చైతన్యం జ్వాల వ్యాప్తికి ఎందరో మహానుభావులతో పాటు అద్భుత రచనలు.. సినిమాలు.. నాటకరంగం ఎంతో దోహదపడ్డాయి. కొత్తదనం వచ్చిచేరే కొద్దీ.. పాతది మరుగునపడటం చూస్తూనే ఉంటాం. నూటపాతిక వసంతాల వయసుగల కన్యాశుల్కం నాటకం కొత్త చరిత్ర సృష్టించింది. ఓ దురాచారాన్ని తీవ్ర స్థాయిలో వ్యంగ్యంగా ఎండగట్టి ఇప్పటికీ నిత్య నూతనంగా జనం మదిలో చెరగని ముద్రవేసిన అపురూప నాటకం. ఈ నాటకం వ్యాప్తికి ఎనలేని కృషి చేసిన గుంటూరు జిల్లా ముద్దుబిడ్డల విశేషాల సమాహారం 'సాక్షి' పాఠకుల కోసం.


నాటకంలోని సన్నివేశం

చరితకు సాక్ష్యం కన్యాశుల్కం

- వ్యంగ్య చారిత్రక ఇతిహాసం
- 125 ఏళ్లు పూర్తిచేసుకున్న కన్యాశుల్కం నాటకం
- ఈ నాటక ప్రచారానికి దోహదపడ్డ జిల్లా వాసుల గురించి..

తెనాలి : మహాకవి గురజాడ అప్పారావు రాసిన తొలి సాంఘిక నాటకం 'కన్యాశుల్కం' తెలుగు నాటకరంగ చరిత్రలో ఒక వ్యంగ్య చారిత్రక ఇతిహాసం. కన్యాశుల్కం దురాచారాన్ని విమర్శిస్తూ రచించిన ఈ నాటకం భారతీయ భాషల్లో వెలువడిన ఉత్త మోత్తమ రచనల్లో ఒకటి. నూట పాతికేళ్లుగా ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్న ఈ నాటక వ్యాప్తిలో జిల్లా వాసుల కృషి ఎంతో ఉంది. ఆ విశేషాలివి..



'అబ్బూరి' కృషి అపూర్వం


ప్రజలకు సన్నిహితంగా ఉన్నటువంటి భాషలో, తెలుగు సంస్కారంలో ఉన్న దైన్యాన్ని, మాలిన్యాన్ని, కుట్రల్ని, కుహకాల్ని, ఆశని, నిరాశని చిత్రించటంలో ఈ నాటకాన్ని మించింది ఇంకోటి లేదు.. నేడే కాదు, రేపటి క్కూడా ఇది ఆడదగినది.. చూడదగినది' అని తెనాలి సాహితీవేత్త, తొలితరం భావకవి, నటుడు అబ్బూరి రామకృష్ణారావు కొన్ని దశాబ్దాల కిందట అన్న మాట వాస్తవమైంది. కన్యాశుల్కం నాటకాన్ని వ్యాప్తి చేయటంలో ఆయన కృషి విస్మరించ వీలులేనిది. వాడుక భాషలోని కన్యాశుల్కం నాటకం ప్రదర్శనయోగ్యం కాదనే భావనతో దశాబ్దంపైగా స్తబ్దతగా ఉండిపోయింది. అబ్బూరి రామకృష్ణారావు 1932లో కన్యాశుల్కం నాటకాన్ని ప్రదర్శనకు అనుకూలమైన సమయానికి కుదించి రాశారు. ఆ కూర్పుతో రాష్ట్రంలోని పలు ప్రదేశాల్లో వందకుపైగా ప్రదర్శనలిచ్చి, తెలుగు ప్రేక్షకుల్లో వ్యాప్తి చేశారు. రామకృష్ణారావు తర్వాత తెనాలికే చెందిన రంగస్థల ప్రముఖుడు ఏఆర్ కృష్ణ తనదైన శైలితో మార్పులు చేసుకుని ప్రదర్శించారు. వాస్తవానికి తెనాలిలో కన్యాశుల్కం పూర్తినాటకాన్ని 1924లోనే ప్రదర్శించారు. ఆనాడు ప్రముఖ రంగస్థల నటులు ప్రధాన పాత్రల్లో నటించారు. పద్మశ్రీ అవార్డుగ్రహీత స్థానం నరసింహారావు మధురవాణి పాత్రలో జీవించారు. బుల్లితెర వ్యాప్తిలోకి వచ్చాక 2006లో చెన్నైలో స్థిరపడిన తెనాలికి చెందిన పారిశ్రామికవేత్త మల్లాది సచ్చిదానందమూర్తి కన్యాశుల్కం పూర్తి నాటకాన్ని టీవీ సీరియల్గా తీశారు. 13 వారాలపాటు ప్రముఖ మాటీవీలో ప్రసారమైంది. గిరీశంగా గొల్లపూడి మారుతీరావు, మధురవాణిగా జయలలిత నటించారు.

అన్నీచోట్లా అద్భుతమైన స్పందనే..

గురజాడ 150వ జయంతికి ఈ నాటకం మరో మలుపు తీసుకుంది. విజయనగరంలోని నవయుగ ఆర్ట్స్ సంస్థ గురజాడ రాసిన కన్యాశుల్కం నాటకాన్ని ఎటువంటి మార్పులు, కత్తిరింపులు లేకుండా యథాతథంగా 2012 సెప్టెంబరు 21న విశాఖలో ప్రదర్శించారు. ప్రేక్షకులు ఆదరించటంతో గత మార్చిలో గుంటూరుతో కలిపి తొమ్మిది సార్లు ప్రదర్శించారు. నటీనటులు 45 మందికాగా, సాంకేతిక నిపుణులు, సహాయకులు మరో 20 మంది ఉంటారు. రెండు విరామాలతో మధ్యాహ్నం 2 గంటల్నుంచి రాత్రి 10 గంటల వరకు నడిచే ఈ ప్రదర్శనకు అన్నిచోట్లా అద్భుతమైన స్పందనే. కన్యాశుల్కం నాటక జైత్రయాత్రకు సారధులిద్దరూ జిల్లా వాసులు కావటం మరో విశేషం. నాటక దర్శకుడు శొంఠినేని కిశోర్ స్వస్థలం చిలకలూరిపేట దగ్గర్లోని లింగారావుపాలెం. లింగారావుపాలెంలో 'కొండవీటి కళాపరిషత్'తో నాటకాల్లో నటన, దర్శకత్వం, నిర్వాహక బాధ్యతల్లో కొనసాగుతున్న కిశోర్, 1979లో ఆర్టీసీలో ఉద్యోగంతో విజయనగరం వెళ్లారు. 1985లో 'తెలుగు విజ్ఞాన పీఠం' రాష్ట్ర స్థాయి నాటక పోటీల్లో ద్వితీయ బహుమతిని పొందారు. 2004లో దుర్యోధన పాత్రలో వీరు నటించి, దర్శకత్వం వహించిన 'వీరాభిమన్య' పద్య నాటకానికి మూడు నంది బహుమతులు లభించాయి. విజయనగరంలో సాహిత్య ప్రముఖుడు చలసాని ప్రసాద్, 'వెలుగు' రామినాయుడు సూచనపై 150వ జయంతికి విశాఖలో పూర్తినాటకాన్ని వేశారు. రిహార్సల్స్ కోసం విజయనగరంలోనే రూ.5 వేల అద్దెకు ఇల్లు తీసుకుని చలసాని సూచనతో 'కన్యాశుల్కం' అని పేరు పెట్టాం' అని కిశోర్ గుర్తుచేసుకున్నారు. ఎంఆర్ఐ స్కానింగ్ టెక్నాలజిస్ట్గా అప్పుడు విజయనగరంలో ఉంటున్న గుంటూరు జిల్లా వాసి విష్ణుమొలకల రామకృష్ణ సమన్వయకర్తగా వ్యవహరించారు.

పెద్దలతో పాటు యువత మెచ్చిన 'కన్యాశుల్కం'..

ప్రదర్శించిన అన్నిచోట్లా అద్భుతమైన స్పందన రావటం నాటి రామకృష్ణారావు చేసిన వ్యాఖ్యలు నిజమనిపించాయి. పెద్దవాళ్లకు ఎటుతిరిగి నాటకం నచ్చుతుంది.. యువతరం కూడా దీన్ని ఎంజాయ్ చేయటం గొప్ప విషయమని కిశోర్ అన్నారు. అమెరికాలోని తెలుగు సంస్థలు సమయాన్ని తగ్గించి ప్రదర్శించమని కోరినా, నాటకం ఔచిత్యం దెబ్బతింటుందనీ, లింకులు తెగిపోతాయన్న భావనంతో అంగీకరించలేదని చెప్పారు. రిటైరై ప్రస్తుతం హైదరాబాద్లో ఉంటున్న కిశోర్, ప్రజాదరణ ఉన్నంతవరకు కన్యాశుల్కం పూర్తి నాటకాన్నే ప్రదర్శిస్తామని చెప్పారు.


అబ్బూరి రామకృష్ణారావు


శొంఠినేని కిశోర్


విష్ణుమొలకల రామకృష్ణ


మల్లాది సచ్చిదానందమూర్తి


సీఎం చంద్రబాబు నుంచి పురస్కారం అందుకుంటున్న అనంతపద్మనాభరావు


వేంపల్లి షరీఫ్


చందు సుబ్బారావు


శంకరనారాయణ


విహారి (కృష్ణా జిల్లా)


జి.దామోదరనాయుడు


మహాదేవమణి


ఈమని శివనాగిరెడ్డి

తెలుగు అందరితో వెలుగు

శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్

విజయవాడ కల్చరల్ : తెలుగు భాషా వైభవానికి అందరూ కృషి చేయాలని శాసన సభ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ సంయుక్తంగా వ్యవహారిక భాషా ఉద్యమ సారధి గిడుగు రామమూర్తి పంతులు 154వ జయంతి వేడుకలను తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పాల్గొన్న సభలో మండలి మాట్లాడుతూ తెలుగు భాషకు దిశా నిర్దేశం చేసిన మహనీయుడు గిడుగు రామమూర్తి పంతులని కొనియాడారు. వ్యవహారిక భాషా ప్రాముఖ్యతను లోకానికి చాటడంలో ఆయన చేసిన కృషిని చరిత్ర మరువదని వివరించారు. భాషా సాంస్కృతిక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధికి మేధావుల సలహాలు తీసుకుంటామని చెప్పారు. సంగీత విద్వాంసురాలు కన్యాకుమారి రూపొందించిన అమరావతి గీతం జొన్నవిత్తుల రాయగా అమరావతి నూతన రాగం సీడీని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ కమ్యూనికేషన్ సలహాదారుడు డాక్టర్ పరకాల ప్రభాకర్, జెడ్పీ చైర్పర్సన్ గద్దె అనూరాధ, కలెక్టర్ లక్ష్మీకాంతం, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డి.విజయభాస్కర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బుద్ధప్రసాద్, వేదికపై సీఎం చంద్రబాబు

అలరించిన నృత్య ప్రదర్శనలు

కార్యక్రమం ప్రారంభంలో ప్రజానాట్య మండలి కళాకారులు రాజేష్ బృందం తెలుగు భాషావిశిష్టతపై పాటలు పాడారు. ఆనంద్ నిర్వహించిన మిమిక్రీ, వెంట్రిలాక్విజమ్ ఆకట్టుకుంది. నాట్యాచార్యుడు సప్తా శివకుమార్ బృందం స్వాగత నృత్యంతో పాటు తెలుగు భాషా వైభవం చాటేలా నృత్యాలు ప్రదర్శించారు.

భాషా వైభవాన్ని చాటిన పద్యవాద్య కచేరీ


భాషావేత్త జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు నిర్వహించిన పద్యవాద్య కచేరీ భాషా వైభవాన్ని చాటింది.

పురస్కారాల ప్రదానం

రాష్ట్రంలోని 13 జిల్లాలు, హైదరాబాద్, చెన్నై ప్రాంతల నుంచి తెలుగు భాష కోసం కృషి చేసిన భాషాకోవిదులను ప్రభుత్వం పురస్కారాలతో సత్కరించింది.

తడబడ్డ సీఎం, మంత్రి అఖిలప్రియ

ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ కృష్ణా జిల్లా చైర్పర్సన్ జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు అని ప్రస్తావించగా, మంత్రి అఖిలప్రియ గిడుగు రామమూర్తి పంతులు పేరును గిడుగు మూర్తిగా ప్రస్తావించారు.


రామతీర్థ


ద్రావిడదేశం కృష్ణారావు


వి.రామారావునాయుడు


కృష్ణాజి



మల్లిపురం జగదీష్


గూటం స్వామి



సత్యనారాయణమూర్తి



కె.విమలకుమారి (కృష్ణా)


దుబ్బలదాసు


సవ్వప్పగారి ఈరన్న


పి.బాలాజి


జూపల్లి ప్రేమ్చంద్


పి.రమేష్నారాయణ


రాధేయ



డి.మస్తానమ్మ


కె.రాజారామ్మోహనరాయ్


రసరాజు


వి.సింగారావు


వీఆర్ రాసాని


రామతీర్థ


జి.రామలింగేశ్వరరావు


కన్యాకుమారి

ఆర్చరీ 'కాంపౌండ్ క్యాటగిరీ'లో అవార్డు అందుకున్న ప్రథమ మహిళ.. దక్షిణ భారతదేశంలో ఆర్చరీలో అర్జున అవార్డు అందుకున్న తొలి క్రీడాకారిణి.. ఒకే క్యాలెండర్ ఇయర్లో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో గెలుపొందిన ఏకైక బాలిక.. నాలుగేళ్ల వయస్సులోనే కృష్ణా నదిలో 5 కిలోమీటర్లు ఈత కొట్టి లిమ్కాబుక్ ఆఫ్ రికార్డ్స సాధించిన ఘన చరిత్ర.. ఏడేళ్లుగా భారత జట్టుకు నాయకత్వం వహిస్తున్న కీర్తి.. ఇవన్నీ కలిస్తే జ్యోతిసురేఖ. క్రీడల్లో కాంతిరేఖ అయిన ఈ చిన్నది ఆగస్టు 29న న్యూఢిల్లీలో అర్జున అవార్డు అందుకుంది. ఈ సందర్భంగా జ్యోతిసురేఖ తన అంతరంగాన్ని ఆవిష్కరించింది. 'సాక్షి'తో పంచుకుంది.

ఏకాగ్రత కోసం ధ్యానం

- అర్జున అవార్డు అందుకున్న వెన్నం జ్యోతిసురేఖ
- చదువులోనూ.. క్రీడల్లోనూ కాంతిరేఖ
- యువతకు ఆదర్శం ఆమె ప్రయాణం

మా నాన్న, అమ్మ, తాత ఆ రోజుల్లో చెడుగుడు బాగా ఆడేవారు. మా కుటుంబంలో ఎవ్వరూ జాతీయ స్థాయికి చేరుకోలేకపోయారు. నన్ను ఉన్నత స్థాయికి తీసుకురావడం కోసం చల్లపల్లి నుంచి విజయవాడకు మకాం మార్చారు నాన్నవాళ్లు.

బాగా ప్రోత్సహించారు..

ఆటలతో పాటు, చదువులోనూ ముందుండేలా చూశారు అమ్మనాన్నలు. ప్లస్టూ సీబీఎస్ఈ సిలబస్లో 90 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాను. ఇంజినీరింగ్ డిస్టిన్క్షన్లో పూర్తి చేసి, ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్నాను. మా కాలేజీకి అంతర్జాతీయ స్థాయిలో 16 పతకాలు సాధించాను.

ఫిట్నెస్ అవసరం..

ఆటల్లో రాణించాలంటే శారీరక దారుఢ్యం చాలా అవసరమని నాన్న బాగా శ్రద్ధ వహించేవారు. అందువల్లే చిన్నప్పటి నుంచి బలంగా, దృఢంగా ఉండేలా చూసుకున్నా. నాలుగు సంవత్సరాలు నిండే వయసులో కృష్ణా నదిలో ఐదు కిలోమీటర్ల దూరాన్ని ఈతకొట్టి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డుల్లోకి ఎక్కాను. ఏడో తరగతికి వచ్చేవరకు ఈత పోటీల్లో పాల్గొన్నాను. కానీ ప్రపంచ స్థాయిలో పతకాలేమీ సాధించలేకపోయా. రాష్ట్ర స్థాయిలో సుమారు 200 మెడల్స్ వచ్చాయి. అంతర్జాతీయ స్థాయికి రావాలంటే ఆర్చరీలోకి ప్రవేశించడం మంచిదని నాన్నగారు చెప్పడంతో, ఆ వైపు అడుగులు వేశాను. విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ప్రతి రోజూ 30 మీటర్ల దూరానికి 200 బాణాలు గురి చూసి సాధన చేసేదాన్ని. ఎంత సాధన చేస్తే అంత బాగా అనుకున్న లక్ష్యం చేరుకోగలుగుతానని, ఆట మీద ప్రేమ పెంచుకోమని నాన్న పదేపదే చెప్పేవారు. ఇప్పటికీ అదే చెబుతూ ఉంటారు. ఆటలో ఏకాగ్రత కోసం ధ్యానం చేయడం అలవాటు చేశారు నాన్నగారు.

– ఫీచర్స్ ప్రతినిధి, సాక్షి, విజయవాడ


జ్యోతిసురేఖ సాధించిన పతకాలు


అర్జున అవార్డు నమూనా



మా అమ్మాయికి సింప్లిసిటీ అంటే ఇష్టం

బంగారు పతకం అందుకున్నప్పుడు, ఓడిపోయినప్పుడు ఒకేలా ఉంటుంది. గర్వం దరిచేరనివ్వదు. రికార్డుల కోసం కాకుండా ఆట కోసం ఆడమని, గెలుపు ఓటములు సహజమని చెప్తాను. ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటుంది. శరీరదారుఢ్యం కోసం చికెన్, రొయ్యలు ఎక్కువగా తీసుకుంటుంది. 18 సంవత్సరాలకే ఆసియా క్రీడల్లో బంగారు పతకం సాధించినప్పుడు, 2014లో ప్రపంచ ఆర్చరీలో బంగారు పతకం సాధించినప్పుడు సంతోషపడ్డాం. 'చదువు, ఆటలు రెండు కలిపి 21 సంవత్సరాలకే సాధించింది' అని భారత ప్రధాని నరేంద్రమోదీ ప్రశంసించారు. సాధారణంగా జీవితంలో ఎదురు దెబ్బలు తగిలినప్పుడు చతికిలపడతారు. కానీ మా అమ్మాయి అవేమీ పట్టించుకోలేదు. లక్ష్యసాధన మీద గురి పెట్టింది. అనుకున్నది సాధించింది. ఓఎన్జీసీ స్కాలర్షిప్ తీసుకుంటోంది. 2016 'సాక్షి' ఎక్స్లెన్సీ అవార్డు అందుకుంది.

– వన్నెం సురేంద్ర, జ్యోతిసురేఖ తండ్రి